విలేఖరులు
కావలెను
రాష్ట్ర వ్యాప్తముగా అన్ని జిల్లా లకు బ్యూరోలు, స్టాఫ్ రిపోర్టర్ లు, నియోజకవర్గ స్థాయి ఇంచార్జ్ లు, మండలముల వారిగా రిపోర్టర్ లు కావలెను.
(అనుభవము కలవారికి ప్రాధాన్యత కలదు)
పూర్తి వివరములకు : 6281086394
సంప్రదించగలరు ఎడిటర్ చల్లా శ్రీకాంత్

రాయల్ జర్నలిజం
ద్విభాషా దినపత్రిక
ROYAL JOURNALISM
RNI : APBIL/2023/86665

గుంటూరు | సంపుటి : 01 | సంచిక : 261 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | శనివారం 26 అక్టోబర్ 2024 | పేజీలు : 8 వెల :రూ 2-00

GUNTUR | VOL-01 | ISSUE - 261 | CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO | 26 SATURDAY SEPTEMBER 2024 | PAGES : 8 | Rs :2-00

# యుద్ధ భూమిలో సమస్యలు పరిష్కారం కావు: ప్రధాని మోదీ



దిల్లీ: ఉక్రెయిన్,పశ్చిమాసియాలో పరిస్థితులు ఆందోళనకరంగా ఉన్నాయని ప్రధాని మోదీ పునరుద్ఘాటించారు. ఆయా ప్రాంతాల్లో శాంతి స్థాపన దిశగా కృషి చేసేందుకు భారత్ సిద్ధంగా ఉందన్నారు. భారత్‌-జర్మనీ 7వ 'ఇంటర్ గవర్నమెంటల్ కన్సల్టేషన్స్' చర్చల్లో భాగంగా భారత్ పర్యటనకు వచ్చిన జర్మన్ ఛాన్సలర్ ఒలాఫ్ స్కోల్జ్‌తో దిల్లీలో భేటీ సందర్భంగా ప్రధాని ఈ వ్యాఖ్యలు చేశారు. ఉక్రెయిన్- రష్యా మధ్య సుదీర్ఘంగా యుద్ధం కొనసాగుతున్న నేపథ్యంలో ఈ సమస్యకు పరిష్కారం దిశగా భారత్ చొరవ చూపాలని ఒలాఫ్ విజ్ఞప్తి చేశారు." ఉక్రెయిన్, పశ్చిమాసియాలో నెలకొన్న పరిస్థితులు ఆందోళనకరంగా ఉన్నాయి. వీలైనంత త్వరగా వీటికి పరిష్కారం చూపాల్సిన అవసరం ఉంది. ఆ దిశగా కృషి చేసేందుకు భారత్ సిద్ధంగా ఉంది. యుద్ధాల వల్ల సమస్యలు పరిష్కారమవుతాయని భారత్ ఎప్పటికీ విశ్వసించదు" అని మోదీ పేర్కొన్నారు. మరోవైపు 20వ శతాబ్దంలో ఏర్పాటైన గ్లోబల్ ఫోరమ్‌లు 21 శతాబ్దపు సవాళ్లను పరిష్కరించడానికి సరిపోవని మోదీ అభిప్రాయపడ్డారు. ఐక్యరాజ్య సమితి భద్రతామండలితో సహా పలు అంతర్జాతీయ సంస్థల్లో సంస్కరణలు తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. ఈ ప్రతిపాదనలతో స్కోల్జ్ కూడా ఏకీభవించారు. అంతకుముందు ఇంటర్ గవర్నమెంటల్ కన్సల్టేషన్స్ సదస్సును ప్రారంభించిన మోదీ.. ప్రపంచ వ్యాప్తంగా ఉద్రిక్తతలు, విభేదాలు ముసురుకున్నప్పటికీ భారత్, జర్మనీల మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యం ఇరుదేశాల అభివృద్ధికి బలమైన పునాదిగా మారిందని పేర్కొన్నారు. ఈ రెండు దేశాల మధ్య భాగస్వామ్యం కేవలం లావాదేవీలకే పరిమితం కాలేదని, రెండు బలమైన ప్రజాస్వామ్య దేశాల పరివర్తనకు నిదర్శనంగా నిలిచిందని చెప్పారు. జర్మనీ ప్రకటించిన 'ఫోకస్ ఆన్ ఇండియా'ను ప్రధాని మోదీ స్వాగతించారు. ఇరుదేశాల భాగస్వామ్యాన్ని మరింత విస్తృతం చేయాలని కోరుకుంటున్నట్లు చెప్పారు.

# పక్కాప్లాన్ చేస్తున్న చంద్రబాబు. రికార్డు బద్దలు కొట్టాలని ప్లాన్



అమరావతి: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పెద్ద ప్లాన్ చేశారు. తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని టీడీపీ నాయకులు, పార్టీ కార్యకర్తలు శక్తికి మించి పనిచేయాలని సీఎం చంద్రబాబు నాయుడు టీడీపీ నాయకులకు ఆదేశాలు జారీ చేశారని తెలిసింది. తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు చేసుకున్న కార్యకర్తలను మనం కాపాడుకోవాలని, ఆ దిశగా పని చేయాలని సీఎం చంద్రబాబు నాయుడు తెలుగుదేశం పార్టీ నాయకులకు సూచించారు. శుక్రవారం ఉండవల్లి లోని నివాసంలో తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు ఆ పార్టీ నాయకులతో సమావేశం అయ్యారు. అక్టోబర్ 26వ తేదీ నుంచి తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు మొదలు పెడతామని సీఎం చంద్రబాబు నాయుడు టీడీపీ నాయకులకు చెప్పారు. వంద రూపాయలు చెల్లించి తెలుగుదేశం పార్టీ సభ్యత్వం సభ్యత్వం తీసుకున్న కార్యకర్తలు ప్రమాదవశాత్తు చనిపోతే రూ. 5 లక్షల రూపాయలు ప్రమాద భీమా ఇస్తామని, వారి కుటుంబ సభ్యులను అన్ని రకాలుగా ఆదుకుంటామని సీఎం చంద్రబాబు నాయుడు ఆ పార్టీ నాయకులకు చెప్పారు. అలాగే ప్రమాదంలో చనిపోయిన తెలుగుదేశం పార్టీ కార్యకర్తల కుటుంబ సభ్యుల విద్య, వైద్యం కోసం అయ్యే పూర్తి ఖర్చులు మేమే భరిస్తామని, వారికి ఉపాధి కల్పిస్తామని సీఎం చంద్రబాబు నాయుడు తెలుగుదేశం పార్టీ నాయకులకు చెప్పారు. గతంలో కంటే ప్రస్తుతం తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు రాష్ట్రవ్యాప్తంగా నమోదు చేస్తున్నారు. తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు రికార్డు స్థాయిలో నమోదు కావాలని, ఆ దిశగా ప్రతి నాయకుడు పనిచేయాలని సీఎం చంద్రబాబు నాయుడు టీడీపీ నాయకులకు సూచించారు. ఆంధ్రప్రదేశ్ లోని అన్ని జిల్లాలలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం చేయాలని, ఇంటింటికి తిరిగి తెలుగుదేశం పార్టీలో ప్రజలు చేరేలా వారిని ఒప్పించాలని సీఎం చంద్రబాబు నాయుడు చెప్పారని తెలిసింది. ప్రస్తుతం మనం అధికారంలో ఉన్నామని, తెలుగుదేశం పార్టీలో చేరడానికి ప్రజలు కూడా ఆసక్తి చూపిస్తారని, గతంలో ఉన్న పార్టీ కార్యకర్తలే కాకుండా ఇతరులను కూడా పార్టీలో చేరాలా నాయకులు ప్రయత్నించాలని సీఎం చంద్రబాబు నాయుడు టీడీపీ నాయకులకు సూచించారని తెలిసింది. తెలుగుదేశం పార్టీ కోసం కష్టపడిన నాయకులకు పార్టీ అండగా ఉంటుందని, కష్టపడి పనిచేసే నాయకులకు నామినేటెడ్ పదవులు ఇస్తామని సీఎం చంద్రబాబు నాయుడు టీడీపీ నాయకులకు హామీ ఇచ్చారు.

## జగన్ పిటిషన్ వెనుక అసలు కారణమిదే-షర్మిలపై వైఎస్ క్లారిటీ-వైవీ కామెంట్స్..!



అమరావతి: వైసీపీ అధినేత వైఎస్ జగన్ ఎన్సీఎల్టీలో కేసు వేయాల్సిన పరిస్థితి ఎందుకొచ్చిందో వైసీపీ ఎంపీ, ఆయన బాబాయ్ వైవీ సుబ్బారెడ్డి ఇవాళ వెల్లడించారు. సరస్వతి సిమెంట్స్ లో షేర్లు ఈడీ అటాచ్ మెంట్లో ఉండగా, హైకోర్టులో ఈ వ్యవహారం పెండింగ్ లో ఉండగా.. స్టేటస్ కో ఉండగా, న్యాయపరమైన చిక్కులు వస్తాయని తెలిసినా జగన్ కూ, ఇతర కుటుంబ సభ్యులకూ తెలియకుండా విజయమ్మ పేరు మీద షర్మిల షేర్లు బదిలీ చేశారని ఆరోపించారు. జగన్ జైలుకు వెళ్లడానికి కారణం కాంగ్రెస్ పార్టీయేనని గుర్తుచేశారు. టీడీపీ కుట్రలో భాగంగానే షర్మిల భాగమయ్యే పరిస్థితి వచ్చిందన్నారు. ఆ పరిస్థితి నుంచి జగన్ తనను (మిగతా 4వ పేజీలో)

# తాను మరణించి... ముగ్గురి జీవితాల్లో వెలుగులు నింపి



శ్రీకాకుళం: కుటుంబాన్ని పోషించే పెద్ద దిక్కు మరణించి పుట్టెడు దుఃఖంలో ఉన్న ఆ కుటుంబం మరో ముగ్గురు జీవితాల్లో వెలుగులు నింపేందుకు ముందుకు వచ్చింది. వివరాల్లోకి వెళ్తే శ్రీకాకుళం జిల్లా సోంపేటకు చెందిన జి.జగదీష్ (41) ఈనెల 22న ఇంట్లో ఒక్కసారిగా స్పృహ తప్పి పడిపోయాడు. దీంతో అతన్ని వెంటనే స్థానికంగా ఉన్న ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. వైద్యులు వివిధ రకాల పరీక్షలు నిర్వహించి.. తలలో తీవ్ర రక్తస్రావం జరుగుతున్నట్లు గుర్తించారు. మూడు రోజుల పాటు వైద్యులు ఎంతో ప్రయత్నించినప్పటికీ ఫలితం లేకుండా పోయింది. జగదీష్ బ్రెయిన్ డెడ్ అయినట్లు శుక్రవారం వైద్య బృందం కుటుంబసభ్యులకు తెలియజేసింది. ఆ తర్వాత అవయవదానంపై జగదీష్ భార్య, కుమారుడు, కుమార్తె, బంధువులకు వైద్య బృందం అవగాహన కల్పించింది. దీంతో వారు అవయవదానం చేసేందుకు అంగీకరించారు. ఈ విషయాన్ని రాష్ట్ర జీవన్‌దాన్ కో-ఆర్డినేటర్ డాక్టర్ కె.రాంబాబు దృష్టికి తీసుకెళ్లగా.. ఆయన అవయవ దానానికి అనుమతులు జారీ చేశారు. జీవన్ దాన్ ప్రొటోకాల్ ప్రకారం సీనియార్టీ లిస్ట్ ఆధారంగా జగదీష్ కిడ్నీలు, ఊపిరితిత్తులను సేకరించి ముగ్గురు రోగులకు కేటాయించారు. చనిపోతూ మరో ముగ్గురి జీవితాల్లో వెలుగులు నింపినందుకు గర్వంగా ఉందని కుటుంబ సభ్యులు తెలిపారు.

**అవయవ దానానికి ముందుకు రావడం అభినందనీయం: జీవన్‌ధాన్ రాష్ట్ర కోఆర్డినేటర్**

"గత కొద్ది నెలలుగా బ్రెయిన్ డెడ్ అయిన వ్యక్తుల అవయవాలను దానం చేసేందుకు కుటుంబసభ్యులు ముందుకు రావడం అభినందనీయం. దీనికి గల కారణం రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సహకారం, జీవన్ దాన్ సిబ్బంది, ఆసుపత్రుల వైద్యులు కల్పిస్తున్న అవగాహన. జగదీష్ కుటుంబాన్ని ప్రతి ఒక్కరూ అభినందించటంతో పాటు ఆదర్శంగా తీసుకోవాలి. రాష్ట్రంలో వేల సంఖ్యలో అవయవాల కోసం ఎదురుచూస్తున్న రోగులు ఉన్నారు. బ్రెయిన్ డెడ్ అయిన వారి కుటుంబసభ్యులు ముందుకు వచ్చి అవయవదానం చేస్తే రోగులు జీవితాల్లో కొత్త వెలుగులు నింపే అవకాశం లభిస్తుంది" అని అన్నారు.

# తెలుగు చిత్ర పరిశ్రమ విజయవాడకు షిఫ్ట్ అవ్వాలి: మంత్రి కందుల దుర్గేశ్



విశాఖపట్నం: సుస్థిర పర్యటకంపై ఏపీ ప్రభుత్వం దృష్టిసారిస్తోందని రాష్ట్ర పర్యటక శాఖ మంత్రి కందుల దుర్గేశ్ తెలిపారు. రాష్ట్రంలోని ఏదైనా పర్యటక ప్రాంతానికి వెళ్తే 3-4 రోజులు అక్కడే ఉండేలా ఆయా ప్రాంతాలను అభివృద్ధి చేస్తామన్నారు. విశాఖపట్నంలో సీఐఐ ఆధ్వర్యంలో నిర్వహించిన టూరిజం%ః%ట్రావెల్ సమ్మిట్‌లో ఆయన మాట్లాడారు. తెలంగాణ, ఇతర రాష్ట్రాలతో పోలిస్తే రాష్ట్రంలో సినిమాల చిత్రీకరణలు ఎక్కువగా జరుగుతున్నాయని చెప్పారు. "సినిమాల చిత్రీకరణ జరిగితే రెవెన్యూ పెరుగుతుంది. టికెట్ల ధరలు పెంచాలని వస్తున్నారు. తెలుగు సినిమాలకు సహకారం అందిస్తాం. అంతకంటేముందు చిత్ర పరిశ్రమ విజయవాడకు షిఫ్ట్ అయితే మరింత ఉపయుక్తంగా ఉంటుంది. ఎక్కువ పెట్టుబడులు పెట్టే పరిస్థితుల్లో ప్రభుత్వం లేదు. అందుకే పీపీపీ విధానంపై దృష్టిపెడుతున్నాం. సలహాలు తీసుకొని అందరికీ అనుకూలంగా ఉండేలా త్వరలో టూరిజం పాలసీ తీసుకొస్తాం. స్వదేశీ దర్శన్, ప్రసాద్ పథకాల కింద రాష్ట్రానికి త్వరలో రూ. 1000 కోట్లు కేటాయిస్తామని కేంద్రం హామీ ఇచ్చింది. రాష్ట్రంలో భారీ తీర ప్రాంతం ఉన్నా బ్లూ ఫాగ్ బీచ్ ఒక్కటే ఉంది. మిగిలిన బీచ్‌లను అభివృద్ధి చేయడంపై దృష్టిసారిస్తాం. ఏపీలోని పర్యటక ప్రాంతాలపై అందరూ కలసి ప్రచారం చేయాలి. రాష్ట్రంలో చిత్రీకరణ జరుగుతున్న ప్రాంతాల అసలైన పేర్లను సినిమాలో ప్రస్తావించాలి. అప్పుడే ఈ ప్రాంతాల గురించి అందరికీ తెలుస్తుంది.

**సర్క్యూట్‌లను అభివృద్ధి చేస్తాం..**

రాష్ట్రంలో 90 శాతం ఆధ్యాత్మిక టూరిజం ఉంటుంది. తిరుపతి, అన్నవరం, సింహాచలం, శ్రీశైలం దర్శనానికి వస్తున్న భక్తులు ఆయా దేవాలయాల సందర్శనకే పరిమితమవుతున్నారు. పరిసర ప్రాంతాలను కూడా తిలకించేలా సర్క్యూట్‌లను అభివృద్ధి చేస్తాం. రాష్ట్రంలో (మిగతా 4వ పేజీలో)

# ఏపీలో ఇసుకపై మరో గుడ్ న్యూస్-ఉత్తర్వులు జారీ..!



అమరావతి:ఏపీలో తాజాగా అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ఉచిత ఇసుక అందించాలని నిర్ణయించింది. ఇందులో భాగంగా తాజాగా ఉచిత ఇసుక విధానం అమల్లోకి వచ్చింది. ఆ తర్వాత కూడా ఉచిత ఇసుకపై విపక్షాల నుంచి వస్తున్న విమర్శలతో తాజాగా కేబినెట్ మరిన్ని నిర్ణయాలు తీసుకుంది. వీటిపై ఇవాళ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో ఇసుక వినియోగదారులకు మరింత ఊరట లభించనుంది. ఉచిత ఇసుక పాలసీలో భాగంగా ప్రభుత్వం విధించే సినరేజీ ఫీజు మాఫీ చేయాలని తాజాగా ఏపీ కేబినెట్ నిర్ణయం తీసుకుంది. ఇందుకు అనుగుణంగా సీనరేజ్ ఫీజును మాఫీ చేస్తూ ప్రభుత్వం ఇవాళ ఉత్తర్వులు జారీ చేసింది. గనులశాఖ ముఖ్య కార్యదర్శి ముఖేష్ కుమార్ మీనా ఇవాళ ఉత్తర్వులు జారీ చేశారు. ఉచిత ఇసుక పాలసీపై ఈ నెల 21న జరిగిన సమావేశంలో తీసుకున్న నిర్ణయాల ఆధారంగా ఈ ఉత్తర్వులు జారీ చేశారు. దీని ప్రకారం ఎలాంటి రుసుం చెల్లించకుండా ఇసుకను నిర్మాణ అవసరాలకు తీసుకువెళ్లే అవకాశం కల్పించారు. నిర్మాణ రంగంతో ఉపాధి ఆదాయం పెరుగుతున్నందున ఉచిత ఇసుక విధానం పూర్తిస్థాయిలో అమలు చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. అందుకే సినరేజీ ఫీజు, మెరిట్ అన్ శాండ్ , డీఎంఎఫ్ మాఫీకి చర్యలు చేపట్టినట్టు ఉత్తర్వుల్లో ఏపీ ప్రభుత్వం పేర్కొంది. దీనివల్ల స్థానికంగా ఇసుక లభ్యత రవాణా పెరుగుతుందని ఉత్తర్వుల్లో ప్రభుత్వం పేర్కొంది. ఇసుక బ్లాక్ మార్కెటింగ్‌ను నివారించేలా విజిలెన్స్‌నూ పటిష్టం చేయాలని నిర్ణయం తీసుకుంది.

# సినీ నటుడు అల్లు అర్జున్‌కి ఏపీ హైకోర్టులో ఊరట



అమరావతి: ప్రముఖ సినీ నటుడు అల్లు అర్జున్ కు ఏపీ హైకోర్టులో ఊరట లభించింది. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించారనే కారణంతో నంద్యాల పోలీసులు అల్లు అర్జున్ పై కేసు నమోదు చేశారు. తమపై నమోదు చేసిన కేసులను కొట్టేయాలంటూ అర్జున్, మాజీ ఎమ్మెల్యే రవిచంద్రకిశోర్‌రెడ్డి వేసిన వ్యాజ్యంపై హైకోర్టు విచారణ జరిపింది. ఎఫ్ఐఆర్ ఆధారంగా నవంబరు 6 వరకు తదుపరి చర్యలు తీసుకోవద్దని న్యాయస్థానం ఆదేశించింది. నవంబరు 6న తగిన ఉత్తర్వులిస్తామని హైకోర్టు తెలిపింది. సార్వత్రిక ఎన్నికల సమయంలో నంద్యాల వైకాపా అసెంబ్లీ అభ్యర్థి శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి ఇంటికి అల్లుఅర్జున్ వచ్చారు. వైకాపా శ్రేణులు పట్టణ శివారు నుంచే భారీ వాహనాలు, మోటారు సైకిళ్లతో ప్రదర్శనగా పట్టణంలోకి ఆయన్ను తీసుకువచ్చాయి. ఆయన పర్యటనకు అధికారిక అనుమతులూ లేకపోయినా పోలీసులు విస్తృత బందోబస్తు ఏర్పాట్లు చేశారు. ఈ విషయాన్ని కొందరు ఎన్నికల కమిషన్ దృష్టికి తీసుకెళ్లారు. దీంతో అల్లు అర్జున్, శిల్పా రవిచంద్ర కిశోర్‌రెడ్డిలపై అప్పట్లో నంద్యాల రెండో పట్టణ పోలీసులు కేసు నమోదు చేశారు.

# ఐసీఐసీఐ బ్యాంకు స్కామ్‌లో కీలక పరిణామం




విజయవాడ: విజయవాడ ఐసీఐసీఐ బ్యాంకు స్కామ్ కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. బ్యాంకు మేనేజర్ నరేశ్ బృందం పెట్టుబడి పెట్టిన సంస్థకు సీఐడీ నోటీసులు ఇచ్చింది. నెక్సస్ సంస్థతో నరేశ్ లావాదేవీలు జరిపినట్లు సీఐడీ గుర్తించింది. ఖాతాదారుల నుంచి కాజేసిన డబ్బంతా నరేశ్ బృందం నెక్సస్ గ్రోత్‌లో పెట్టుబడి పెట్టినట్టు సమాచారం. దీంతో నరేశ్‌తో లావాదేవీలు నిర్వహించినవారిని సీఐడీ అధికారులు విచారించే అవకాశముంది. ఇప్పటికే మూడు బృందాలుగా ఏర్పడిన సీఐడీ అధికారులు విజయవాడ, నరసరావుపేట, చిలకలూరిపేట శాఖల్లో తనిఖీలు నిర్వహించారు. పల్నాడు జిల్లా చిలకలూరిపేట బ్రాంచిలో నరేశ్ చేసిన మోసాలను జోనల్ మేనేజర్ సందీప్ మెహ్రా గుర్తించారు. అతను పనిచేసిన కాలంలో వివిధ శాఖల్లో కలిపి మొత్తం 72 మంది ఖాతాదారుల నుంచి రూ. 28 కోట్లు కాజేసినట్లు విజయవాడలోని సీఐడీ కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. అక్కడి నుంచి కేసు గుంటూరు సీఐడీ కార్యాలయానికి బదిలీ చేశారు.

# ఏపీలో పదో తరగతి పరీక్ష ఫీజుల చెల్లింపుకు గడువు ఇదే..



అమరావతి:ఏపీలో వచ్చే ఏడాది మార్చిలో నిర్వహించే పదో తరగతి పరీక్షలపై ప్రభుత్వం ఇవాళ మరో కీలక అప్ డేట్ ఇచ్చింది. ఈసారి పదో తరగతి రెగ్యులర్, ప్రైవేట్, ఒకేషనల్ పరీక్షలు రాయబోయే విద్యార్థులు చెల్లించాల్సిన ఫీజు తేదీల గడువును ప్రకటించింది. ఈసారి నేరుగా రాస్తున్న విద్యార్థులతో పాటు గతేడాది పరీక్షలు తప్పి ఈసారి రాస్తున్న వారికి కూడా ఈ గడువులు వర్తించనున్నాయి. ఈ మేరకు ప్రభుత్వ పరీక్షల విభాగం ఓ ప్రకటన విడుదల చేసింది. వచ్చే ఏడాది మార్చిలో జరిగే పదో తరగతి పబ్లిక్ పరీక్షలు రాసే విద్యార్థులు పాఠశాల హెడ్ మాస్టర్ల వద్ద కానీ, ఆన్ లైన్ విధానంలో కానీ ఈ ఫీజుల్ని చెల్లించాల్సి ఉంటుంది. ఈ రెండు విధానాల్లో ఫీజుల చెల్లింపుకు లేటు ఫీజు లేకుండా ఈ నెల 28 నుంచి నవంబర్ 11 వరకూ చెల్లించవచ్చు. 50 రూపాయల లేటు ఫీజుతో నవంబర్ 12 నుంచి 18 వరకూ చెల్లించే అవకాశం కల్పిస్తున్నారు. అలాగే 200 లేటు ఫీజుతో నవంబర్ 19 నుంచి 25 వరకూ చెల్లించవచ్చు. అలాగే 500 రూపాయల లేటు ఫీజుతో నవంబర్ 26 నుంచి నవంబర్ 30 వరకూ ఫీజు చెల్లించేందుకు అవకాశం ఇచ్చారు. అలాగే ఆన్ లైన్ లో www.bse.ap.gov.in వెబ్ సైట్ లోకి వెళ్లి ఫీజు చెల్లించేందుకు అవకాశం కల్పిస్తున్నారు. ఈ వెబ్ సైట్ లో పరీక్ష ఫీజుతో పాటు ఒకేషనల్ విద్యార్థుల ఫీజు, మైగ్రేషన్ సర్టిఫికెట్లకు కూడా ఫీజు చెల్లించవచ్చు. తగినంత వయసు లేని అభ్యర్థులకు సీఎఫ్ఎంఎస్ చలాన్ ద్వారా ఫీజు చెల్లించే అవకాశం ఉంటుంది.

# ఎడిటోరియల్

## కాంగ్రెస్‌కు 'హరియాణా' దరువు!

మహారాష్ట్ర, జార?ండ్ అసెంబ్లీ ఎన్నికలు దగ్గర పడటంతో ఆ రాష్ట్రాల్లో పార్టీలన్నీ అస్త్ర శస్త్రాలు సిద్ధం చేసుకుంటున్నాయి. ఒంటరిగా పోటీ చేసి నెగ్గేంత విశ్వాసం ఏ పార్టీకీ లేకపోవటంతో కూటములుగా కదులుతున్నాయి. మహారాష్ట్రలో బీజేపీ నేతృత్వంలోని మహాయుతి కూటమిలో సీట్ల సర్దుబాటు రెండురోజుల క్రితమే కుదరగా, విపక్ష మహా వికాస్ అఘాడీ(ఎంవీఏ)లో బుధవారం సర్దుబాటు ప్రక్రియ పూర్తయింది. అయినా అరడజను సీట్లకు సంబంధించి ఇంకా పంచాయతీ తెగలేదు. జార?ండ్‌లో సైతం బీజేపీ, జేఎంఎం శిబిరాల్లో సర్దుబాట్లు ఒక కొలిక్కివచ్చాయి. కేంద్రంలో అధికారం ఉంది గనుక బీజేపీకి పెద్దగా దిగులేమీ లేదు. సొంత పార్టీలో అధిష్టానం మాట చలామణి అవుతుంది. కూటమి పక్షాలు సైతం కాస్త అటూ ఇటూగా బీజేపీకి తలాడిస్తాయి. ఎటొచ్చీ సమస్యంతా కాంగ్రెస్‌కే. కొత్తగా ఎన్నికలొచ్చి పడినప్పుడల్లా పాత ఖాతాలు ముందేసుకుని ఇంటా బయటా కూడా ఒత్తిళ్లు తెచ్చేవారు ఎక్కువే. మొన్నటి హరియాణా అసెంబ్లీ ఎన్నికల్లో ఆ పార్టీ బొక్కబోర్లా పడ్డాక, దాదాపు అన్ని రాష్ట్రాల్లోనూ... సొంత పార్టీలో సరే సరి... కూటముల్లో కూడా కాంగ్రెస్ అధి నేతల మాటకు విలువుండటం లేదు. అందుకు తాజా సర్దుబాట్లు, ఆ సందర్భంగా వచ్చిన విమర్శలు తార్కాణం. హరియాణాలోని 90 స్థానాల్లో బీజేపీ 48 గెల్చుకోగా అంతర్గత పోరుతో సతమతమైన కాంగ్రెస్ 37తో సరిపెట్టుకోవాల్సి వచ్చింది. అది మొదలు కశ్మీర్‌లోని నేషనల్ కాన్ఫరెన్స్ మొదలు కొని యూపీ, మహారాష్ట్ర, జార?ండ్ రాష్ట్రాల్లోని మిత్రుల వరకూ అన్నిచోట్లా ఆ పార్టీ పనితీరుపై, దురహంకారంపై విమర్శలు వచ్చిపడ్డాయి. పార్టీ రాష్ట్ర నాయకత్వాల నుంచి వచ్చిన ప్రతిపాదనలు మిత్రుల ముందుపెట్టగానే వారు అంతెత్తున విరుచుకు పడటంతో కాంగ్రెస్ అధినాయకత్వానికి దిక్కుతోచని స్థితి ఏర్పడింది. హరియాణా ప్రభావం ఏ స్థాయిలో ఉందో మహారాష్ట్ర పంపకాలే రుజువుచేస్తాయి. అక్కడి 288 స్థానాల్లో ఎంవీఏ ప్రధాన పక్షాలు కాంగ్రెస్, ఎన్సీపీ (శరద్ పవార్), ఉద్ధవ్ నేతృత్వంలోని యూబీటీ శివసేనలు సమానంగా అంటే 85 సీట్ల చొప్పున పోటీచేయటానికి బుధవారం అంగీకారం కుదిరింది. కూటమిలోని సమాజ్‌వాదీ, ఆప్, సీపీఐ, సీపీఎం, ఇతరేతర పార్టీల కోసం 18 స్థానాలు విడిచి పెట్టగా, ముంబైలో 3, విదర్భలో 12 స్థానాలు అనిశ్చితిలో ఉన్నాయి. ఈ 15 తమకే ఇవ్వాలన్నది కాంగ్రెస్ డిమాండ్. పాతకాలంలో వేరు. కాంగ్రెస్ మెజారిటీ సీట్లలో పోటీచేసేది. ఎన్సీపీ, ఇతర మిత్ర పక్షాలూ సరిపెట్టుకునేవి. గత అసెంబ్లీ ఎన్నికల సంగతే చూస్తే అప్పట్లో కాంగ్రెస్ 145 చోట్ల పోటీచేసింది. యూపీఏ కూటమిలోని ఎన్సీపీ 123, ఇతరులు 17 తీసుకున్నారు. మరో మూడు ఇతరులకిచ్చారు. అప్పుడు శివసేన బీజేపీతో చెలిమి చేసి 124 తీసుకోగా, బీజేపీ 152 చోట్ల పోటీ చేసింది. ఇలా ప్రతిచోటా హరియాణా భంగపాటు కాంగ్రెస్‌కు పెద్ద అడ్డంకిగా మారింది. అధినేతలు తమ వారికి హరియాణా సంగతి గుర్తుచేస్తుంటే... మిత్రులు సైతం కాంగ్రెస్‌కు ఆ బాణీయే వినిపించటం గమనించదగ్గది. తమకు అన్యాయం జరుగుతోందని అధిష్టానానికి మొరపెట్టుకున్న పార్టీ నేతల తరఫున పవార్, ఉద్ధవ్ ఠాక్రేలతో కాంగ్రెస్ సీనియర్ నేతలు మాట్లాడినా పెద్దగా ఫలించక పోవటంతో కూటమి నుంచి బయటకు రావాలన్న ప్రతిపాదన కూడా వచ్చిందంటున్నారు. చివరకు పవార్ జోక్యం తర్వాతైనా ఉద్ధవ్ శివసేన ఆ 15 వదులుకోవటానికి సిద్ధపడటం లేదు. నామినేషన్ల పర్వం ముగిసేనాటికి తిరుగుబాట్లు, కప్పదాట్లు సహజంగానే ఉంటాయి. కానీ బలంగా బేరసారా లాడే స్థితి కాంగ్రెస్‌కు లేదన్నది వాస్తవం. బీజేపీలో అసమ్మతి స్వరాలు అక్కడక్కడ వినిపిస్తున్నా అవి పట్టించుకోవాల్సినంతగా లేవని ఆ పార్టీ అధినాయకత్వం నిర్ణయానికొచ్చేయటం గమనించదగ్గది. మిత్రుల అసంతృప్తిని సైతం అది బేఖాతరు చేస్తోంది. అంతా సవ్యంగా సాగుతున్నప్పుడూ, అనుకోని విజయాలు సైతం చేజిక్కించు కుంటున్నప్పుడూ సహజంగానే ఎవరినీ లెక్కచేసే పరిస్థితి ఉండదు. పాలక మహాయుతిలో కుదిరిన ఒప్పందం ప్రకారం బీజేపీ 152–155 స్థానాల్లో పోటీచేయాలని నిర్ణయించగా, షిండే శివసేనకు 78–80 మధ్య, అజిత్ పవార్ ఎన్సీపీకి 52–54 మధ్య ఇవ్వాలన్న అవగాహన కుదిరింది. ఇప్పటికే వంద స్థానాల్లో బీజేపీ తన అభ్యర్థుల్ని కూడా ప్రకటించింది. అభ్యర్థుల ఎంపికపై ఆ పార్టీలో అసంతృప్తి లేకపోలేదు. అలాగే మిత్రులనుంచి కూడా సణుగుడు జాస్తిగానే ఉంది. అయినా అందరినీ దారికి తేవొచ్చన్న అభిప్రాయంతోనే బీజేపీ పెద్దలుండటం గమనించదగ్గది. ఇప్పటికే మూడో జాబితా కూడా విడుదల చేసి మొత్తం 41 స్థానాల్లో అభ్యర్థుల్ని ఖరారు చేసు కున్న జార?ండ్ ముక్తి మోర్చా (జేఎంఎం) నుంచి కాంగ్రెస్‌కు 29కి మించి వచ్చేలా లేవు. 81 స్థానా లున్న జార?ండ్ రాష్ట్రంలో ఆర్జేడీ, వామపక్షాలకు 11 స్థానాలివ్వాలని నిర్ణయించారు. 9 అసెంబ్లీ స్థానాలకు ఉప ఎన్నికలు జరుగుతున్న ఉత్తరప్రదేశ్‌లో కనీసం మూడైనా సాధించుకోవాలని చూసిన కాంగ్రెస్‌కు సమాజ్‌వాదీ నేత అఖిలేష్ యాదవ్‌నుంచి సానుకూల స్పందన రాకపోవటం కూడా హరి యాణా షాక్ ఫలితమే. అక్కడ రెండు స్థానాలివ్వాలని ఎస్పీ నిర్ణయించినా అసలు పోటీకి దిగరాదని కాంగ్రెస్ అనుకోవటం ఆ పార్టీ దయనీయ స్థితికి నిదర్శనం. పూలమ్మిన చోటే కట్టెలమ్మడం అంటే ఏమిటో కాంగ్రెస్‌కు అడుగడుగునా అర్థమవుతోంది. అధికారంలో ఉన్నన్నాళ్లూ కన్నూ మిన్నూగానక వ్యవహరిస్తే ఏమవుతుందో ఇప్పటికే చాలాసార్లు రుజువైంది. తనను తాను సరిదిద్దుకోలేని నిస్సహాయత ఆ పార్టీని ఆవరించటంవల్ల మరోసారి అదే భంగపాటు ఎదురైంది. అందుకు ఎవరిని నిందించగలరు? చేసుకున్నవారికి చేసుకున్నంత!

# అమరావతి రైల్వే లైన్‌కు కేంద్ర కేబినెట్ ఆమోదం: పోతు గుంట రమేష్ నాయుడు

రాయల్ జర్నలిజం( అన్నమయ్య జిల్లా బ్యూరో) అక్టోబర్ 25:రాష్ట్ర అభివృద్ధిలో కేంద్రం కీలక పాత్ర రాజధానికి రైలు మార్గం కేంద్రం ఆమోదం డబల్ ఇంజన్ సర్కార్ వల్లే ఇది సాధ్యం పోతు గుంట రమేష్ నాయుడు రాజంపేట లోని బిజెపి కార్యాలయంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నంద్యాల జిల్లా ఇన్చార్జి పోతు గుంట రమేష్ నాయుడు మాట్లాడుతూ కేంద్ర క్యాబినెట్ నిన్న జరిగిన సమావేశంలో రాష్ట్ర రాజధానికి రైలు కనెక్టివిటీని కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలపడం చాలా శుభపరిణామం. ఈ కొత్త మార్గం 160 కిలోమీటర్ల వేగంతో రైళ్లు రాకపోకలు సాగించే విధంగా సెమీ హై స్పీడ్ కారిడార్గా నిర్మిస్తున్నట్టు వెల్లడించారు. కేంద్ర కేబినెట్ కీలక నిర్ణయం..!అమరావతి రైల్వే లైన్‌కు కేంద్ర కేబినెట్ ఆమోదం. కృష్ణా నదిపై 3.2 కి.మీ. మేర రైల్వే వంతెన నిర్మాణం. మరియు రూ.2,245 కోట్లతో 57 కి.మీ. రైల్వేలైన్ నిర్మాణం. ఎర్రుపాలెం



నుంచి అమరావతి మీదుగా..నంబూరు వరకు కొత్త రైల్వే లైన్‌కు ఆమోదం తెలిపిన కేంద్ర మంత్రివర్గానికి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు అలాగే గతంలో రాజధాని అభివృద్ధికి 15 వేల కోట్ల ఆర్థిక సాయం అందజేస్తున్న విషయం మనకు తెలిసిందే ఈ ప్రాంత అభివృద్ధి పట్ల బిజెపికి ఎంత చిత్తశుద్ధి ఉందో దేనిని బట్టి అర్థమవుతుందని వారు అన్నారు అలాగే ఎన్నికల సమయంలో చెప్పినట్టుగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఒకే కూటమి ఉంటే అభివృద్ధి జరుగుతుందని డబుల్ ఇంజన్ సర్కార్ వల్లే ఇది సాధ్యమని గతంలో చెప్పిన విధంగానే నేడు మన రాష్ట్రం దురదగతిన అభివృద్ధి వైపు పయనిస్తుందని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మీ పాపయ్య బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి వివి రమణ బిజెపి పట్టణ కార్యదర్శి పెనుగొండ రమణ బీజేవైఎం ఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సూర్యచంద్ర బీజేవైఎం మండల అధ్యక్షులు పత్తిపాటి నవీన్ కుమార్ బిజెపి నాయకులు సుబ్రహ్మణ్యం నాయుడు రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు

# అక్రిడిటేషన్ కలిగిన జర్నలిస్టుల పిల్లలకు ఫీజు రాయితీ: జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి

రాయల్ జర్నలిజం (రాయచోటి), అక్టోబర్ 25:ప్రైవేటు విద్యాసంస్థల్లో అక్రిడిటేషన్ కలిగిన పేద జర్నలిస్టుల పిల్లలకు ఫీజు రాయితీ కల్పిస్తున్నట్లుగా జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి పేర్కొన్నారు. శుక్రవారం మధ్యాహ్నం రాయచోటి కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో... అక్రిడిటేషన్ కలిగిన పేద జర్నలిస్టుల పిల్లలకు ఫీజు రాయితీపై ఆదేశాల పత్రాన్ని జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్ చేతుల మీదుగా వర్కింగ్ జర్నలిస్టుల యూనియన్ నాయకులు అందుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా సంయుక్త కలెక్టర్ మాట్లాడుతూ.... అన్నమయ్య జిల్లాలో అక్రిడిటేషన్ కలిగి, జర్నలిస్టులుగా పని చేస్తున్న చాలామంది పేదరికంలో ఉన్నారని, వారి పిల్లలకు ప్రైవేటు విద్యాసంస్థల్లో ఫీజు రాయితీ కల్పించడం అవసరమని తెలిపారు. ఈ సదుద్దేశంతోనే జిల్లాలోని ప్రైవేటు విద్యా సంస్థలన్నీటికి పేద జర్నలిస్టుల పిల్లలకు ఫీజులో రాయితీ ఇవ్వమని



ఆదేశాలు ఇచ్చామని తెలిపారు. ఈ సందర్భంగా వర్కింగ్ జర్నలిస్టుల యూనియన్ నాయకులు జిల్లా కలెక్టర్కు మరియు జిల్లా సంయుక్త కలెక్టర్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ జర్నలిస్టుల యూనియన్ నాయకులు శ్రీనివాస్, కృష్ణయ్య, సాయి ప్రతాపరెడ్డి, ఈశ్వర్, ఎలక్ట్రానిక్ మీడియా వర్కింగ్ జర్నలిస్టుల యూనియన్ నాయకులు రమేష్ రాజు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు సైబర్ మోసాలపై అవగాహన

రాయల్ జర్నలిజం రాయచోటి అక్టోబర్ 25 విద్యార్థులు చిన్ననాటి నుండే సైబర్ మోసాల పట్ల అవగాహన పెంపొందించుకోవాలని సంబేపల్లి ఎస్ఐ భక్తవత్సలం సూచించారు. పోలీసు అమర వీరుల వారోత్సవాల సందర్భంగా మండల పోలీస్ శాఖ వారి ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు గురువారం సాయంత్రం సైబర్ నేరాలపై విద్యార్థుల కువ్యాసరచన పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎలక్ట్రానిక్



పరికరాల ఆధారంగా జరిగే మోసాలను సైబర్ నేరాలుగా చెప్పవచ్చు అన్నారు. సెల్ ఫోన్ లకు వచ్చే మెసేజ్ ల పట్ల జాగ్రత్తగా ఉండాలన్నారు. ఫోన్లో వచ్చే అనవసరమైన లింక్ లను నొక్కరాదన్నారు. ఏటీఎం లను ఉపయోగించేటప్పుడు జాగ్రత్తలను పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మడితాటి నరసింహారెడ్డి, హెడ్ కానిస్టేబుల్ సుబ్బయ్య, కానిస్టేబుల్ శివయ్య, జిల్లా సైన్స్ అధికారి ఓబుల్ రెడ్డి, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# తక్షణమే వాలంటీర్లను విధుల్లోకి తీసుకోవాలి

### ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి, సాంబశివ



రామసముద్రం. అక్టోబర్ 25 రాయల్ జర్నలిజం. శుక్రవారం రామసముద్రం ఎంపీడీవో కార్యాలయం వద్ద వాలంటీర్ల సమావేశం ఏర్పాటు చేశారు. బలవంతంగా రాజీనామాలు చేయిచింన వాలంటీర్లను యదావిధిగా కొనసాగించాలి వాలంటీర్ల బకాయి 4నెలల వేతనం చెల్లించి,10వేల గౌరవ వేతనం హామీని అమలు చేయాలి ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ రాష్ట్రవ్యాప్తంగా రెండు లక్షల 60 వేల మంది వాలంటీర్లను , అందులో బలవంతంగా రాజీనామాలు చేయిచింన వాలంటీర్లను యదావిధిగా కొనసాగించాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సాంబశివ మాట్లాడుతూ ఎన్నికల ముందు చంద్రబాబు నాయుడుగారు రాష్ట్రంలోని రెండు లక్షల 60 వేల మంది వాలంటీర్లందరిని కొనసాగిస్తామని,10 వేలు వేతనం వాలంటీర్లు అందరికీ ఇస్తామని హామీ ఇచ్చి నేడు అధికారంలోకి వచ్చి నాలుగు నెలలు గడుస్తుందని,ఇప్పటికీ వాలంటీర్ల బకాయి వేతనాలు కానీ, కొనసాగింపుపై స్పష్టతగానీ,పెంచుతానన్న వేతనంపై క్లారిటీ ఇవ్వటం లేదని ఆరోపించారు. తక్షణం కూటమి నాయకులు ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో వాలంటీర్లు రోడ్డు మీదకు వచ్చి పోరాడడం మినహా మరొక దారి లేదని తెలిపారు. నిరుద్యోగ సమస్య తీవ్రంగా ఉన్న పరిస్థితుల్లో వాలంటీరు ఉద్యోగమే ప్రధాన ఆదాయ వనరుగా కుటుంబాన్ని పోషించుకుంటున్నారని తెలిపారు. కరోనా సమయంలో ప్రజలకు ప్రాణాలకు తెగించి పనిచేసినా ఉద్యోగ భద్రత లేకపోవడం తీవ్ర నిరాశకు గురిచేస్తుందని,వాలంటీర్ల చేత బలవంతంగా రాజీనామా చేయించిన వాళ్లపై కఠిన చర్యలు తీసుకోని,రాజీనామాలు చేసిన వారిని తిరిగి విధులలోకి తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి సురేష్ కుమార్,వాలంటీర్ల అసోసియేషన్ నాయకులు ఫయాజ్,బాబాజాన్, వెంటా చలపతి,వెంకటరెడ్డి,సల్మా, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

# పోలీసులకు వ్యాసరచన పోటీలు



రాయల్ జర్నలిజం,రాయచోటి, అక్టోబర్ 25: అన్నమయ్య జిల్లా ఎస్పీ వి.విద్యాసాగర్ నాయుడు ఆదేశాల మేరకు అమరవీరుల వారోత్సవాలలో భాగంగా జిల్లాలోని పలు పోలీసు స్టేషన్లలో విధులు నిర్వర్తిస్తున్న పోలీసులకు, పోలీసు హెడ్ క్వార్టర్స్ లో విధులు నిర్వర్తిస్తున్న ఏఆర్ పోలీసులకు "పర్యావరణ పరిరక్షణలో పోలీసులకు సవాళ్లు" అనే కార్యక్రమం పై, వ్యాసరచన, వకృత్వ పోటీలు పోలీసు అధికారులు నిర్వహించారు. పోలీసు వారు ఎంతో ఉత్సాహంగా ఈ పోటీలలో పాల్గొన్నారు. జిల్లా పోలీసు హెడ్ క్వార్టర్స్ లో జిల్లా ఎస్పీ వి.విద్యాసాగర్ నాయుడు ఐపీఎస్ ఆదేశాల మేరకు, ప్రభుత్వ ఉపాధ్యాయుల ద్వారా, ఏఆర్ డిఎస్పీ. బి.చిన్నికృష్ణ, వ్యాచరచన/ వకృత్వ పోటీలను పర్యవేక్షించారు.. ఈ కార్యక్రమంలో ఆర్ఐ (అడ్మిన్) వి.జే.రామకృష్ణ , పలువురు ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు, ఎస్. ఆంజనేయులు, బి.ఎస్. పద్మావతి, పి. రాజా, . ఎన్. హరీపుల్లా ఖాన్, ఎస్. సజ్జధ్, ఆర్ ఎస్ఐలు, బి. అమరనాథ్ రెడ్డి, జి.రవి. ఎస్. అల్లాఉద్దీన్, జే.హజరతయ్య , సివిల్, ఏఆర్ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# తెలుగుదేశం పార్టీ సభ్యత్వం ఓ ఉద్యమంలా చేపట్టండి

### తంబళ్లపల్లె ఇంచార్జ్ దాసరిపల్లి జయచంద్ర రెడ్డి

బి కొత్తకోట అక్టోబర్ 25 రాయల్ జర్నలిజం : తంబళ్లపల్లె నియోజకవర్గం లో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు తంబళ్లపల్లె నియోజకవర్గం లో తెలుగుదేశం పార్టీ సభ్యత్వం కార్యకర్తలు ఓ ఉద్యమంలా చేపట్టాలని తంబళ్లపల్లె టిడిపి ఇన్చార్జ దాసరిపల్లి జయచంద్ర రెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం ములకలచెరువు పార్టీ ప్రధాన కార్యాలయంలో ఆయన ఆరు మండలాల పార్టీ అధ్యక్షులు, సీనియర్ నాయకులతో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ తంబళ్లపల్లె నియోజకవర్గం తెలుగుదేశం పార్టీకి కంచుకోటని పార్టీకి చెందిన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు సమన్వయంతో పార్టీ సభ్యత్వ కార్యక్రమాన్ని ఉదృతం చేయాలని పార్టీకి తంబళ్లపల్లెలో పూర్వ వైభవం తీసుకురావడానికి ప్రతి ఒక్కరూ తనకు సహకరించాలని సూచించారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో వైకాపా అభ్యర్థి ద్వారకనాథరెడ్డి ఓటర్లను ప్రలోభ పెట్టి, దొంగ ఓట్లతో, దౌర్జన్యాలతో గెలిచాడని తంబళ్లపల్లి నియోజకవర్గంలో నైతిక విజయం తెలుగుదేశం పార్టీ కూటమిదేనని ప్రజలు మన వైపే ఉన్నారని తెలిపారు. దేశంలోనే ఎక్కడ లేని విధంగా తెలుగుదేశం పార్టీ సభ్యత్వం తీసుకున్న కార్యకర్తకు ఐదు లక్షల బీమా ఏర్పాటు చేసిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు, యువనేత లోకేష్ కే దక్కిందన్నారు. నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో పార్టీకి కష్టపడిన కార్యకర్తలకు మంచి భవిష్యత్తు ఉంటుందని ప్రతి కార్యకర్త సభ్యత్వం పొందేలా కృషి చేయాలని కోరారు. తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు విభేదాలు లేకుండా ఐకమత్యంతో ఎన్నడూ లేని విధంగా రికార్డ్ స్థాయిలో సభ్యత్వ నమోదు చేపట్టాలని ఇందుకు తన పూర్తి సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. రూ 100 సభ్యత్వం పొందిన వారికి ఐదు లక్షల బీమా తోబాటు వారి



కుటుంబ సభ్యులకు విద్య, వైద్యం, ఉపాధి కోసం సహాయం మరియు చనిపోయిన కార్యకర్తలకు రూ 10 వేలు మట్టి ఖర్చు, మరియు లక్ష రూపాయల సభ్యత్వం తీసుకుంటే జీవితకాలం సభ్యత్వం ఉంటుందని అదేవిధంగా పార్టీ అధినేత చంద్రబాబును ఏడాదిలో రెండు మార్లు కలిసే అవకాశం ఉంటుందన్నారు. అదేవిధంగా సభ్యత్వ నమోదు చేసుకున్న కార్యకర్తలకు వనగూరే ప్రయోజనాలను సభ్యులకు వివరించారు. నియోజకవర్గంలోని పార్టీ అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు, పార్టీ క్యాడర్ మొత్తం సభ్యత్వ నమోదులో చొరవచూపి జిల్లాలోనే అత్యధిక పార్టీ సభ్యత్వం చేపట్టడానికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సివిల్ సప్లై కార్పొరేషన్ మెంబర్ పర్వీన్ తాజ్, టిడిపి నాయకులు దాదం లోకనాథ్ రెడ్డి, శివరాం,గంజిమోహన, శేఖర్ రెడ్డి, సంకు రామ చంద్ర, ఆది, రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి గుత్తికొండ త్యాగరాజు, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కె.వి రమణ, , మైనార్టీ నాయకుడు మస్తాన్, విశ్వనాథరెడ్డి, తంబళ్లపల్లె మండల పార్టీ అధ్యక్షుడు రెడ్డప్పరెడ్డి, సిద్ధమ్మ, రాఘవరెడ్డి, కట్టా సురేంద్ర నాయుడు, చంద్రమోహన్ రెడ్డి, దేరంగుల నారాయణ, రాఘవరెడ్డి, మరియు నియోజకవర్గంలోని ఆరు మండలాల మండల స్థాయి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# స్వర్ణాంధ్ర- లక్ష్య సాధనకు సిద్ధంగా ఉండాలి: జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి

రాయల్ జర్నలిజం,రాయచోటి, అక్టోబర్ 25:అన్నమయ్య జిల్లా కు సంబంధించి స్వర్ణాంధ్ర – 2047 లోని లక్ష్యాలను సాధించేందు కూ అధికారులందరూ కార్యాచరణ ప్రణాళికల తో సిద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి అధికారులు ను ఆదేశించారు. గురువారం సాయంత్రం రాష్ట్ర సచివాలయం నుండి అన్ని జిల్లాల కలెక్టర్ల తో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్, స్వర్ణాంధ్ర – 2047 పై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగానే అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి, జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్ ఈ సమీక్షలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరవు కుమార్ ప్రసాద్ మాట్లాడుతూ... రాష్ట్రంలోని 26 జిల్లాల నుండి మరియు 686 మండలాల నుండి స్వర్ణాంధ్ర – 2047 పై విజన్ పత్రాలు అందాయని తెలుపుతూ సంతోషం వ్యక్తం చేశారు. విజన్ పత్రాలను రూపొందించినా అనంతరం, జిల్లాలు మరియు మండలాల పనితీరుపై సూచికలను ఏర్పాటు చేయబోతున్నామన్నారు. గౌరవ ప్రధానమంత్రి చేతుల మీదుగా గౌరవ ముఖ్యమంత్రి, గౌరవ ఉప మంత్రివర్యుల సమక్షం లో త్వరలో స్వర్ణాంధ్ర 2047 కు సంబంధించిన పూర్తి నివేదికను ప్రజలందరికీ



అందుబాటు లోకి తీసుకురాబోతున్నా రన్నారు. జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి, అన్నమయ్య జిల్లాకు సంబంధించి స్వర్ణాంధ్ర – 2047 గురించి మాట్లాడుతూ.... అన్నమయ్య జిల్లాలో పర్యాటకం, ఫుడ్ ప్రాసెసింగ్, నైపుణ్య అభివృద్ధి, తదితర రంగాలలో మంచి అవకాశాలు ఉన్నాయని, వీటిని పూర్తిస్థాయిలో వినియోగించుకుంటామని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కి తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి, జిల్లా అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ.... స్వర్ణాంధ్ర 2047 లో మన జిల్లాకు సంబంధించిన లక్ష్యాలను నిర్దేశించుకున్నామని, ఈ లక్ష్యాలను చేరుకునేందుకు ప్రణాళికలు సిద్ధం చేసుకుని పూర్తి స్థాయిలో సన్నద్ధం అవ్వాలని ఆదేశించారు. ఈ,కార్యక్రమంలో జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్, డిఆర్ఓ సత్యనారాయణరావు, సిపిఓ వెంకట్, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# దీపావళి బాణసంచా విక్రయించే వారు అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలి



## బాపట్ల జిల్లా ఎస్పీ తుషార్ డూడి

రాయల్ జర్నలిజం,(బాపట్ల ) అక్టోబర్ 25 : దీపావళి బాణసంచా తయారీ కేంద్రాలు, నిల్వ చేసే గోడౌన్స్, విక్రయించే దుకాణాలకు తప్పనిసరిగా ప్రభుత్వ అనుమతి ఉండాలని, ప్రభుత్వం సూచించిన నిబంధనలను పాటించని వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ తుషార్ డూడి హెచ్చరించారు. రాబోయే దీపావళి పండుగను దృష్టిలో ఉంచుకొని జిల్లాలో ఎటువంటి అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా తీసుకోవలసిన ముందస్తు చర్యల గురించి శుక్రవారం జిల్లా ఎస్పీ పోలీస్ అధికారులకు దిశానిర్దేశం చేసినారు. విక్రయదారులు, గోడౌన్స్, తయారీ కేంద్రాల యజమానులు పాటించవలసిన నిబంధనల గురించి వివరించారు.గతంలో వివిధ ప్రదేశాలలో జరిగిన ప్రమాదాలను దృష్టిలో ఉంచుకొని ప్రజల శ్రేయస్సును ఉద్దేశించి బాణాసంచా తయారీ కేంద్రాలకు, నిల్వ చేసే గోడౌన్లకు, విక్రయించే దుకాణాలకు పలు నియమ నిబంధనలు సూచించడం జరిగిందని ఎస్పీ తెలిపారు. 1.బాణాసంచా నిల్వచేసే గూడెం నిర్వాహకులు, తయారీ, విక్రయాలు చేసేవారు తప్పనిసరిగా సంబంధిత అధికారుల నుండి అనుమతులు పొందాలిబీ2. నివాస ప్రాంతాలకు నిర్దిష్ట దూరంలో ఉండాలి.3. అగ్ని ప్రమాదాలు చోటు చేసుకోకుండా తగిన భద్రతా ప్రమాణాలు పాటించాలి.4. ఆ ప్రదేశాలలో ప్రమాదం జరగడానికి అవకాశం వుండే సిగరెట్లు తాగడం వంటి చర్యలు చెయ్యరాదు.5. మండే స్వభావం వున్న పెట్రోల్, అగ్గి పెట్టెలు ఇతర వస్తువులు అనుమతించరాదన్నారు.6. విధులు నిర్వహించే సిబ్బందికి అగ్ని ప్రమాదం సంభవిస్తే తీసుకోవలసిన చర్యలపై అవగాహన ఉండాలి.7. బాణాసంచా విక్రయ దుకాణాలు అధికారులు సూచించిన ప్రదేశాలలోనే ఏర్పాటు చేసుకోవాలి.8.జనావాసాలకు, విద్యాసంస్థలకు, వైద్యశాలలకు దూరంగా బాణాసంచా విక్రయాలు జరగాలి.9.హౌబాణాసంచా విక్రయ దుకాణాల మధ్య నిర్దిష్ట దూరం ఉండే విధంగా ఏర్పాటు చేసుకోవాలి.10.ప్రతీ దుకాణం వద్ద రెండు అగ్ని నిరోధక సిలెండర్లు, రెండు బకెట్ల పొడి ఇసుక, నీరు అందుబాటులో ఉంచుకోవాలి. జిల్లాలో బాణసంచా తయారీ, విక్రయాలు చేసేవారు తప్పనిసరిగా లైసెన్సు కలిగి ఉండి ప్రభుత్వ నియమ నిబంధలకు లోబడి హౌబాణసంచా విక్రయించాలన్నారు. లైసెన్సులు లేకుండా ఎవరైనా మందుగుండు సామగ్రి తయారుచేసిన, నిల్వ చేసినా, విక్రయించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్పీహెచ్చరించారు. పోలీస్ అధికారులు వారి పరిధిలోని బాణసంచా తయారీ కేంద్రాలను, విక్రయ దుకాణాలను, నిల్వ ఉంచిన గోడౌన్ లను సందర్శించి లైసెన్స్ లు తనిఖీ చేయాలన్నారు. భద్రత ప్రమాణాలు ప్రభుత్వ నిబంధనల అనుగుణంగా ఉన్నాయా లేదా పరిశీలించాలన్నారు. ఎవరైనా ప్రభుత్వ నిబంధనలను పాటించని యెడల వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులను ఎస్పీ ఆదేశించారు. జిల్లాలో ఎక్కడైనా బాణసంచా సామగ్రి అక్రమ విక్రయాలు, నిల్వలకు సంబంధించిన సమాచారం ఉంటే డయల్ 100, 112 హౌనెంబర్ లకు కాల్ చేసి సమాచారం అందించాలన్నారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని ఎస్పీ తెలిపారు.

# ఉపాధి హామీ పనులను తనిఖీ చేసిన క్వాలిటీ కంట్రోలర్లు



తంబళ్లపల్లె అక్టోబర్ 25 రాయల్ జర్నలిజం బీతంబళ్లపల్లె మండలంలోని పలు పంచాయతీలలో జరిగిన ఉపాధి హామీ అభివృద్ధి పనులను శుక్రవారం క్వాలిటీ కంట్రోలర్లు విస్తృతంగా తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా ఉపాధి హామీ ఎపిఓ అంజనప్ప ఆదేశాల మేరకు ఈసీ రామన్న, టెక్నికల్ అసిస్టెంట్లు శేఖరమ్మ, ఫీల్డ్ అసిస్టెంట్లు నరసింహులు, మండలంలోని ఆర్ ఎన్ తాండ, జుంజుర పెంట, కొటాల, గోపి దిన్ని పంచాయతీల్లో జరిగిన ఉపాధి హామీ నీటి నిలువ ఊట కుంటలు, వాలు భూముల్లో నీటి నిలువ కందకాలు తోబాటు పలు అభివృద్ధి పనులను క్వాలిటీ కంట్రోలర్లు తనిఖీలు నిర్వహించారు. ఉపాధి హామీ పనులలో చేపట్టిన పనులపై స్థానిక రైతులు, కూలీల తో మాట్లాడి చేసిన పనులతో జరిగిన అభివృద్ధి ఉపయోగకరంగా ఉందా లేదా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రైతులు ఉపాధి హామీ పనుల వల్ల భూగర్భ జలాలు పెరిగాయని తెలిపారు. అనంతరం క్వాలిటీ కంట్రోలర్లు ఉపాధి హామీ లో జరిగిన పనులపై వాటి ఉపయోగం పై సంతృప్తి వ్యక్తం చేస్తూ భవిష్యత్తులో సైతం నీటి నిలువ పనులతో పాటు మొక్కలు పెంపకం సంరక్షించడంపై దృష్టి సారించాలని ఉపాధి హామీ కూలీలకు సూచనలు చేశారు. ఈ తనిఖీలలో ఉపాధి హామీ కూలీలతో పాటు రైతులు పాల్గొన్నారు.

# విద్యా వికాస మే లక్ష్యంగా దీక్షారంభ్




రాయల్ జర్నలిజం,(బాపట్ల ) అక్టోబర్ 25 : బాపట్ల వ్యవసాయకళాశాల ప్రాంగణంలోకి కొత్తగా అడుగు పెడుతున్న మొదటి సంవత్సరం విద్యార్థిని విద్యార్థులకు కాలేజీ వాతావరణం పట్ల అవగాహన కల్పించడం, పరిసరాలను, సాటి విద్యార్థులను మరియు అధ్యాపకులను పరిచయం చేయటం, తద్వారా వారిలో బెరుకుతనాన్ని పోగొట్టి వారు దీక్షా దక్షతలతో విద్యాభ్యాసాన్ని కొనసాగించడం లక్ష్యంగా, యు. జి. సి. నిర్దేశించిన దీక్షారంభ్ గైడ్ లైన్ లను అనుసరిస్తూ ఆచార్య ఎన్. జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం విద్యా వికాసానికి కృషి చేస్తుందని విశ్వవిద్యాలయ ఉప కులపతి డాక్టర్ కె. శారద జయలక్ష్మి దేవి అన్నారు.శుక్రవారం బాపట్ల వ్యవసాయ కళాశాలలో హౌదీక్షారంభ్ కార్యక్రమాన్ని ప్రారంభిస్తూ హౌముఖ్య అతిథిగా పాల్గొన్న ఆమె మాట్లాడుతూ విశ్వవిద్యాలయ విధివిధానాలు, క్రమశిక్షణ తదితర అంశాలపై విద్యార్థులకు అవగాహన కలిగించేందుకు ఈ కార్యక్రమం దోహదపడుతు ందన్నారు. వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డా.పి.ప్రసూన రాణి మాట్లాడుతూ పది రోజులపాటు నిర్విఘ్నంగా జరిగే ఈ కార్యక్రమంలో కొత్త విద్యార్థులకు పరిచయ కార్యక్రమం, వివిధ డిపార్టుమెంట్లు, గ్రంథాల యం, హెల్త్ క్లినిక్, క్రీడా ప్రాంగణం మరియు కళాశాల వ్యవసాయ క్షేత్రాన్ని సందర్శింపజేయటం, అనుభవజ్ఞులైన పూర్వ అధ్యాపకులు మరియు వివిధ రంగాలలో నిష్ణాతులైన ప్రముఖులచే ప్రసంగాల ద్వారా వారి మానసిక వికాసాన్ని పెంపొందింప చేయటం జరుగుతుందన్నా రు. వారిలో ఆత్మ న్యూనత భావాన్ని తొలగించేందుకు ప్రతిరోజు ఉదయం యోగ మరియు శారీరక దృఢత్వానికై ప్రత్యేక హౌశిక్షణ ఇవ్వబడుతుందని తెలిపారు. అంతేకాకుండా వక్తృత్వము, వ్యాసరచన, క్రీడలు, మరియు వివిధ సాంస్కృతిక పోటీలను నిర్వహించి చివరి రోజు అనగా నవంబర్ 2 వ తేదీన వారికి బహుమతి ప్రదానం చేయబడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డీన్ ఆఫ్ అగ్రికల్చర్ డా. సి.హెచ్. శ్రీనివాసరావు, విశ్వవిద్యాలయ అధికారులు, కాలేజ్ ఆఫ్ ఫుడ్ సైన్స్ అసోసియేట్ డీన్ డా. ఎం. సర్దార్ బేగ్, వ్యవసాయ ఇంజనీరింగ్ కళాశాల అసోసియేట్ డీన్ డా. స్మిత్, ఎన్.సి.సి., ఎన్.ఎస్.ఎస్. అధికారులు, వివిధ విభాగాల అధిపతులు, బోధనా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా దివానే మస్తాన్ ఖాదర్ వలీ దర్గా ఉరుసు



రామసముద్రం అక్టోబర్ రాయల్ జర్నలిజం.రామసముద్రం మండల కేంద్రంలోని దిగువపేటలోని దిగవేటిగడ్డ సమీపాన వైభవంగా దివానే మస్తాన్ ఖాదరవల్లి దర్గా ఉరుసు శుక్రవారం రాత్రి కన్నులు పండుగ జరిగింది. అత్యంత వైభవంగా గంధం మరియు ఉరుసు జరిగింది. దర్గాని వివిధ రకాల పూలతోఅందంగా సుందరంగా తీర్చిదిద్దారు. పెట్రోల్ బంక్ నుండి దర్గా వరకు భారీగా విద్యుత్ దీపాలంకరణ చేసి ఉరుసు తిలకించడానికి కర్ణాటక నుంచి తమ బంధుమిత్రులు హాజరయ్యారు. పెద్ద పంజాని మత పెద్దల వారిచే కావాలి నిర్వహించారు 60 సంవత్సరాలుగా ఉరుసు నిర్వహిస్తున్న నామని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో బాబు సహేబ్ ఖాదరి,ఎస్ హైదర్ సాబ్, ఖాదర్ బాషా, మునీర్ భాష, కోలార్ మున్నా, గోస్ట్ శేషాద్రి,రియాజ్ భాష, ఏ మస్తాన్,రసూల్ సాబ్ ముస్లిం సోదరులు హిందువులు తదితరులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ సి ఐ విశ్వనాథరెడ్డిని కలసిన మానవత సేవ సంస్థ సభ్యులు...



రాయల్ జర్నలిజం రాయచోటి అక్టోబర్ 25: రాయచోటి ట్రాఫిక్ ఇంచార్జ్ సి ఐ విశ్వనాథరెడ్డి ని ట్రాఫిక్ స్టేషన్ నందు మర్యాదపూర్వకంగా కలసి శాలువాతో సన్మానించి మానవత మెమోంటో జ్ఞాపికతో పాటు డైరెక్టరిని అందజేసిన మానవతా సేవా సంస్థ సభ్యులు శుక్రవారం మానవతా చైర్మన్ , ప్రతిబా కాలేజ్ కరస్పాండెంట్ అరమాటి శివగంగ రెడ్డి, గౌరవ సలహాదారులు వెంకటరమణ, డైరెక్టర్ రామచంద్రారెడ్డి, ఉమ్మడి జిల్లాల ఉపాధ్యక్షులు బ్రహ్మానందరెడ్డి, మానవత అధ్యక్షులు గాండ్ల పెంట ఖాదర్ బాషా, సెక్రటరీ జై చంద్రారెడ్డి కన్వీనర్ వెంకట్రామిరెడ్డి ట్రెజరర్ మురళీమోహన్ లు. ఈ సందర్భంగా ఆదివారం జరిగే మానవతా ఆత్మీయ సమావేశానికి అతిథిగా హాజరుకావాలని వారిని కోరారు. మానవతా సంస్థ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు చేయడం చాలా అభినందనీయమని అటువంటి కార్యక్రమాలలో మమ్మల్ని కూడా భాగస్వాములు చేయడం చాలా ఆనందంగా ఉందన్నారు.

# మారుమూల గ్రామాలలోపశు గణనపై దృష్టి సారించండి: ఏడి సుమిత్రా దేవి



తంబళ్లపల్లె అక్టోబర్ 25 రాయల్ జర్నలిజం : తంబళ్లపల్లె మండలం లో మారుమూల గ్రామాలలో పశుగణన పై పశు వైద్య సిబ్బంది దృష్టి సారించాలని పశుసంవర్ధక శాఖ ఏడి సుమిత్ర దేవి పిలుపునిచ్చారు. శుక్రవారం తంబళ్లపల్లె పశు వైద్యశాలలో నిర్వహించిన 21వ అఖిలభారత పశుగణన దినోత్సవ సందర్భంగా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు పూర్తి చేసి త ద్వారా పశుసంపద అభివృద్ధిపై ఐదేళ్ల ప్రణాళికను రూపొందించనున్నట్లు చెప్పారు. ఇందులో భాగంగా సచివాలయాల పరిధిలోని పశువైద్య కేంద్రాలలోని వైద్య సిబ్బంది పశుగణనలో నిష్పక్షపాతంగా సర్వే నిర్వహించి పశువులను గుర్తించాలన్నారు. పశుగణన పూర్తయిన తర్వాత పశువుల సంరక్షణకు టీకాలు, తదితర అంశాలపై రైతులు కు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతాయి అన్నారు. ఈ కార్యక్రమంలో మండల డాక్టర్ సృజన శ్రీ,, ఎంపీడీవో ఉపేందర్ రెడ్డి, ఏపీఓ అంజనప్ప, మండలంలోని పశు సహాయ సంచాలకులు, సువార్త సిబ్బంది పాడి రైతులు పాల్గొన్నారు.

# నేటి నుంచి టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం

## ఎమ్మెల్యే షాజహాన్‌బాషా




రామసముద్రం.అక్టోబర్25 రాయల్ జర్నలిజం. తెలుగుదేశంపార్టీ జాతీయ అధ్యక్షులు, ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు శనివారం నుంచి నియోజకవర్గంలో సభ్యత్వనమోదు కార్యక్రమం ప్రారంభిస్తున్నట్లు ఎమ్మెల్యే షాజహాన్‌బాషా తెలిపారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ... శనివారం ఉదయం 11 గంటలకు మంగళగిరి టీడీపీ కార్యాలయంలో ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు పార్టీ సభ్యత్వం తీసుకుంటారని తెలిపారు. తర్వాత రాష్ట్రవ్యాప్తంగా అన్ని నియోజకవర్గాలోని కార్యాలయాల్లో ఎమ్మెల్యేలు పార్టీ సభ్యత్వం తీసుకుని సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించాలని రాష్ట్ర పార్టీ అధిష్టానం ఆదేశించిందన్నారు. నియోజకవర్గంలోని రామసముద్రం, నిమ్మనపల్లె, మదనపల్లె రూరల్, మున్సిపాలిటీలోని టీడీపీ నాయకులు, కార్యకర్తలు శనివారం ఉదయం 11 గంటలకు పార్టీ కార్యాలయంలో హాజరై, సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# శ్రీ సీతా రామచంద్రస్వామి వారి విగ్రహ ప్రతిష్టాపన లో పాల్గొన్న నియోజకవర్గ వైసిపి ఇన్చార్జ్ నిసార్ అహ్మద్



రామసముద్రం.అక్టోబర్25 రాయల్ జర్నలిజం: మండలంలోని పెద్దకురపల్లి గ్రామపంచాయతీ,తప్పసాని పల్లి గ్రామంలో నూతన దేవాలయంలో శ్రీ సీతారామచంద్రస్వామి విగ్రహ ప్రతిష్ఠ మహొత్సవ కార్యక్రమంలో వైసీపీ నియోజకవర్గ ఇంచార్జ్ నిసార్ అహ్మద్ మరియు మాజీ ఎమ్మెల్యే దేశాయ్ తిప్పారెడ్డి ముఖ్య అథిదులుగా పాల్గొన్నారు.వారికి గ్రామస్తులు పెద్ద ఎత్తున ఘన స్వాగతం పలికారు.వీరికి అర్చకులు అనిల్ స్వామి పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆ సీతారాములు అందరికీ ఆదర్శమని,ఆ స్వామివారి ఆశీస్సులు అందరికీ ఉండాలని, ఈ గొప్ప ప్రతిష్ఠ కార్యక్రమానికి ఆహ్వానించడం మాకెంతో సంతోషంగా వున్నదని అన్నారు. ఆ సీతారామస్వామి అడుగుజాడల్లో ప్రతి ఒక్కరు నడుచుకొని సుఖ సంతోషాలతో జీవించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో వైసీపీ సీనియర్ నాయకులు భాస్కర్ గౌడ్, ఆలయ స్థల దాత రెడ్డివారి భరత్ రెడ్డి,సర్పంచ్ రెడ్డెప్ప నాయుడు,గెవన్న, సిహెచ్ ప్రకాష్, హైదర్ వలీ,సర్పంచ్ తిప్పరాజు,అబ్బరాజు, ఆదినారాయణ, రామచంద్ర,సురేష్,గుణశేఖర్ నాయుడు,చెంగప్ప,కొమ్ము నారాయణస్వామి,హరి ప్రసాద్ నాయుడు,పాలు విజయ్,లక్ష్మీపతి, తపసానిపల్లి గ్రామ పెద్దలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# సచివాలయాలకు వచ్చే ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించాలి



రాయల్ జర్నలిజం,(బాపట్ల ) అక్టోబర్ 25 :బాపట్ల పురపాలక సంఘం పరిధిలోని 13,16,18 వ సచివాలయాలను శుక్రవారంమున్సిపల్ కమిషనర్ జి.రఘునాథ రెడ్డి ఆకస్మిక తనిఖీ చేశారు.ఈ సందర్భంగాఇంటి పన్నులు, ఖాళీ స్థలం పన్నులు, నీటి చార్జీల వసూళ్ల విషయమై కార్యదర్శులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. సచివాలయాలకు వచ్చే ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. సచివాలయ పరిధిలో పారిశుద్ధ్యం మరియు త్రాగునీటి సరఫరాపై హౌనిరంతర పర్యవేక్షణ ఉండాలని, సచివాలయ పని వేళలలో ప్రజలకు అందుబాటులో ఉండాలని, విధుల్లో ఎటువంటి అలసత్వం వహించిన సహించేది లేదన్నారు. ఆయన వెంట రెవెన్యూ ఇన్స్పెక్టర్ షేక్. ఇమామ్ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీ సీతారాముల వారి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో స్వామిని దర్శించుకున్న నియోజకవర్గ బి సి సెల్ అధ్యక్షుడు నాగయ్య



రామసముద్రం.అక్టోబర్ 25 రాయల్ జర్నలిజం. రామసముద్రం మండలంలోని పెద్దకురపల్లి పంచాయతీ, తప్పసానిపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ సీతారామ స్వామి ఆలయంలో శుక్రవారం సీతారాముల విగ్రహ ప్రతిష్ఠ చేశారు.ఈ సందర్భంగా స్వాములవారికి ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించారు.మండలం లోని అనేక గ్రామాలనుంచి భక్తులు అధికసంఖ్యలో విచ్చేసి స్వామివారికి పూజలు నిర్వహించారు.మదనపల్లె నియోజకవర్గ బి సి సెల్ అధ్యక్షుడు నాగయ్య తప్పసానిపల్లెకి విచ్చేసి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయ స్థల దాతలు రెడ్డివారి భరత్ రెడ్డి,ప్రదీప్ రెడ్డి లకు ఆలయ నిర్వాహకులు,గ్రామస్థులు శాలువతో సన్మానించి తీర్థప్రసాదాలు అందజేశారు.ఈసందర్భంగా భక్తులకు అన్నదానం నిర్వహించారు.

# ఉచిత పంటల బీమాకు మంగళం పాడిన కూటమి ప్రభుత్వం...




- గతంలో వైఎస్ జగన్ ప్రభుత్వం అమలు చేసిన ఉచిత పంటల బీమా బృహత్తర పథకానికి ఫుల్ స్టాప్...
- రైతు వ్యతిరేక చర్యలను చంద్రబాబు వీడాలి...
- రైతులు ఇబ్బందులలో ఉంటే భారం మోపడం ఏంటి?
- ప్రభుత్వాన్ని ప్రశ్నించిన వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి

రాయల్ జర్నలిజం, రాయచోటి, అక్టోబర్ 25:ఉచిత పంటల బీమాకు కూటమి ప్రభుత్వం మంగళం పాడిందని వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి పేర్కొన్నారు. వ్యవసాయం దండగ అంటూ గతంలోనే వ్యాఖ్యానించిన చంద్రబాబు రైతు వ్యతిరేఖ విధానాలనే కొనసాగిస్తూ రైతుల నడ్డి విరుస్తున్నారన్నారు. అన్నదాతలపై పైసా భారం పడకుండా జగన్ ప్రభుత్వం ఐదేళ్లు విజయవంతంగా అమలు చేసిన వైఎస్ఆర్ ఉచిత పంటల బీమా కు తాజాగా మంగళం పాడారన్నారు. ఈ పథకం ఎత్తివేసే కుట్రలో భాగంగా పంటల బీమాపై అధ్యయనం కోసం చంద్రబాబు ప్రభుత్వం పౌరసరఫరాలు, ఆర్థిక శాఖ మంత్రులతో క్యాబినెట్ సబ్ కమిటీ వేసిందని,ప్రభుత్వ సూచన మేరకు ఈ సబ్ కమిటీ రైతులకు వ్యతిరేఖంగా నివేదికను సమర్పించిందన్నారు. ఈ పథకం స్థానంలో 2019 కి ముందున్న రైతుల భాగస్వామ్యంతో అమలైన ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజనను అమలు చేయనున్నారన్నారు. అధికారంలోకి వచ్చి నాలుగు మాసాలు పూర్తయినా రైతుకు ఎలాంటి సాయం అందించలేదన్నారు. ఈ అక్టోబర్ నుంచి మొదలైన రబీ పంటలకు ,రాబోయే సీజన్ లో పెట్టే పంటలకూ సంబంధించి అన్నదాతలపై బీమా ప్రీమియం భారం మోపారన్నారు. గత ఐదేళ్లు వైఎస్ జగన్ ప్రభుత్వం లో ఉచిత పంటల బీమా అమలుతో పాటు పెద్ద ఎత్తున పరిహారం తీసుకుంటూ, ఏ సీజన్ లో పంట దెబ్బతింటే ఆ సీజన్ ముగిసేలోగా పరిహారం అందుకుంటూ ప్రశాంతంగా ఉన్న రైతుల నెత్తిన ఒక్కసారిగా పిడుగు వేశారన్నారు. ఇక నుంచి ప్రీమియం కడితే తప్ప బీమా వర్తించదని ఈ ప్రభుత్వం తేల్చి చెప్పిందన్నారు.

**వైఎస్ఆర్ ఉచిత పంటల బీమా పథకం దేశంలోనే బెస్ట్ క్రాప్ ఇన్స్యూరెన్స్ పథకం ...**

వైఎస్ఆర్ ఉచిత పంటల బీమా పథకం దేశంలోనే బెస్ట్ క్రాప్ ఇన్స్యూరెన్స్ పథకంగా గతంలో కేంద్ర ప్రభుత్వం అధికారికంగా ప్రకటించి,ఏపీ తరహాలో మిగిలిన రాష్ట్రాలు కూడా అమలుచేయాలని సూచిందన్నారు. ఇన్నోవేషన్ కేటగిరీ క్రింద 2023లో అవార్డును సైతం జగన్ ప్రభుత్వం పొందిందన్నారు. ఈ క్రాప్ నమోదే ప్రామాణికంగా అప్పటి జగన్ ప్రభుత్వం ఉచిత పంటల బీమా పథకాన్ని అమలుచేసిందన్నారు.రైతు సాగుచేసిన ప్రతి పంటకూ యూనివర్సల్ కవరేజ్ కల్పిస్తూ రైతులపై పైసా భారం పడకుండా 2019 రబీ నుంచి ఉచిత పంటల బీమాను అమలు చేస్తూ వచ్చిందన్నారు. మన రాష్ట్ర స్ఫూర్తితో నోటిఫై చేసిన పంటలకూ యూనివర్సల్ కవరేజ్ కల్పించేందుకు ఫసల్ బీమాలో కూడా పలు మార్పులు చేశారన్నారు. ఇలాంటి మంచి పథకాన్ని కూటమి ప్రభుత్వం ఎత్తివేయడం దుర్మార్గమన్నారు.

**పెట్టుబడి సాయాన్ని త్వరితగతిన చెల్లించాలి...**

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నాలుగు మాసాలైనా రైతులకు పెట్టుబడి సాయం అందించడం లేదన్నారు.సూపర్ సిక్స్ పథకాలలో భాగంగా రైతులకు పెట్టుబడి సాయంగా ఏడాదికి రూ 20 వేలు అందిస్తామంటూ ఎన్నికల సమయంలో ఊదర గొట్టిన టిడిపి అధినేత చంద్రబాబు సీఎంగా బాధ్యతలు చేపట్టాక ఆ ఊసే ఎత్తడం లేదన్నారు.దీంతో పెట్టుబడుల కోసం రైతులు అధిక వడ్డీలకు అప్పులు చేయక తప్పని పరిస్థితి ఏర్పడిందన్నారు. ఈ పాలనలో వ్యవసాయ సలహా మండళ్లను రద్దు చేశారన్నారు.

**ఉచిత పంటల బీమా పథకాన్ని యధావిధిగా కొనసాగించాలి...**

రైతులపై భారం పడకుండా వైఎస్ జగన్ ప్రభుత్వం అమలు చేసిన ఉచిత పంటల బీమా పథకాన్ని ఖచ్చితంగా అమలుచేయాలని శ్రీకాంత్ రెడ్డి డిమాండ్ చేశారు.రైతులే ప్రీమియం చెల్లించాలన్న పద్ధతిలో పంటల బీమా అమలు చేయాలన్న కూటమి ప్రభుత్వ నిర్ణయాన్ని ఆయన ఖండించారు.జగన్ హయాంలో రైతులు ఒక్క రూపాయి ప్రీమియం చెల్లించకుండానే బీమా సదుపాయం పొందేవారన్నారు.ఎన్నికల సమయంలో రైతులకు చంద్రబాబు నాయుడు మాయమాటలు చెప్పారన్నారు.రైతుల సంక్షేమం మాటల్లో తప్ప చేతల్లో లేదన్న విషయం మారోమారు నిర్దారణ అయిందన్నారు. పెరిగిన పంటల పెట్టుబడి ఖర్చులకు తోడు బీమా ప్రీమియం రైతులకు తలకు మించిన భారమవుతుందని శ్రీకాంత్ రెడ్డి వివరించారు.

## అర్ అండ్ బి రోడ్ లకు మహర్దశ.పీపీపీ విధానంలో టెండర్లు:త్వరలో పనులు అరంభం



మండపేట(రాయల్ జర్నలిజం) : ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా లో ప్రధాన అర్ అండ్ బి రహదారులకు మహర్దశ పట్టనుంది. ముఖ్యంగా కాకినాడ నుండి ధవళేశ్వరం వరకు వున్న కెనాల్ రహదారి, కాకినాడ నుండి జొన్నాడ జాతీయ రహదారి వరకు వున్న రోడ్ అధ్వాన్నంగా మారాయి.ప్రయాణికులు నరక యాతన పడ్డారు. గత వైసిపి ప్రభుత్వం ఓటమి లో ఈ రహదారులు దుస్థితి ఓ ముఖ్య కారణం అయింది. ఇపుడు తాజా గా కూటమి ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా ప్రైవేటు భాగస్వామ్యం తో రహదారులు నిర్మించేందుకు సన్నాహాలు చేస్తుంది. ఈ నేపథ్యంలో ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలోని రోడ్ లకు మహర్దశ పట్టనుంది. ప్రభుత్వ ప్రైవేటు భాగస్వామ్యం (పీపీపీ) విధానం లో కాకినాడ నుండి జొన్నాడ వరకు 48.84 కిలో మీటర్లు , కాకినాడ నుండి సామర్లకోట రాజమహేంద్రవరం వరకు 65.20కిలోమీటర్లు కెనాల్ రహదారి నిర్మాణం చేపట్టనున్నారు. దీనికి సంబంధించి టెక్నో ఎకనమిక్ ఫీజబులిటి స్టడి డీపీఆర్ తయారీ కి అనుమతి ఇస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. ఇందుకు టెండర్ లు పిలిచి సలహా సంస్థ ను నియమించుకొ నేందుకు అనుమతి ఇచ్చింది. కాగా కాకినాడ జొన్నాడ రహదారి మండపేట మీదుగా వెళుతుంది. మండపేట పెద్ద కాల్వ వంతెన నుంచి బైపాస్ రోడ్డు ఆర్చి వరకు దాదాపు మూడు కిలోమీటరు లో వున్న మెయిన్ రోడ్డు ను రు 20 కోట్ల తో సీసీ రోడ్ నిర్మించాలని ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు గతం లో ప్రతిపాదనలు సిద్దం చేయించారు. ఆ నిధులు విడుదల అయితే ఈ ప్యాకేజీ లో అంతర్భాగంగా సీసీ రోడ్ నిర్మించనున్నారు. ఈ రోడ్ లు నిర్మాణం పూర్తి అయితే ప్రయాణికుల ఇబ్బందులు దూరం అవుతాయి. కాగా మండపేట నుండి దుళ్ళ వరకు , కేశవరం నుండి బొమ్మూరు వరకు రహదార్లు నిర్మించాలని ప్రజలు కోరుతున్నారు.

## శుభ్రత పాటించని హొటళ్లపై చర్యలు తీసుకోండి: కమీషనర్



మండపేట: మండపేట పట్టణంలో శుభ్రత పాటించని హొటల్ పై చర్యలు తీసుకోవాలని మండపేట మున్సిపల్ కమిషనర్ టివి రంగారావు పేర్కొన్నారు. మండపేట పురపాల సంఘం కార్యలయం లో శానిటేషన్ విభాగం సంబంధించిన వార్డు సానిటేషన్ కార్యదర్శిలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పట్టణంలోని అన్ని హొటల్లో రెస్టారెంట్లపై తనిఖీలు చేపట్టాలన్నారు. ఫ్రిజ్ లో నిల్వ ఉంచిన ఆహార పదార్థాలను గుర్తించి ఆయా హొటళ్లపై తప్పనిసరిగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. హొటల్, రెస్టారెంట్లు అన్ని వ్యాపార దుకాణాలు ట్రేడ్ లైసెన్సులు తప్పనిసరిగా ఉండాలని పేర్కొన్నారు. ప్రతి హొటల్ రెస్టారెంట్లు యజమానులు తనిఖీ రిజిస్టర్లు ఏర్పాటు చేసి తనిఖీ చేసే అధికారులు వచ్చినప్పుడు తప్పనిసరిగా సంతకాలు తీసుకోవాలని పేర్కొన్నారు. రెస్టారెంట్లలో పని చేసే వంట వారు, ఇతర సిబ్బంది తప్పనిసరిగా హెల్త్ సర్టిఫికెట్ పొంది ఉండాలన్నారు. ఈ నిబంధనలన్నీ బార్లు రెస్టారెంట్లు కూడా వర్తిస్తాయని పేర్కొన్నారు. అన్ని వార్డులలో సిబ్బంది రిసోర్స్ పర్సన్స్ ఆర్పీలు ద్వారా తడి పొడి చెత్తను వేరువేరుగా పారిశుద్ధ్య కార్మికులకు అందిం చాలని అవగాహన కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమం నిరంతరం అమల వుతుందని పేర్కొన్నారు. అన్ని వార్డుల్లోనూ పాడైపోయిన సానిటేషన్ పనిము ట్లను బండ్లను మరమ్మతులు చేసినందుకు చర్యలు తీసుకుంటు న్నామన్నారు. కావలసిన కొత్త సామాగ్రి కోసం శానిటేషన్ కార్యదర్శులు నివేదికలు సమర్పించాలని పేర్కొన్నారు. ప్లాస్టిక్ నిర్మూలన లో భాగంగా పట్టణంలో అన్ని వ్యాపార సముదాయాలను తనిఖీలు నిర్వహించి ప్లాస్టిక్ రహిత మునిసిపాలిటీ గా తయారు చేయాలని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.

## పశుషోషణ కీలక ఆర్ధిక వనరు: ఎమ్మెల్యే వేగుళ్ళ



మండపేట(రాయల్ జర్నలిజం) : గ్రామీణ భారతదేశంలో పశువుల పెంపకం కీలకమైన ఆర్థిక వనరు అని, ఇది జాతీయ ఆర్థిక వ్యవస్థ అభివృద్ధికి గణనీయంగా దోహదపడుతుందని మండపేట ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు అన్నారు. మండపేట తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో పశుగణన పోస్టర్‌ను ఎమ్మెల్యే వేగుళ్ళ చేతులమీదిగా శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయంపై ఆధారపడిన కుటుంబాలకు పశుపోషణ అదనపు ఆదాయాన్ని అందిస్తుందని తెలిపారు. అనేక భూమిలేని కుటుంబాలకు ప్రాథమిక జీవనోపాధిగా పని చేస్తుందని, పశుపోషణ ముఖ్యంగా ప్రకృతి వైపరీత్యాలు, సంక్షోభ సమయాల్లో గ్రామీణ ప్రాంతాలలో కీలకమైన ఆదాయ వనరుగా ఉంటుందని తెలిపారు. దేశవ్యాప్తంగా 25 అక్టోబర్ 2024 నుండి 28 ఫిబ్రవరి 2025 వరకు 21 వ అఖిల భారత పశుగణన చేపట్టేందుకు పశు సంవర్ధక శాఖ సిద్దమైందని వివరించారు. విషయ సేకరణదారులు మీ గృహ సందర్శనకు వచ్చిన సమయంలో తమ వద్ద ఉన్న పశువులు, కోళ్ళ సంఖ్యపై సరైన సమాచారాన్ని వారికి అందించాలని కోరారు. ఈ పశుగణన భవిష్యత్ ప్రణాళిక, విధాన రూపకల్పనకు కీలకమైన సమాచారాన్ని అందిస్తుందని వివరించారు. ఇది పశు సంవర్ధక రంగానికి, ఆంధ్రప్రదేశ్ లోని పశు సంవర్ధక రంగంపై ఆధారపడిన కుటుంబాల జీవనోపాధికి తోడ్పడేలా కార్యక్రమాలు సమర్ధవంతంగా రూపొందించడాని దోహదపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమం లో కుక్కల రామారావు, గీసాల సత్తిబాబు, సానబోయిన రాజు, ఎంపిడిఓ సత్యనారాయణమూర్తి, డాక్టర్ రాజ్ కుమార్, వెటర్నరీ సిబ్బంది, తదితర్లు పాల్గొన్నారు.

## జగన్ పిటిషన్ వెనుక అసలు కారణమిదే-షర్మిలపై వైఎస్ క్లారిటీ-వైవీ కామెంట్స్..!

(మొదటి పేజీ తరువాయి)

తాను కాపాడుకోవడం కోసమే ఈ కేసు దాఖలు చేశారన్నారు. ఎల్లోమీడియా ప్రచారం చేస్తున్న విధంగా తల్లి,చెల్లిని కోర్టు కీడ్చాలన్న ఉద్దేశం ఇందులో లేదన్నారు.వైఎస్ చనిపోయిన పదేళ్ల తర్వాత చెల్లెలికి ప్రేమతో, అభిమానంతో ఇవ్వాలనుకున్న ఆస్తుల కోసం ఒప్పందం చేసుకున్నారని వైవీ సుబ్బారెడ్డి తెలిపారు. ప్రేమ, అభిమానం లేకపోతే పదేళ్ల తర్వాత ఈ ఒప్పందం చేసుకోవాల్సిన అవసరమేముందన్నారు. జగన్ కష్టార్జితం ఈ ఆస్తులను ఆ ఒప్పందంలోనే ఉందన్నారు. అది చూశాకే షర్మిల సంతకం పెట్టారన్నారు. వైఎస్ బతికి ఉన్నప్పుడే కొన్ని ఆస్తులు జగన్, షర్మిలకు పంచారని వైవీ వెల్లడించారు.షర్మిల గతంలో జగన్ తో చేసుకున్న ఒప్పందం ప్రకారం ఆస్తులు కావాలనుకున్నప్పుడు న్యాయపరమైన సమస్యలు పట్టించుకోకుండా బదిలీ చేయడమే కాకుండా, మీడియాలో మాట్లాడటం వెనుక ఆమె ఉద్దేశం ఏంటని వైవీ ప్రశ్నించారు. వైఎస్ మరణం తర్వాత పదేళ్లలో ఆయా ఆస్తుల్ని అభివృద్ధి చేయడంలో షర్మిల పాత్ర లేదన్నారు. అయినా షర్మిలకు న్యాయంగా వాటా ఉందని భావిస్తే అప్పట్లో ఈడీ, సీబీఐ.. జగన్ పై మాత్రమే ఎందుకు కేసులు పెట్టాయని, ఆమెను ఎందుకు వదిలేశాయని వైవీ సూటిగా ప్రశ్నించారు.కంపెనీల్లో షేర్ హోల్డర్లకు మాత్రమే డివిడెండ్లు ఇస్తారని, కానీ ఇక్కడ జగన్ డైరెక్టర్ గా ఉన్న కంపెనీల్లో ఆయనకు వచ్చిన డివిడెండ్లను షర్మిలకు ఇచ్చారని వైవీ తెలిపారు. నలుగురు పిల్లలకు ఆస్తుల్లో సమాన వాటా ఉందని షర్మిల చెప్పడంపై స్పందిస్తూ.. వైఎస్ బతికుండగా షర్మిలను కానీ, ఆమె భర్తను కానీ ఏ కంపెనీల్లోనూ డైరెక్టర్ గా పెట్టలేదన్నారు. వైఎస్ బతికున్నప్పుడే పెట్టిన కంపెనీల్లో షర్మిలను చేర్చాలని ఆయన చెప్పి ఉంటే జగన్ వాటా ఇచ్చేవారన్నారు. ఈ విషయంలో జగన్ కు అబద్ధాలు చెప్పాల్సిన అవసరం లేదన్నారు.

## సమస్యల పరిష్కారానికి ప్రత్యేక దృష్టికనపరుస్తున్నాం



ఏలూరు,రాయల్ జర్నలిజం అక్టోబర్ 25 :ప్రజా వినతులు స్వీకరించడంతో పాటూ, ఆయా సమస్యల పరిష్కారానికి ప్రత్యేక దృష్టికనపరుస్తున్నానని ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి పేర్కొన్నారు. ఏలూరు పవర్ పేటలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నిత్యం వినతులందించేందుకు వచ్చేవారితో కిక్కిరిస్తోంది. ఇదేక్రమంలో శుక్రవారం కూడా పెద్ద ఎత్తున ప్రజలు తమ వినతులందించేందుకు క్యాంపు కార్యాలయానికి విచ్చేశారు. తనను కలిసేందుకు వచ్చిన వారిని అప్యాయంగా పలకరించిన ఎమ్మెల్యే బడేటి చంటి,, వారి సమస్యలను క్షుణ్ణంగా తెలుసుకున్నారు. నేనున్నానంటూ భరోసా కల్పించారు. అలాగే ఆయా సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బడేటి చంటి మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి అహర్నిశలు కృషిచేస్తున్నానన్నారు. అలాగే ప్రజలెవ్వరైనా తమ సమస్యలను నేరుగా తన దృష్టికి తీసుకురావచ్చునని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో కో - అప్షన్ సభ్యులు చోడే వెంకటరత్నం, టిడిపి నగరాధ్యక్షులు పెద్దిబోయిన శివప్రసాద్, టిడిపి నాయకులు బెల్లపుకొండ కిషోర్, అమరావతి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు చిత్ర పరిశ్రమ విజయవాడకు షిఫ్ట్ అవ్వాలి: మంత్రి కందుల దుర్గేశ

(మొదటి పేజీ తరువాయి)

బౌద్ధ స్థూపాలను అభివృద్ధి చేస్తాం. పర్యటక, అటవీ, దేవాదాయ శాఖల మధ్య సమస్యల పరిష్కారానికి త్వరలో కేబినెట్ సబ్ కమిటీ సమావేశం నిర్వహించనున్నాం. ఒబెరాయ్, తాజ్, మెఫిల్ తదితర సంస్థలు రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకొస్తున్నాయి. విశాఖను నీతి ఆయోగ్ గ్రోత్ హబ్‌గా ప్రకటించింది. ఇక్కడ టూరిజం అభివృద్ధికి ఉన్న అన్ని అవకాశాలను వినియోగించుకుంటాం. క్రూయిజ్ టూరిజం అభివృద్ధికి పుదుచ్చేరి ప్రభుత్వంతో ఉన్న ఇబ్బందుల పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం. త్వరలో విశాఖ నుంచి శ్రీకాకుళం వరకు క్రూయిజ్ ప్రారంభిస్తాం" అని కందుల దుర్గేశ్ వివరించారు.

**దేశంలో ఫ్రెండ్లీ టూరిజం లేదు: సురేశ్‌బాబు**

భారత్‌లో ఫ్రెండ్లీ టూరిజం లేదని సినీ నిర్మాత దగ్గుబాటి సురేశ్‌బాబు అన్నారు. ఏదైనా ప్రాంతానికి పర్యటకులు వెళ్తే సులభంగా విహరించే పరిస్థితులు రావాలని ఆకాంక్షించారు. సినిమా టూరిజానికి సంబంధించి చిత్రీకరణలకు చాలా అనుమతులు తీసుకోవాల్సి ఉంటుందన్నారు. పర్యటక ప్రాంతాల్లో పారిశుద్ధ్యం, పరిశుభ్రత విధానాల్లో ఆహారం తయారీపై దృష్టిపెట్టాలని చెప్పారు. హొటళ్లలో ఆహారం రుచిగా ఉంటున్నా.. తయారుచేసే విధానం సరిగా లేదన్నారు.

## 6.30 కోట్లతో కెనాల్ రోడ్డుకు మరమ్మత్తు పనులకు ఎమ్మెల్యే భూమి పూజ



అనపర్తి(రాయల్ జర్నలిజం ) పూర్తిగా అస్తవ్యస్తంగా ఉన్న సామర్లకోట- వేమగిరి కెనాల్ రోడ్డుకు తాత్కాలిక మరమ్మతులు నిమిత్తం మంజూరైన 6.30 కోట్ల రూపాయలతో చేపట్టే మరమ్మతులకు అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అనపర్తి ఫ్లైఓవర్ జంక్షన్ వద్ద కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు. అనంతరం అనపర్తి ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూతూర్పుగోదావరి జిల్లాకు ప్రధాన సమస్యల్లో ఒకటైన రాజమండ్రి - కాకినాడ కెనాల్ రోడ్ అద్వాన్నంగా తయారవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. గత 12 సంవత్సరాల క్రితం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉండగా 230 కోట్ల రూపాయలతో నిర్మాణ పనులు చేపట్టినప్పటికీ పూర్తి కాలేదని, తర్వాత తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చాక రోడ్ నిర్మాణంపై దృష్టి నిధులు మంజూరు సాధించినప్పటికీ టెండర్ వేసిన సంస్థ నిర్మాణ పనులు పూర్తి చేయకపోవడంతో తిరిగి వేరే టెండర్ ఇవ్వడానికి అవకాశం లేకపోవడంతో ఎప్పటికప్పుడు మరమ్మత్తులు చేస్తూ ప్రజలకు ఇబ్బంది లేకుండా చూసామనన్నారు. గత వైసిపి ప్రభుత్వం కనీసం రోడ్డు మరమ్మతులు కూడా చేయకపోవడంతో రోడ్డు మొత్తం పూర్తిస్థాయిలో పాడవడం జరిగింది.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఈ రోడ్డు ప్రాముఖ్యతను తెలుపుతూ నేషనల్ హైవే గా మార్చాలని ప్రతిపాదనలు పంపామని, రాష్ట్రంలో చేపట్టిన ఆరు రోడ్లలో కూడా ఒకటిగా చేర్చాలని ప్రతిపాదనలను పంపామన్నారు. వాటి పనులు మొదలయ్యేసరికి సుమారు రెండు సంవత్సరాల సమయం పట్టవచ్చని, అప్పటివరకు ప్రజలకు ఇబ్బంది లేకుండా రోడ్డు 6.5 సుమారు కోట్ల రూపాయల నిధులను మంజూరు చేశారని ఈ నిధులతో కడియం బిక్కవోలు జోన్ రోడ్డు మరమ్మతులను అనపర్తిలో ప్రారంభించినట్లు రామకృష్ణారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో అనపర్తి నియోజకవర్గం ఎన్ డి ఏ నాయకులు, అనపర్తి టౌన్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బిన్ లాడెన్ ఇంట్లో ఉగ్రవాద శిక్షణ శిబిరం.. కనిపెట్టిన భారత ఇంటెలిజెన్స్

అమరావతి : ప్రపంచం ఆశ్చర్యపోయేలా పాకిస్థాన్ భారీ ఎత్తున ఉగ్రవాద సంస్థను అబోటాబాద్‌లో నడుపుతోంది. ఈ విషయాన్ని భారత ఇంటెలిజెన్స్ టీమ్ పసిగట్టింది. ఈ ఉగ్ర క్యాంప్‌ను ఏకంగా సైన్యంలోని కీలక జనరల్ దీన్ని పర్యవేక్షిస్తున్నట్లు సమాచారం. ఈ విషయాన్ని ఓ జాతీయ ఆంగ్లపత్రిక కథనం ప్రచురించింది. నిషేధిత ఉగ్ర సంస్థలు లష్కరే తోయిబా, జైషే మహమ్మద్, హిజ్బుల్ ముజాహిద్దీన్లు కలిసి ఏకంగా పాక్ సైనిక స్థావరం పక్కనే ఓ మెగా టెర్రర్ క్యాంప్‌ను ఏర్పాటు చేశాయని తెలిపింది. ఇందులోకి అనుమతి లేకుండా బయటి వ్యక్తులు అడుగు పెట్టడం అంత ఈజీ కాదని చెప్పుకొచ్చింది. ఇక, పాక్ ఇంటెలిజెన్స్ ఏజెన్సీకి చెందిన ఓ గుర్తు తెలియని జనరల్ ఈ టెర్రర్ క్యాంప్ ను పర్యవేక్షిస్తున్నారు. ఇక్కడ యువకులు, యువతులకు ఆయుధ వినియోగంతో పాటు ఇతర ఉగ్ర కార్యకలాపాల్లోనూ ట్రైనింగ్ ఇస్తున్నారు. గతంలో అబోటాబాద్‌లోని ఓ సేఫ్ హౌస్‌లోనే అల్‌ఖైదా ఉగ్ర సంస్థ నాయకుడు బిన్ లాడెన్ దాక్కొన్నాడు. 2011 మే నెలలో అమెరికా కమాండోలు రహస్యంగా హెలికాప్టర్లలో ఇక్కడికి చెరుకుని లాడెన్‌ను చంపివేయడంతో ప్రపంచం మొత్తం షాక్ అయింది. ఆ తర్వాత పాకిస్తాన్ ఆ ఇంటిని పూర్తిగా కూల్చివేసింది. అయితే, ఇప్పుడు అదే స్థలంలో కొత్తగా ఉగ్రవాద శిక్షణ శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు సమాచారం. కాగా, ఈ ప్రదేశంపై మరింత స్పష్టత రావాల్సి ఉంది అని ఇండియన్ ఇంటెలిజెన్స్ వెల్లడించింది. టెర్రర్ చీఫ్‌లు హాఫీజ్ సయీద్, మసూద్ అజర్, సయ్యద్ సలాహుద్దీన్‌లు ఈ క్యాంప్‌ను సందర్శించినట్లు పేర్కొనింది. ఇది పాకిస్థాన్‌లోనే అతి పెద్ద టెర్రర్ క్యాంప్‌గా గూఢచారి అధికారులు భావిస్తున్నాయి. లష్కరే, జైషే, హిజ్బుల్ సంస్థలు సంయుక్తంగా ఇక్కడే నియామకాలు చేపడుతున్నట్లు సమాచారం. కొన్నాళ్లుగా జమ్మూ కశ్మీర్‌లో టెర్రరిస్టుల దాడులు పెరిగిపోవడంతో అబోటాబాద్‌లో ఉగ్ర శిబిరం విషయం బయటకు రావడం గమనార్హం.

# క్రెడిట్ కార్డుతో రుణం తీసుకుంటున్నారా?



అమరావతి : ఒకసారి క్రెడిట్ కార్డు చేతికి రాగానే.. ఇక ఖర్చు పెట్టుకునేందుకు ఇబ్బందే లేదు అన్నట్లు చాలామంది భావిస్తుంటారు. వాస్తవానికి ఈ కార్డు మీకు తాత్కాలిక రుణంలాంటిదే. దీన్ని వాడేటప్పుడు కొన్ని జాగ్రత్తలు పాటించకపోతే అప్పుల ఊబిలో కూరుకుపోవడం ఖాయం. ముఖ్యంగా కార్డును ఉపయోగించి అప్పు తీసుకునేటప్పుడు కొన్ని విషయాలు గమనించాలి. క్రెడిట్ కార్డు కొనుగోళ్లు చేయడానికే కాదు.. అత్యవసరాల్లో వెంటనే అప్పు ఇచ్చే సాధనంగానూ ఉపయోగపడుతుంది. పండగల వేళ అవసరానికి డబ్బు కావాలనుకున్నప్పుడు వెంటనే ఈ రుణాన్ని తీసుకునే వీలుంది. వ్యక్తిగత రుణాలతో పోలిస్తే దీనికి నిబంధనలు కొంత సరళంగానే ఉంటాయి. అదనపు పత్రాలు సమర్పించాల్సిన అవసరమూ ఉండదు. బ్యాంకు యాప్, ఆన్‌లైన్ ఖాతా నుంచి ఒక్క క్లిక్‌తో ఈ రుణాన్ని పొందేందుకు అవకాశం ఉంది. క్రెడిట్ కార్డుతో కొంత మేరకు ఏటీఎం నుంచి నగదు తీసుకునే వెసులుబాటు ఉంటుంది. దీనికి మించి కావాలనుకున్నప్పుడు రుణం కోసం దరఖాస్తు చేసుకోవచ్చు. క్రెడిట్ కార్డు ఉన్న వారందరికీ బ్యాంకులు రుణాలను ఇవ్వకపోవచ్చు. బ్యాంకులు, కార్డు సంస్థలు ఆయా కార్డులపై ఎంత మేరకు రుణం ఇస్తామనే సంగతిని ముందుగానే చెబుతాయి. అవసరం ఉన్నప్పుడు ఒక్క క్లిక్ చేస్తే చాలు.. క్షణాల్లో ఖాతాలో డబ్బును జమ చేస్తాయి. ఇది ఎలాంటి హామీ లేని రుణమే. కార్డుతో నగదు తీసుకున్నప్పుడు గడువు లోపు బిల్లుతో కలిపి చెల్లించాలి. నగదు తీసుకున్న రోజు నుంచీ వడ్డీ లెక్క ఉంటుంది. కార్డు రుణం తీసుకున్నప్పుడు గరిష్ఠంగా 36 నెలల పాటు రుణ వ్యవధి ఉంటుంది. కార్డును ఉపయోగించి నగదు తీసుకుంటే ఆ మేరకు పరిమితి తగ్గుతుంది. రుణం తీసుకున్నప్పుడు కార్డు పరిమితితో సంబంధం ఉండదు. దీనివల్ల మీ కొనుగోళ్లకు ఎలాంటి ఆటంకమూ కలగదు. క్రెడిట్ కార్డు తీసుకున్నప్పుడు మీరు ఇచ్చిన పత్రాల ఆధారంగానే రుణం వస్తుంది. కాబట్టి, వ్యక్తిగత రుణాలకు ఇచ్చినట్లు ఆదాయ ధ్రువీకరణ, ఇతర పత్రాలను అందించాల్సిన అవసరం లేదు. మీ కార్డు వివరాలను ఆన్‌లైన్‌లో పరిశీలించినప్పుడు ఎంత రుణం లభిస్తుంది, వడ్డీ ఎంత, వాయిదా ఎంత చెల్లించాలి అనే వివరాలు తెలుస్తాయి. కేవలం అత్యవసర పరిస్థితుల్లో మాత్రమే ఈ వెసులుబాటును వినియోగించుకోవాలి. వాయిదా నెలనెలా బిల్లుతోపాటే వస్తుంది. కాబట్టి, మీ నెలవారీ బడ్జెట్‌లో ఈ కొత్త ఈఎంఐకి స్థానం ఉందంటేనే కార్డు రుణం తీసుకోండి. క్రెడిట్ కార్డు పరిమితిలో ఎప్పుడూ 30 శాతానికి మించి వినియోగించకూడదు. ఇతర రుణాలతో పోలిస్తే కార్డుపై రుణానికి అధిక వడ్డీ ఉంటుంది. మీ మొత్తం ఈఎంఐలు ఆదాయంలో 40 శాతానికి మించకుండా ఉండాలి. ఇవన్నీ చూసుకున్నాకే, అప్పు తీసుకోవాలా, వద్దా? అనే నిర్ణయం తీసుకోండి. క్రెడిట్ కార్డుపై రుణం తీసుకున్నప్పుడు అది మీ క్రెడిట్ స్కోరుపై ప్రభావం చూపిస్తుంది. కాబట్టి, తప్పనిసరి పరిస్థితుల్లోనే రుణం కోసం దరఖాస్తు చేయడం మేలు.

# రేషన్‌కార్డులు ఉన్నవారికి ప్రభుత్వం తీపికబురు



అమరావతి: రోజు రోజుకు నిత్యవసర సరుకుల ధరలు విపరీతంగా పెరుగుతున్నాయి. దీంతో సామాన్యులు తమకు అవసరమైన వాటిని కొనుక్కోవడానికి జంకుతున్న పరిస్థితి నెలకొంది. ఈ క్రమంలోనే రేషన్ కార్డులు ఉన్న వారికి సీఎం చంద్రబాబు ప్రభుత్వం గుడ్‌న్యూస్ చెప్పింది. నిత్యావసర వస్తువుల ధరలు భారీగా పెరగడంతో రైతు బజార్లలో ఇప్పటికే వంటనూనెలు, కందిపప్పును తక్కువ ధరకే పంపిణీ చేస్తోంది. వచ్చే నెల నుంచి రేషన్ బియ్యంతో పాటు కందిపప్పు, పంచదారను కూడా పంపిణీ చేయనుంది. నవంబర్ నెల నుంచి కార్డుపై కిలో రూ.67 చొప్పున కందిపప్పు, చక్కెర అరకిలో రూ.17 చొప్పున విక్రయించనున్నారు. బయట మార్కెట్‌లో కిలో పంచదార రూ.50, కందికప్పు ధర రూ.180 వరకు ఉంది. గోధుమ పిండి, రాగులు, జొన్నల్ని కూడా అందించేందుకు సిద్ధమవుతోంది చంద్రబాబు ప్రభుత్వం. జనవరి నుంచి ఈ సరకుల్ని కూడా రేషన్‌తో పాటుగా పంపిణీ చేయాలని భావిస్తోంది. నిత్యావసరాల ధరలను నియంత్రించే చర్యల్లో భాగంగా ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది.

# రఘురామకృష్ణంరాజు ప్లేసులో వాసిరెడ్డి పద్మ!



అమరావతి : వాసిరెడ్డి పద్మ.. ఏపీ రాజకీయాల్లో సుదీర్ఘకాలంగా వినిపిస్తున్న పేరు ఇది. తాజాగా వైసీపీకి రాజీనామా చేశారు ఆమె. జనసేనలో చేరుతారని ప్రచారం సాగుతోంది. అయితే ఆమె ఏ పార్టీలో ఉన్నా..చేరినా, చేరకపోయినా చేతినిండా పుష్కలంగా పని దొరకడం ఖాయం. ప్రజారాజ్యం పార్టీ ద్వారా పొలిటికల్ ఎంట్రీ ఇచ్చారు వాసిరెడ్డి పద్మ. అప్పట్లో ప్రజారాజ్యం విధానాలు నచ్చి ఆ పార్టీలో చేరారు. సిద్ధాంతపరంగా మాట్లాడతారని ఆమెపైమంచి అభిప్రాయం ఉంది. వ్యక్తిగత కామెంట్లకు దూరంగా ఉంటారు. అందుకే అప్పట్లో ప్రజారాజ్యం పార్టీ అధికార ప్రతినిధిగా నియమితులయ్యారు వాసిరెడ్డి పద్మ. 2009 ఎన్నికల్లో పిఆర్పి ఓడిపోయిన తర్వాత కాంగ్రెస్ లో విలీనం చేశారు చిరంజీవి. అప్పటివరకు అదే పార్టీలో కొనసాగారు పద్మ. కానీ జగన్ వైసీపీని ఏర్పాటు చేయడంతో ఆ పార్టీలో చేరారు. ఆ పార్టీలో సైతం అధికార ప్రతినిధిగా మారారు. 2019 ఎన్నికల్లో వైసిపి విజయం సాధించటంతో వాసిరెడ్డి పద్మకు ప్రత్యేక గుర్తింపు లభించింది. ఏకంగా క్యాబినెట్ హోదా తో సమానమైన మహిళా కమిషన్ చైర్ పర్సన్ పదవిని సొంతం చేసుకున్నారు ఆమె. అయితే చట్టసభల్లో అడుగు పెట్టాలన్నది ఆమె ధ్యేయం. అందుకే ఆమె ఎన్నికల్లో అసెంబ్లీ సీటును ఆశించారు. కానీ జగన్ అవకాశం ఇవ్వలేదు. ఎన్నికల తర్వాత పార్టీ ఇన్చార్జిగా తనను కాదని వేరే నేతను నియమించారు. దీంతో వైసీపీలో ఉంటేతనకు భవిష్యత్తు ఉండదని ఒక నిర్ధారణకు వచ్చారు. అందుకే ఆ పార్టీని వీడారు. జనసేనలో చేరతారని ప్రచారం సాగుతోంది.

**మంచి వాగ్ధాటి కలిగిన నేత**

అయితే వాసిరెడ్డి పద్మ రాజకీయాల్లో ఉండాలే కానీ ఆమె.. క్రియాశీలకంగా ఉండేందుకు అవసరమైన వనరులను సంపాదించుకున్నారు. సుదీర్ఘకాలం రాజకీయ పార్టీలకు అధికార ప్రతినిధిగా వ్యవహరించారు. మౌత్ పీస్ గా మారారు. తప్పకుండా ఆమెను మీడియా ఛానల్లు కచ్చితంగా వినియోగించుకుంటాయి. వైసీపీకి రాజీనామా చేశారు కాబట్టి ఒక సెక్షన్ ఆఫ్ మీడియా ఆమెను కచ్చితంగా వినియోగించుకుంటుంది. ప్రతి అంశంపై ఆమెకు అవగాహన ఉంది. ఆపై వైసీపీ రాజకీయాలను దగ్గర నుంచి చూశారు. అందుకే ఆమె సేవలను టిడిపి అనుకూల మీడియా వినియోగించుకుంటుందని.. తద్వారా ఆమెకు రాజకీయ అవకాశాలు కలిసి వచ్చే ఛాన్స్ కూడా కనిపిస్తోంది.

**రఘురామకృష్ణం రాజు అసంతృప్తి వాయిస్**

2019 ఎన్నికల్లో వైసీపీ నుంచి ఎంపీగా గెలిచారు రఘురామకృష్ణం రాజు. నరసరావుపేట పార్లమెంట్ స్థానం నుంచి గెలిచారు. గెలిచిన కొన్ని నెలలకే పార్టీ అధినాయకత్వాన్ని విభేదించారు. అయితే సామాజిక అంశాలపై అవగాహన ఉండడంతో టిడిపి అనుకూల మీడియాకు ఆయన వనరుగా మారిపోయారు. నాలుగేళ్లపాటు ఒక సెక్షన్ ఆఫ్ మీడియా వేదికగా ఆయన తన గళం విప్పారు. ఇప్పుడు వాసిరెడ్డి పద్మ కూడా అదే మాదిరిగా వ్యవహరించనున్నారు. కచ్చితంగా ఆమె మీడియా ఛానల్లో విశ్లేషకురాలు అవుతారని.. ఒక సెక్షన్ ఆఫ్ మీడియాలో ఆమె హైలెట్ అవుతారని ప్రచారం సాగుతోంది. అయితే వైసీపీకి రాజీనామా చేయడంతో ఆయన సేవలను టిడిపి అనుకూల మీడియా వినియోగించుకోనుందని ప్రచారం సాగుతోంది. మరి ఏం జరుగుతుందో చూడాలి.

# నవంబర్‌లో మెగా డీఎస్సీ..!



అమరావతి : నవంబర్ మొదటి వారంతో మెగా డీఎస్సీ నోటిఫికేషన్‌ను జారీ చేసేందుకు పాఠశాల విద్యాశాఖ కసరత్తు ప్రారంభించినట్లు తెలుస్తోంది. నోటిఫికేషన్ ఇచ్చిన వెంటనే ఎటువంటి న్యాయ వివాదాలకు తావు లేకుండా విద్యాశాఖ జాగ్రత్తలు తీసుకుంటోంది. మూడు, నాలుగు నెలల్లో భర్తీ ప్రక్రియ పూర్తి చేసి, ఆ వెంటనే ఎంపికైన వారికి శిక్షణ ప్రారంభించాలని భావిస్తోంది. 16,347 పోస్టులతో ఈ నోటిఫికేషన్‌ను జారీ చేస్తారు. ఇటీవల జరిగిన 'టెట్' పరీక్షల ఫలితాలు నవంబరు 2న విడుదలవనున్నాయి. విభాగాల వారీగా చూస్తూ.. సెకండరీ గ్రేడ్ టీచర్లు (ఎస్జీటీ) పోస్టులు 6,371, స్కూల్ అసిస్టెంట్లు (ఎస్ఏ) పోస్టులు 7725, ట్రైన్డ్ గ్రాడ్యుయేట్ టీచర్ (టీజీటీ) పోస్టులు 1781, పోస్టు గ్రాడ్యుయేట్ టీచర్ (పీజీటీ) పోస్టులు 286, ప్రిన్సిపల్ పోస్టులు 52, వ్యాయామ ఉపాధ్యాయ పోస్టులు (పీఈటీ) 132 వరకు ఉన్నాయి.

**పోస్టుల వివరాలు ఇవీ**

ఈ మెగా డీఎస్సీలో సెకండరీ గ్రేడ్ టీచర్లు (ఎస్జీటీ) 6,371, స్కూల్ అసిస్టెంట్లు (ఎస్ఏ)- 7,725, భర్తీ చేయనున్నట్లు ప్రభుత్వం తెలిపింది. వీటితో పాటు ట్రైన్డ్ గ్రాడ్యుయేట్ టీచర్స్(టీజీటీ)-1,781, పోస్టు గ్రాడ్యుయేట్ టీచర్స్(పీజీటీ)-286, వ్యాయామ ఉపాధ్యాయ(పీఈటీ)-132, ప్రిన్సిపాళ్లు 52 పోస్టుల భర్తీ చేయనుంది.

**'టెట్ ప్రిలిమినరీ కీలు అందుబాటులోకి**

ఏపీ టెట్ జులై-2024 పరీక్షలకు సంబంధించిన రెస్పాన్స్ షీట్లు, ప్రాథమిక ఆన్సర్ కీలు అన్నింటినీ విద్యాశాక విడుదల చేసింది. ఈ మేరకు అక్టోబర్ 3 నుంచి 21వ తేదీ వరకు నిర్వహించిన అన్ని పరీక్షల ప్రశ్నపత్రాలు, ప్రిలిమినరీ 'కీ'లను సెషన్ల వారీగా పాఠశాల విద్యాశాఖ అందుబాటులోకి తీసుకువచ్చింది. పేపర్ 2ఎ సోషల్ స్టడీస్ పరీక్ష ఆన్సర్ 'కీ'పై అభ్యంతరాలను అక్టోబర్ 25లోపు దాఖలు ఆన్‌లైన్‌లో దాఖలు తెలియచేయాలని సూచించింది. కాగా టెట్ జులై సెషన్ పరీక్షలకు రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 4,27,300 మంది దరఖాస్తు చేసుకోగా.. వారిలో 3,68,661 మంది అంటే 86.28 శాతం మంది హాజరయ్యారు. మొత్తం 17 రోజుల పాటు రోజుకు రెండు విడతలుగా ఈ పరీక్షలు జరిగాయి. టెట్ తుది ఆన్సర్ 'కీ' అక్టోబర్ 27న విడుదల కానుంది. ఇక టెట్ ఫలితాలు నవంబర్ 2న ప్రకటిస్తారు.

# చిరుత మృతి కేసులో పురోగతి.. పోస్టుమార్టం రిపోర్ట్‌లో కీలక విషయాలు..



అమరావతి : చిత్తూరు జిల్లా యాదమరి మండలం తాళ్లమడుగు అటవీ ప్రాంతంలో చిరుత మృతి కేసులో కీలక పురోగతి సాధించారు పోలీసులు.. ఈ కేసులో ఐదుగురు అనుమానితులను అదుపులోకి తీసుకున్నారు. ఇక, వారి నుంచి చిరుత అవశేషాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనపై మీడియాకు పూర్తి వివరాలు వెల్లడించారు డీఎఫ్‌వో భరణి.. తాళ్లమడుగు గ్రామం వెతలచేను అటవీ ప్రాంతంలో అదే గ్రామానికి చెందిన కొందరు వేటగాళ్లు వన్యప్రాణులను చంపడానికి పొలం వద్ద విద్యుత్ తీగలను అమర్చినట్లు గుర్తించామని వెల్లడించారు.. అయితే, అడవి జంతువులను వేటాడడానికి వేసిన అక్రమ విద్యుత్ వైర్ల ఉచ్చులో పడి చిరుత దెబ్బతిని అచేతన స్థితిలోకి వెళ్లిపోయిందని.. ఆ తర్వాత పులిని హింసించి చంపినట్లు పోస్టుమార్టం రిపోర్టులో వెల్లడి అయ్యిందన్నారు.. చిరుతను చంపిన కేసులో బంగారుపాళ్యం వెలుతురుచేనుకు చెందిని ఇద్దరు సహా ఐదుగురు అనుమానితులను అటవీశాఖ అధికారులు అరెస్ట్ చేశాం.. వారి వద్ద నుంచి చిరుత పులి కాళ్లు, గోళ్లు, దంతాలను స్వాధీనం చేసుకున్నామన్నారు డీఎఫ్‌వో భరణి.. అయితే, ఈ కేసులో విచారణ పూర్తి అయిన తర్వాత మొత్తం వివరాలను వెల్లడిస్తామని తెలిపారు.. ఎవరైనా వన్యప్రాణులను చంపడానికి ప్రయత్నిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు డీఎఫ్‌వో..

# 75 ఏళ్ల కిందట 10 గ్రాముల బంగారం ధర తెలిస్తే.. మీరు అర్జంట్‌గా టైమ్ మెషీన్ కావాలంటారు



అమరావతి : నీ ఇల్లు బంగారం ..కానే కానంటోంది గోల్డ్. పసిడి మిడిసి మిడిసి పడుతోంది..కాదు కాదు ఎగబాకుతోంది. బంగారమా మజాకానా ప్రపంచంలో దేనికీ ఇంత మిడిసిపాటుండదేమో%ొ%దాని అన్‌స్టాపబుల్ స్పీడ్‌కు మధ్యతరగతికి చుక్కలు కనిపిస్తున్నాయి..దాని రేంజ్ ఏలెవల్లో పెరుగుతోందంటే ఈ క్యాలెండర్ ఇయర్‌లోనే అంటే 2024లోనే ఏకంగ 31శాతం పెరిగింది. ఊహించామా.. ఈరేంజ్ హైను. అదే 2005నుంచి 2024వరకు చూస్తే..దాని పెరుగుదల శాతం ఎంతో తెలుసా%ొ%గుండె దిటవు చేసుకుని వినండి..జారిపోగలదు. ముఖ్యంగా అమ్మలు అక్కలు చెల్లెల్లు కేవలం ఈ20ఏళ్లలో బంగారం ధర ఎంతపెరిగిందంటే.. 455శాతం. పర్ సపోజ్ 2005లో మీరు కానీ ఓ పదివేలు పెట్టి బంగారం కొనుంటే..అదిప్పుడు ఎంతయ్యేదో మీకు తెలుస్తోందా అట్లుంటది బంగారంతోని. అందుకే పెద్దలనేది లక్ష రూపాయలున్నా జరగని మేలు .కాసు బంగారంతో అవుద్దట. ఇప్పుడు మన బంగారం రేటు పది గ్రాములొచ్చి..24క్యారెట్స్ 80వేల మార్కు దాటింది. చరిత్రలో తొలిసారి హై రేంజ్ కు వెళ్లింది. 75 ఏళ్ల కిందట 10 గ్రాములు రూ.99 మాత్రమే. ఐదేళ్ల తర్వాత అంటే 1955లో ఇంకా రూ.20 తగ్గి రూ.79కి చేరింది. ఆహా టైమ్ మిషన్ కాని ఉంటే టక్కున 1955 జమానాకు వెళ్లి ఖజానా నిండుగా బంగారు తెచ్చుకోవాలనుందిలే. అందాకా ఎందుకు 2015 అంటే 9ఏళ్ల కిందట తులం బంగారం కేవలం 26వేల343 రూపాయలు మాత్రమే కానీ ఇప్పుడు దాని ధర 80వేలు%ొ%అంటే 9ఏళ్లకు ఏకంగా 55వేలు పెరిగింది. పెరుగుట విరుగట కొరకే అంటారు పెద్దలు.. కానీ ఇదేంటో.. బంగారం, వెండి ధరలు పెరుగడం తప్ప తగ్గడంలేదు. వీటి అన్‌స్టాపబుల్ దెబ్బకు మధ్యతరగతి కాసు కొనాలన్నా కళ్లు తేలేసే పరిస్థితికొచ్చింది. ఎందుకొచ్చిందంటే ఏం చెబుతాం. డిమాండ్ ఏమో కొండంత ఉండే సప్లై చూస్తే గోరంత కూడా లేకపోయే. డిమాండ్ అండ్ సప్లై మధ్య అంతరం సమాంతరంగా ఉంటే రేటు కంట్రోల్‌లో ఉంటది అదే పెరిగితే బంగారాన్ని ఆపడం ఎవ్వరి తరం కాదు అసలే గోల్డ్..భారతీయుల నరనరానా బాగా ఇంకిపోయిన సింగారం. మతంతోనూ, సంప్రదాయంతోనూ, మన ఆచార వ్యవహారాలతోనూ లింకయిన వన్ అండ్ ఓన్లీ ఐటమ్. బంగారమే. ఇంట్లో బిడ్డ పుట్టాడంటే కాసు బంగారం అక్షయతృతీయ వచ్చిదంటే బంగారం.. బర్త్‌డే వచ్చిందంటే బంగారం.. మ్యారేజ్ అయిందంటే బంగారం..చుట్టాలు పక్కాలింటికెళ్తే బంగారం. ఆడపిల్ల పుట్టిందంటే పెళ్లయ్యేదాకా కాసో అరకాసో..వీలు చిక్కినప్పుడల్లా బంగారం కొని పోగేసుకుని పెళ్లినాటికి బిడ్డకు పెట్టి పంపడం మన మధ్యతరగతి కుటుంబీకుల అలవాటు..అందుకే బంగారానికి అంత డిమాండు. ఒక్కసారి 1992నుంచి ఇప్పటిదాకా అంటే ఈ 32ఏళ్లలో బంగారం ఎలా పెరిగిందో తెలుసుకుందాం. 1992లో దాని రేటు మహాఅంటే 5వేలు కూడా దాటలేదు. అలా పెరుగుతూ పెరుగుతూ 2024కు ఏకంగా 80వేలకు చేరింది. 1960లో బంగారం ధర 111రూపా యలుండేది. తర్వాత ఐదేళ్లకు అంటే 1965లో ఏకంగా రూ.39 తగ్గి 20 ఏళ్లలో కనిష్టంగా రూ.72కు చేరింది. ఆ తర్వాత ఏటికేడు ధరలు పెరుగుతూ వచ్చాయి. 2008లో తొలిసారిగా పది గ్రాముల బంగారం రూ.10వేల మార్క్ దాటింది. అప్పట్లో దీనిపై పెద్ద చర్చే నడిచింది. అయితే.. రెండేళ్లలోనే అంటే 2010లో ఏకంగా రూ.8 వేలకు పైగా పెరిగి రూ.18వేల మార్క్‌ను దాటింది. 2015లో రూ.26,343 ఉండేది. ఇప్పుడు 80వేలకు చేరింది%ొ%అంటే క్యాష్ వర్సెస్ గోల్డ్ పోరాటంలో క్యాష్ ఓడిపోతోంది కానీ..బంగారం ఎప్పుడూ ఓడినట్లు చరిత్రలోలేదు. అసలే ఆశ్వీయుజ మాసం కావడంతో ఓవైపు ఫెస్టివల్స్..మరోవైపు మ్యారేజెస్%ొ%దీంతో బంగారం కొండ కాదు..ఎవరెస్ట్ ఎక్కి కూర్చుంది. దీంతో సామాన్య, మధ్య తరగతి కుటుంబాలు బంగారు ధరలు చూసి బెంబేలెత్తిపోతున్నారు. బంగారం కొనుగోలు చేసే దేశాల్లో ప్రపంచంలోనే మన దేశం రెండో స్థానంలో ఉంది. పదేళ్లుగా బంగారం ధరలు వేగంగా పెరుగుతూ వస్తున్నాయి. మూణ్ణెళ్ల కిందట జూలైలో 10 గ్రాముల స్వచ్ఛమైన బంగారం ధర రూ.75వేల వరకూ ట్రేడ్ అయింది. అదే 22 క్యారెట్లు రూ.68,800 చేరింది. అయితే, కేంద్ర ప్రభుత్వం బంగారంపై దిగుమతి సుంకం తగ్గిస్తూ నిర్ణయం తీసుకోవడంతో ఒక్కసారిగా 10 గ్రాములపై రూ.6 వేల వరకూ తగ్గింది. బంగారం, వెండి, ప్లాటినంతో పాటు విలువైన లోహాలపై 10 శాతం బీసీడీ అంటే బేసిక్ కస్టమ్ డ్యూటీ ఉండేది. దీనికి అదనంగా ఏఐడీసీ అగ్రికల్చర్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ సెస్ 5 శాతం ఉండేది. కేంద్రం బీసీడీని 5 శాతం, ఏఐడీసీని 4 శాతం తగ్గించింది. కస్టమ్స్ సుంకం ఆరు శాతానికే పరిమితం చేసింది. దీంతో మొత్తంగా జీఎస్టీతో కలిపి బంగారు, వెండిపై 18 శాతం ఉన్న సుంకం 9 శాతానికి తగ్గింది. ఫలితంగా.. బంగారు, వెండి ధరలు జూలైలో తగ్గుముఖం పట్టాయి. అంటే.. 22 క్యారెట్ల బంగారం రూ.63 వేలకు.. 24 క్యారెట్ల గోల్డ్ రూ.70వేలకు తగ్గింది. కేంద్రం దిగుమతి సుంకం తగ్గించడంవల్లే ధరలు తగ్గుముఖం పట్టాయని, మరింతగా తగ్గే అవకాశం ఉందని బంగారం కొనేందుకు ఇదే అనువైన సమయమని అప్పట్లో అంతా భావించారు. ఇంకొందరు మరికొంత తగ్గుతాయని వేచిచూశారు. కానీ బుధవారం ఏకంగా 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం రూ.80,070కి చేరింది. 22 క్యారెట్ల గోల్డ్ రేటు రూ.73,400కు పెరిగింది. కేంద్రం స్మగ్లింగ్‌ను నివారించేందుకు తగ్గించిన సుంకం మార్కెట్‌పై పెద్దగా ప్రభావం చూపలేదని వ్యాపార వర్గాలు అంటున్నాయి. పదేళ్ల కిందట బంగారం కంటే విలువైన లోహం ఏముండేది..ప్లాటినం. బాగా డబ్బున్న కోటీశ్వరులు బంగారం కంటే ప్లాటినం ఆభరణాలు కొనుగోలు చేసేవారు. చూసేందుకు వెండిలానే కనిపించినా దాని వాల్యూ హైరెంజ్‌వాళ్లకే అనుద్ది. అప్పట్లో బంగారం కంటే ప్లాటినం ధర ఎక్కువగా ఉండటంతో ఏదైనా శుభకార్యానికి ప్లాటినం నగలతో వచ్చే స్త్రీలను ప్రత్యేకంగా చూసేవారు. అయితే, ఇప్పుడు ప్లాటినంను దాటి బంగారం ధర రెట్టింపు అయింది. ఇప్పుడు ప్లాటినం ధర ఎంతో తెలుసా 10గ్రాములు 27వేల 700 తిప్పికొడితే 30వేలు కూడా దాటలేదు. బంగారంతో పోల్చితే..ఇప్పుడు ప్లాటిన ధరం సగానికి సగం. దీనికి కారణం ప్రపంచవ్యాప్తంగా ప్లాటినంతో పోలిస్తే బంగారం కొనుగోళ్లు అధికం. ఫారెక్స్ మార్కెట్‌లో కూడా ప్లాటినం కంటే బంగారంపైనే పెట్టుబడులు అధికం. అందుకే గోల్డ్ ధర రోజురోజుకూ పెరుగుతూనే ఉంది. దీంతో సామాన్యులు కొనే పరిస్థితి లేదు. ఇలా ధరలు పెరిగిపోతూ ఉంటే ఆచితూచి కొనాల్సి వస్తోంది. బంగారం ధర రూ.80వేలు దాటింది. మేకింగ్ చార్జీలు, జీఎస్టీ అంతా కలిపి రూ. లక్ష అవుతోంది. 10 గ్రాముల బంగారాన్ని దాదాపు రూ.లక్ష పెట్టి కొనడమంటే చాలా కష్టం. చైన్ హుక్ పోతే చేయించడానికి రూ.10 వేలు అవుతోంది. ప్రస్తుతం పెళ్లిళ్ల సీజన్ నడుస్తోంది. పెళ్లిళ్లు ఉన్న వారికి పెరిగిన గోల్డ్ ధరలు అదనపు భారమే.

# ఉచిత గ్యాస్ అమలు వారికే - ఎలా పొందాలంటే.!



అమరావతి : ఏపీ ప్రభుత్వం ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకం అమలు విధి విధానాలు ప్రకటించింది. పథకం అర్హత పైన స్పష్టత ఇచ్చింది. ఈ స్కీం అమలు షెడ్యూల్ ను వెల్లడించింది.సూపర్ సిక్స్ లో భాగంగా దీపావళి నుంచి ఉచిత గ్యాస్ పథకం అమలుకు ప్రభుత్వం ముహూర్తంగా ఫిక్స్ చేసింది. దీనికి సంబంధించి ఈ నెల 29వ తేదీ నుంచి బుక్సింగ్స్ ప్రారంభించాలని నిర్ణయించారు. ఈ నెల 31 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా ఈ పథకం అమలు కానుంది.

**మార్గదర్శకాలు :** ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకం అమలు పైన మంత్రి నాదెండ్ల మనోహర్ కీలక ప్రకటన చేసారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు ఏడాదికి మహిళలకు మూడు ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకం అమలు చేయనున్నారు. ఇప్పటికే ఆయిల్ కంపెనీలతో ఒప్పందం చేసుకున్నట్లు మంత్రి వెల్లడించారు. రాష్ట్రంలో ఈ పథకం అబర్ 31 డెలివరీ రోజుగా పెట్టుకొని మొదటి సిలెండర్ మార్చి 31 వరకూ ఎప్పుడైనా పొందవచ్చని చెప్పారు. ఈ పథకం అమలు కావాలంటే ఎల్పీజీ కనెక్షన్ తో పాటుగా తెల్ల రేషన్ కార్డు ఉండాలని అలాగే ఆధార్ కార్డు తప్పనిసరి అని మంత్రి మనోహర్ స్పష్టం చేసారు.

**48 గంటల్లో జమ :** ఉచిత గ్యాస్ కోసం ఈ నెల 29వ తేదీన ఉదయం 10 గంటల నుంచి బుకింగ్స్ ప్రారంభమవు యని చెప్పారు. బుకింగ్ కన్ఫం కాగానే ఉచిత గ్యాస్ సిలెండర్ కోసం ఒకటి బుక్ అయ్యిందని ఎస్ఎమ్ఎస్ వెళుతందన్నారు. మూడు ఆయిల్ కంపెనీలతో జరిగిన చర్చను బట్టి 24 నుంచి 48 గంటల్లోపు డెలివరీలు పూర్తవుతాయన్నారు. గ్యాస్ సిలెండర్ అందించిన క్షణం నుంచి 48 గంటల్లోపు వారి ఖాతాల్లోకి అమౌంట్ జమ అవుతుందన్నారు. రూ. 894.92 కోట్లు ఆయిల్ కంపెనీలకు 29న అందిస్తామన్నారు. కేంద్రం ఎలా డీబీటీ ద్వారా ఇస్తుందో అలాగే తాము కూడా డీబీటీ ద్వారా పంపిణీ చేయాలని కోరారన్నారు.

**అమలు షెడ్యూల్ :** వచ్చే సిలెండర్ నాటికి నేరుగా రాష్ట్ర ప్రభుత్వం నుంచే ఈ నిధులు అందిస్తామని వెల్లడించారు. ప్రాథమిక అంచనాల ప్రకారం రూ.2674 కోట్లు రాష్ట్ర ప్రభుత్వానికి ఈ పథకం ద్వారా ఖర్చు అవుతుందని తెలిపారు. ఎవ్వరికైనా పథకం అందకపోతే 1967 టోల్ ఫ్రీ నెంబర్‌కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయ వచ్చని మనోహర్ పేర్కొన్నారు. అక్టోబర్ 31 నుంచి మార్చి 31 లోపు గ్యాస్ సిలెండర్ పొందవచ్చన్నారు. రెండవ విడత సిలెండర్ కోసం ఏప్రిల్ 1 నుంచి జులై 30 వరకూ, మూడవ విడత సిలెండర్ ఆగస్టు 1 నుంచి నవంబర్ 31, అదే విధంగా నాల్గవ విడత సిలెండర్ డిసెంబర్ 1 నుంచి మార్చి 31 వరకూ పొందవచ్చని మంత్రి స్పష్టం చేసారు.

# విజయవాడ నుంచి హైదరాబాద్ గంటన్నరే: చంద్రబాబు



అమరావతి : ఆంధ్రప్రదేశ్ నూతన రాజధాని అమరావతికి కేంద్ర ప్రభుత్వం కొత్త రైల్వే లైన్ ప్రకటించింది. 56 కిలోమీటర్లు ఉండే ఈ లైను నిర్మాణం త్వరలోనే ప్రారంభం కాబోతోంది.నాలుగు సంవత్సరాల్లో పూర్తిచేస్తామని కేంద్రం చెబుతుండగా, మూడు సంవత్సరాల్లో పూర్తయ్యేలా చూడాలంటూ ముఖ్యమంత్రి చంద్రబా బు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ రైల్వేశాఖ మంత్రి అశ్వనీ వైష్ణవ్ ను రిక్వెస్ట్ చేశారు. సాధ్యమైనంత వేగంగా పూర్తిచేస్తామని ఆయన హామీ ఇచ్చారు. కృష్ణా జిల్లాలోని ఎర్రుపాలెం నుంచి ప్రారం భమయ్యే ఈ లైను గుంటూరు జిల్లాలోని నంబూరు దగ్గర కలు స్తుంది. మధ్యలో అతి పెద్ద రైల్వే స్టేషన్ గా అమరావతి రైల్వే స్టేషన్ ఉంటుంది. ఈ మార్గంలో కొత్తగా తొమ్మిది రైల్వేస్టేషన్లు నిర్మిస్తారు.

**అన్ని ప్రధాన నగరాలకు రైళ్లు**

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ విధ్వంసానికి చిరునామాగా ఉన్న ఏపీని అభివృద్ధి పథంవైపు నడిపిస్తున్నట్లు పేర్కొన్నారు. రానున్న రోజుల్లో అమరావతి రైల్వే లైనును మరింత విస్తరించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. అమరావతికి హైదరాబాద్, చెన్నై, బెంగళూరు, నాగపూర్, కోల్ కతా నుంచి రైళ్లు వస్తుంటే అన్నిరకాలుగా అభివృద్ధి జరుగుతుందనే అభిప్రాయాన్ని ఆయన వ్యక్తం చేశారు. రైల్వే లైను పూర్తయిన తర్వాత అమరావతి నుంచి హైదరాబాద్ కు, అమరావతి నుంచి చెన్నైకి, అమరావతి నుంచి విశాఖపట్నంకు, అమరావతి నుంచి బెంగళూరుకు వందేభారత్ రైళ్లు అందుబాటులోకి రానున్నట్లు చెప్పారు.

**వందేభారత్ తర్వాత బుల్లెట్ రైలు**

గంటకు 160 కిలోమీటర్ల వేగంతో ప్రయాణించేలా ట్రాక్ నిర్మాణం జరపనున్నారు. వందేభారత్ తర్వాత బుల్లెట్ రైలు కూడా అందుబాటులోకి రాబోతున్నట్లు చంద్రబాబు చెప్పారు. ప్రస్తుతం అహ్మదాబాద్-ముంబయి మధ్య నిర్మిస్తున్న బుల్లెట్ రైలు ప్రాజెక్టు పూర్తికావొచ్చిందని, వచ్చే ఏడాది ఇది పట్టాలెక్కే అవకాశం ఉందన్నారు. దక్షిణాదిలో నిర్మించే బుల్లెట్ రైలు ప్రాజెక్టు అమరావతి నుంచి బెంగళూరు, చెన్నై, హైదరాబాద్ నగరాలను అనుసంధానం చేసేలా నిర్మించాలని ప్రధానమంత్రిని కోరగా, ఆయన అందుకు అంగీకరించినట్లు తెలిపారు. ఈ ప్రాజెక్టు పూర్తయితే అమరావతి నుంచి చెన్నై, బెంగళూరు, హైదరాబాద్ గంటన్నరలోనే చేరుకోవచ్చన్నారు. దక్షిణ భారతదేశంలో అమరావతి రాకుండా ఏ రైలు ప్రయాణం కొనసాగించలేని విధంగా లాజిస్టిక్స్ హబ్ గా తయారుచేయబోతున్నట్లు తెలిపారు.

# సోలార్ ప్యానెల్ కు కాలం చెల్లినట్లేనా.. భవిష్యత్ అంతా ఫోటో వోల్టాయిక్స్ దేనా? అసలేంటి వ్యవస్థ?



అమరావతి : కొత్త ఒక వింత.. పాత ఒక రోత అంటారు.. ఏదైనా వినూత్నమైన ఆవిష్కరణ.. మన ప్రపంచ గమనాన్నే మార్చివేస్తుంది.. విద్యుత్ శక్తి అలానే పుట్టింది.దాని ద్వారానే ప్రపంచం నడుస్తుంది. అదో గొప్ప ఆవిష్కరణగా ఈ భూమిపై ఆవిష్కృతమైంది. కరెంట్ ను మించి గొప్ప ఆవిష్కరణే లేదు. కానీ ఈ కరెంట్ ఉత్పత్తికి కాలుష్యం అధికమవుతుంది. దాన్ని తగ్గించే గొప్ప సాంకేతికతకు తాజాగా పురుడు పోశారు. అదో గొప్ప సంస్కరణగా మారడం ఖాయంగా కనిపిస్తోంది. అదే 'ఫోటో వోల్టాయిక్స్ '.. అసలేంటి టెక్నాలజీ.. సోలార్ ప్యానెల్ లను మించి ఇది ఎలా విద్యుత్ ఉత్పత్తి చేస్తుంది.? అసలు దీని కథ ఏంటనేదానిపై స్పెషల్ స్టోరీ ప్రస్తుత కాలంలో విద్యుత్ వినియోగం బాగా పెరిగింది. ఇది వివిధ మార్గాల్లో ఉత్పత్తి చేయబడుతుంది. నీరు, బొగ్గు, వాయు వ్యవస్థల్లో విద్యుత్ ఉత్పత్తి జరుగుతున్న సంగతి తెలిసిందే. వాటి ద్వారా వచ్చే కరెంట్ కు మనమే బిల్లులు చెల్లించాలి. అలాగే కరెంట్ బిల్లులు కూడా బాగా పెరిగాయి. వాటిని నివారించేందుకు సౌర వ్యవస్థ మంచి ఎంపిక. అలాగే, ఈ రోజుల్లో సోలార్ సిస్టమ్ వాడకం చాలా పెరిగింది. దీని ద్వారా కరెంట్ బిల్లుల నుంచి ఉపశమనం పొందవచ్చు. అయితే త్వరలో సోలార్ ప్యానెల్లకు కూడా కాలం చెల్లనున్నట్లు తెలుస్తోంది. త్వరలో ఫోటో వోల్టాయిక్ స్ప్రే మార్కెట్లోకి రానుంది. దీనిని మన ఇంటి గోడలకు స్ప్రే చేస్తే చాలు గోడల నుంచి కూడా విద్యుత్ పొందవచ్చు. రాబోయే కాలం మొత్తం ఇదే ఉంటుందని నిపుణులు భావిస్తున్నారు. ఫోటో వోల్టాయిక్ స్ప్రే గురించి వివరంగా తెలుసుకుందాం.ఫోటోవోల్టాయిక్ సిలికాన్‌తో కూడిన సౌర ఘటాలపై ఆధారపడి ఉంటాయి. సిలికాన్‌ను సిలికాన్ నైట్రేట్‌తో తయారు చేసిన సన్నని యాంటీ రిఫ్లెక్టివ్ పూతతో తయారు చేస్తారు. ఇది సూర్యరశ్మిని సేకరించి శక్తిని ఉత్పత్తి చేస్తుంది. ఈ టెక్నాలజీని నిర్మించడానికి, ఇన్‌స్టాల్ చేయడానికి కాస్త ఎక్కువే ఖర్చు అవుతుంది. ఎందుకంటే సూర్యరశ్మిని సేకరించేందుకు హైడ్రోజన్ ప్లాస్మాను ఉపయోగించాల్సి ఉంటుంది. సన్నని-ఫిల్మ్ ఫోటోవోల్టాయిక్ లను తయారు చేసే ప్రక్రియ చాలా క్లిష్టంగా ఉంటుంది. అందుకే ఖర్చు ఎక్కువగా ఉంటుంది. మేఘావృతమైన రోజు కూడా స్ప్రే-ఆన్ సోలార్ సెల్స్ సోలార్ టెక్నాలజీ సూర్యకిరణాలను విద్యుత్ శక్తిగా మార్చగలదు. ప్రస్తుతం ఈ సాంకేతికత అభివృద్ధి దశలో ఉంది. త్వరలోనే అందుబాటులోకి వస్తుందని చెబుతున్నారు.

**స్ప్రేడ్ సోలార్ సెల్స్ ఎలా పని చేస్తాయి?**

స్ప్రే-ఆన్ సోలార్ సెల్స్ నానోటెక్నాలజీని ఉపయోగిస్తాయి. ఈ కణాలు క్వాంటం డాట్‌ల ద్వారా తయారయ్యాయి. ఇది క్వాంటం మెకానిక్స్ నియమాలను ఉపయోగించి తయారు చేసిన నానోక్రిస్టల్స్. అవి అత్యంత సమర్ధవంతమైన సౌర ఘటాలు, లేజర్‌లు, ట్రాన్సిస్టర్‌లు మొదలైన వాటికి అలాగే వేగంగా అభివృద్ధి చెందుతున్న పరిశోధనా రంగానికి ప్రధాన కేంద్రాలుగా మారాయి. పరిశోధకులు ప్రత్యేకంగా రూపొందించిన ఈ క్వాంటం డాట్‌లను పాలిమర్‌తో కలిపి ఇతర పదార్థాలపై స్ప్రే చేస్తారు. గతంలో స్ప్రే-ఆన్ సోలార్ సెల్స్‌ను ఫ్లాట్ వస్తువులపై మాత్రమే స్ప్రే చేయవచ్చని పరిశోధకులు అనుకున్నారు. కానీ ఇప్పుడు ఇప్పుడు వంకర వస్తువులపై కూడా స్ప్రే చేసే మార్గాలను కనుగొంటున్నారు. దీంతో పోర్టబుల్ ఎనర్జీని పొందే అవకాశం లభించింది. స్ప్రే-ఆన్ సోలార్ సెల్స్‌తో పూసిన టీ-షర్టును స్మార్ట్‌ఫోన్ రీఛార్జీ చేసుకునేందుకు.. కారు ఉపరితలం పై స్ప్రే చేయడం ద్వారా కారు బ్యాటరీని ఛార్జ్ చేయవచ్చు.

**ఇతర దేశాలకు ఎగుమతి**

సౌర ఘటాల తయారీదారులు అమెరికాలో వినియోగించే శక్తిలో 15 శాతం ఫోటోవోల్టాయిక్ సాంకేతికత నుండి వస్తుందని అంచనా వేస్తున్నారు. 2030 నాటికి యునైటెడ్ స్టేట్స్ నేషనల్ సెంటర్ ఫర్ ఫోటోవోల్టాయిక్స్ సౌరశక్తిని వినియోగించి దేశంలోని 10 శాతం విద్యుత్తును అత్యధికంగా ఉత్పత్తి చేసే సమయాల్లో ఇతర దేశాలకు ఎగుమతి చేయాలనుకుంటుంది. దీనిని సోలార్ పెయింట్ అని కూడా పిలుస్తారు. ఇది సాధారణ పెయింట్ లాగా పనిచేసే పెయింట్, కానీ విద్యుత్తును ఉత్పత్తి చేసే సామర్థ్యాన్ని కలిగి ఉంటుంది. పైకప్పు మాత్రమే కాకుండా మొత్తం భవనాన్ని సౌర శక్తిని ఉత్పత్తి చేసే ఉపరితలంగా మార్చగల సామర్థ్యం? దీనికి ఉంది.గోడకు పెయింటింగ్‌ని పోలి ఉండే సౌలభ్యం కారణంగా పునరుత్పాదక శక్తిలో ఇది అత్యంత ఆశాజనకమైన అభివృద్ధిలో ఒకటిగా భావిస్తున్నారు. ఉపరితల వైశాల్యాన్ని సౌర విద్యుత్ జనరేటర్‌గా మార్చగల సామర్థ్యం దీని గొప్ప ప్రయోజనాల్లో ఒకటి. అందువల్ల ఇంటి పైకప్పులు, గోడలు, తలుపులు, కిటికీలు వంటి శక్తిని ఉత్పత్తి చేసే నిర్మాణాలుగా ఉపయోగించుకోవచ్చు.

# చంద్రబాబు వ్యాఖ్యలపై దేశవ్యాప్త చర్చ జరగాలి..: రేవంత్ షాకింగ్



అమరావతి : దేశ జనాభా ఇబ్బడి ముబ్బడిగా పెరగాల్సిన అవసరం ఉందని, దీనికోసం ఇద్దరి కంటే ఎక్కువ మంది పిల్లలను కనాలంటూ ముఖ్యమంత్రి చంద్రబాబు చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశం అయ్యాయి.దీనిపై మిశ్రమ స్పందన వస్తోంది. కొందరు సానుకూలంగా, మరికొందరు ప్రతికూలంగా తమ అభిప్రాయాలను తెలియజేస్తోన్నారు.ఎక్కువ మంది పిల్లలను కనేలా కొత్త చట్టాన్ని తీసుకుని రావాలని యోచిస్తోన్నట్లు చంద్రబాబు ఇటీవలే వెల్లడించిన విషయం తెలిసిందే. స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయాలంటే కనీసం ఇద్దరు లేదా అంతకంటే ఎక్కువ మంది పిల్లలు ఉన్నవారే అర్హులు అయ్యేలా చట్టాన్ని తీసుకుని రావాలని భావిస్తోన్నట్లు తెలిపారు.గతంలో జనాభా నియంత్రణ చర్యలను తాను సమర్థించానని, ఇప్పుడు దేశ సగటు వయస్సు పెరగాలంటే దానికి అనుగుణంగా జనాభా పెరుగుదల అవసరమని పేర్కొన్నారు. ఇద్దరు లేదా అంతకంటే ఎక్కువ మంది పిల్లలు ఉంటేనే స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసే అర్హత కల్పించేలా చట్టం తీసుకురావాలని భావిస్తున్నట్లు చెప్పారు.ఈ వ్యాఖ్యలపై తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ సానుకూలంగా మాట్లాడారు. కొత్త జంటలు 16 మంది పిల్లలను కనాల్సిన సమయం ఆసన్నమైందంటూ చెప్పుకొచ్చారు. కొత్తగా పెళ్లి చేసుకున్న జంటలకు 16 రకాల సంపదలు రావాలంటూ తమ పూర్వీకులు ఆశీర్వదించే వాళ్లని గుర్తు చేశారు. ఇప్పుడు ఆ 16 రకాల సంపదలకు బదులు 16 మంది పిల్లలను కనాలంటూ దీవించాల్సిన అవసరం ఏర్పడిందని పేర్కొన్నారు.తాజాగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సైతం దీనికి అనుకూలంగా మాట్లాడారు. దేశ శ్రేయస్సును దృష్టిలో పెట్టుకుని చూస్తే ఎక్కువ మంది పిల్లలను కనాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. చంద్రబాబు చేసిన వ్యాఖ్యలపై దేశవ్యాప్తంగా చర్చ జరగాల్సిన అవసరం ఉందని చెప్పారు.ఓ జాతీయస్థాయి న్యూస్ ఛానల్ నిర్వహించిన డిబేట్‌కు ఆయన హాజరయ్యారు. యాంకర్ అడిగిన ప్రశ్నకు బదులిచ్చారు. పిల్లలను కనాలంటూ చంద్రబాబు చేసిన వ్యాఖ్యలను సమర్థిస్తారా? అంటూ అడిగిన ప్రశ్నకు సానుకూలంగా మాట్లాడారు రేవంత్ రెడ్డి. స్వాతంత్ర్యం సిద్ధించిన సమయంలో దేశ ప్రజల సగటు జీవితకాలం 32 సంవత్సరాలుగా ఉండేదని గుర్తు చేశారు.అప్పట్లో విద్య, వైద్యం, ఆహారం, మంచి నీటి సౌకర్యం వంటి మౌలిక సదుపాయాల కొరత తీవ్రంగా ఉండటం వల్ల జనాభా, కుటుంబ నియంత్రణ అవసరం ఉండేదని రేవంత్ రెడ్డి అన్నారు. ఇప్పుడు అలాంటి దుర్భర పరిస్థితులు లేవని పేర్కొన్నారు. వృద్ధుల సంఖ్య అధికం కావడం దేశానికి నష్టదాయకమని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.ఇప్పుడు ఆహారం, విద్యుత్ వంటి రంగాల్లో ఎంతో పురోగతిని, సర్‌ప్లస్‌ను సాధించామని రేవంత్ రెడ్డి చెప్పారు. పుట్టింది ఆడపిల్ల అయినా, మగ పిల్లవాడయినా వారిని సంరక్షించుకోవాలని రేవంత్ రెడ్డి సూచించారు. చంద్రబాబు చేసిన వ్యాఖ్యల పట్ల అన్ని రాజకీయాలు సానుకూలంగా స్పందించాలని, అసెంబ్లీ, పార్లమెంట్‌లో చర్చ జరగాల్సిన అవసరం ఉందని, దేశానికి ఏది మంచిదో దానిపై నిర్ణయం తీసుకోవాలని సూచించారు.

# కెటీఆర్ మెడకు బిగుస్తోన్న ఫార్ములా ఈ రేస్ ఉచ్చు



హైదరాబాద్ : ఫార్ములా ఈ రేస్ కుంభకోణం ఉచ్చు బిగుస్తోంది . గత బిఆర్ ఎస్ ప్రభుత్వం ఈ కుంభకోణానికి పాల్పడినట్లు తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆధారాలు సేకరించింది .హుస్సేన్ సాగర్ చుట్టూ ఉన్న నెక్లెస్ రోడ్ లో ఫార్ములా ఈ రేస్ వల్ల రాష్ట్రానికి ఒక్క రూపాయి ఆదాయమే రాకపోగా 55 కోట్ల రూపాయలను నిర్వహణ సంస్థకు ముట్ట జెప్పాల్సి వచ్చింది. ఈ కుంభకోణాన్ని వెలికి తీసింది ప్రస్తుత ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క. ఇది ట్రై పార్టీ అగ్రిమెంట్ అని ఆయన వెల్లడించారు. ట్రై పార్టీ అగ్రిమెంట్ అంటే రాష్ట్రానికి లాభం ఉండదు .కేవలం నిర్వాహకులకు మాత్రమే ఉంటుంది. అప్పట్లో అధికారంలో ఉన్న కెటీఆర్ ఈ కుంభకోణానికి కర్త, కర్మ, క్రియ . తన బావమరిదికి చెందిన నిర్వహణ సంస్థకే ఫార్ములా ఈ రేస్ ప్రాజెక్ట్ అప్పగించారు. తెలంగాణ కీర్తి ప్రతిష్టలు అంతర్జాతీయస్థాయిలో ఇనుమడింపజేయడానికే ఈ ప్రాజెక్ట్ అని అప్పటి బిఆర్ఎస్ ప్రభుత్వం చెప్పుకుంది.నిరుడు ఫిబ్రవరి 11న ఒక దఫా ఫార్ములా ఈ రేస్ జరిగింది. ఈ యేడు ఫిబ్రవరి లో నిర్వహించాల్సిన ఫార్ములా ఈ రేస్ రద్దయ్యింది . ఎందుకంటే ఫార్ములా ఈ రేస్ ను తీవ్రంగా వ్యతిరేకించారు అప్పటి పిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి. ప్రస్తుతం ఆయన ముఖ్యమంత్రి హోదాలో ఉండటంతో నిర్వాహకులు వెనక్కి తగ్గారు.ఫార్ములా ఈ రేస్ ఒప్పందం అప్పటి మున్సిపల్ మంత్రి కెటీఆర్ కనుసన్నల్లో జరిగింది. ఐఎఎస్ అధికారి అరవింద్ కుమార్ ఈ కుంభకోణంలో కీలకపాత్ర పోషించారు అరవింద్ కుమార్ ఆఘ మేఘాల మీద నిర్వహణ సంస్థకు 55 కోట్ల రూపాయలు ముట్టజెప్పారు . కొత్తగా వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అరవింద్ కుమార్ కు మెమో ఇచ్చింది . కెటీఆర్ ఆదేశాలమేరకే 55 కోట్ల రూపాయలను ఈ ఫార్ములా రేస్ నిర్వహణ సంస్థకు బదిలీ చేసినట్లు అరవింద్ కుమార్ వివరణ ఇచ్చారు. ఆర్బీఐ గైడ్ లైన్స్ ఉల్లంఘించినట్లు కాంగ్రెస్ ప్రభుత్వం గుర్తించింది. అవినీతి నిరోధక శాఖ ను విచారణ జరపాల్సిందిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయం తీసుకున్నట్టు తెలుస్తోంది.

# దేశంలో అత్యధిక దేవాలయాలు ఎక్కువగా ఉన్న రాష్ట్రం ఏంటో తెలుసా..?



అమరావతి : భిన్నత్వంలో ఏకత్వానికి ప్రసిద్ధి చెందిన భారతదేశం ఇస్లాం, క్రైస్తవం, బౌద్ధమతం వంటి అనేక మతాలకు నిలయం. అయితే వీటన్నింటికీ మించి హిందువులు మెజారిటీగా జీవిస్తున్నారు.భారతదేశం హిందూమతం, ప్రాచీన సంప్రదాయాలకు పుట్టినిల్లు. భిన్న మతాలకు చెందిన వారు ఇక్కడ సామరస్యంగా జీవిస్తున్నారు. ప్రతి ఒక్కరూ తమ తమ సంప్రదాయాలను, ఆచారాలను పాటిస్తూ మతసామరస్యాన్ని కాపాడుతున్నారు. అందుకే భారతదేశం భిన్నత్వంలో ఏకత్వ దేశంగా పేరొందింది. ఇక్కడ ఒక్కో రాష్ట్రంలో ఒక్కో దేవుడికి ప్రత్యేక ఆలయాలు ఉన్నాయి. దేవాలయం అనగానే భగవంతుడు కొలువై ఉన్న ప్రదేశం అని భక్తులంతా నమ్ముతారు. గుడికి వెళ్లి దేవుడిని ప్రార్థిస్తారు అయితే, మన భారతదేశంలో అత్యధిక సంఖ్యలో హిందూ దేవాలయాలు ఉన్న రాష్ట్రం ఏంటో తెలుసా? ఆ వివరాలు ఇక్కడ తెలుసుకుందాం..

**రాజస్థాన్:**రాజస్థాన్ ఏడవ స్థానంలో ఉంది. ఇక్కడ వివిధ దేవుళ్లకు చెందిన ఆలయాలు సుమారు 39,000 వరకు ఉన్నాయి. వీటిల్లో ప్రముఖమైనవి పుష్కర్‌లోని బ్రహ్మ దేవాలయం, ఉదయపూర్‌లోని ఎక్లింగ్‌జీ ఆలయం, జగత్‌లోని అంబికా మాత ఆలయం, దేశ్‌నోక్‌లోని కర్ణి మాత మందిర్, సలాసర్‌లోని సలాసర్ బాలాజీ ఆలయం, కరౌలిలోని మెహందీపూర్ బాలాజీ ఆలయం, రాణి వద్ద సాయి ధామ్, జైపూర్‌లోని బిర్లా మందిర్, మోతీ దుంగారి ఆలయం, ఖనియా-బాలాజీలోని గల్తాజీ ఆలయం.

**ఆంధ్రప్రదేశ్:**భారతదేశంలో అత్యధిక దేవాలయాలు ఉన్న రాష్ట్రాల్లో ఆంధ్రప్రదేశ్ ఆరో స్థానంలో ఉంది. ఈ రాష్ట్రంలో దాదాపు 47,000 దేవాలయాలు ఉన్నాయి. వీటిలో అత్యంత ముఖ్యమైనది, ప్రపంచ ప్రసిద్ధిగాంచినది తిరుమల తిరుపతి దేవస్థానం. శ్రీకాళహస్తీశ్వరాలయం, విజయవాడ కనకదుర్గమ్మ, శ్రీశైలం మల్లికార్జున, కాణిపాక వరసిద్ధి వినాయక, మంత్రాలయం రాఘవేంద్ర స్వామి, అన్నవరం సత్యనారాయణ స్వామి, నెల్లూరు రంగనాథ దేవాలయం మొదలైనవి ప్రసిద్ధి చెందినవి.

**గుజరాత్:** అత్యధిక దేవాలయాలున్న ఐదవ రాష్ట్రం గుజరాత్. ఇక్కడ దాదాపు 50,000 దేవాలయాలు ఉన్నాయి. వీటిల్లో ప్రముఖమైనవి ద్వారకాధీశ దేవాలయం, సోమనాథ జ్యోతిర్లింగం, నాగేశ్వర జ్యోతిర్లింగం, భాగవత కొండ, అంబాజీ ఆలయం, అక్షరధామ్ ఆలయం, దేవరేశ్వర్ మహాదేవ ఆలయం, రుక్మణి దేవి, ద్వారక, రామచోట్రై ఆలయం ఠాగూర్, కేత, శ్రీ స్వామినారాయణ ఆలయం కలుపూర్, అహ్మదాబాద్ మొదలైనవి ప్రసిద్ధి చెందినవి.

**పశ్చిమ బెంగాల్ :**పశ్చిమ బెంగాల్ నాలుగో స్థానంలో ఉంది. ఇక్కడ మొత్తం 53,500 దేవాలయాలు ఉన్నాయి. దక్షిణేశ్వర్ కాళీ దేవాలయం, కోల్‌కతా, కాళీఘాట్ కాళీ దేవాలయం కోల్‌కతా, బేలూర్ మఠం, హౌరా, ఇస్కాన్ దేవాలయం. మాయాపూర్, నందికేశ్వరి ఆలయం సైంథియా, మదన్మోహన్ దేవాలయం, బిష్ణుపూర్, శ్రీ శ్రీ మాతృ మందిరం జయరాంబటి, తారకనాథ్ ఆలయం తారకేశ్వర్, డార్జిలింగ్ శాంతి పగోడా డార్జిలింగ్, బిర్లా దేవాలయం కోల్‌కతా, పరస్నాథ్ మందిరం కోల్‌కతా, మహాకాల్ దేవాలయం డార్జిలింగ్ వంటి అనేక ప్రసిద్ధ ప్రదేశాలు, దేవాలయాలు ఉన్నాయి.

**కర్ణాటక:**కర్ణాటక మూడో స్థానంలో ఉంది. రాష్ట్రంలో దాదాపు 61,000 దేవాలయాలు ఉన్నాయి. ఈ ప్రసిద్ధ దేవాలయాలలో శ్రీరంగపట్నం రంగనాథ స్వామి, శృంగేరి శారదా పీఠం, గోకర్ణం మహాబలేశ్వర్ ఆలయం మొదలైనవి ఉన్నాయి.

**మహారాష్ట్ర:**అత్యధిక దేవాలయాల జాబితాలో మహారాష్ట్ర రెండో స్థానంలో ఉంది. ఇక్కడ దాదాపు 77,000 దేవాలయాలు ఉన్నాయి. మహారాష్ట్రలో ముంబా దేవి ఆలయం, అష్ట వినాయక క్షేత్రాలు, కొల్హాపూర్ శ్రీ మహాలక్ష్మి గుడి, షిరిడీ సాయినాథ్ గుడి, త్రయంబకేశ్వరం, భీమశంకర జ్యోతిర్లింగం, మోరేశ్వర్, శని సింగనాపూర్, గిరిజా మాత, కైలాస దేవాలయం, నాగేశ్వర జ్యోతిర్లింగం, పులేశ్వర్, అమృత్‌సర్, శ్రీ మయూరేశ్వర్ మొదలైనవి ఉన్నాయి.

**తమిళనాడు:**భారతదేశంలో అత్యధిక సంఖ్యలో దేవాలయాలు ఉన్న రాష్ట్రం తమిళనాడు. ఇక్కడ దాదాపు 79,000 దేవాలయాలు ఉన్నాయి. తమిళనాడు హిందూ మతంతో సహా అన్ని మతాలకు నిలయం. ఇక్కడి ప్రసిద్ధ ఆలయాల్లో మీనాక్షి అమ్మన్ కోవెల మదురై, ఆది కుంబేశ్వరర్ కుంభకోణం, బృహదీశ్వరాలయం తంజావూరు, శ్రీ రంగనాథస్వామి దేవాలయం శ్రీరంగం, శ్రీ రాజగోపాల స్వామి దేవాలయం మన్నార్గుడి, జంబుకేశ్వర ఆలయం, తిరువానైకావల్, కంచి కైలాసనాథర్ ఆలయం కాంచీపురం, ఏకాంబరేశ్వర ఆలయం కాంచీపురం, రామనాథస్వామి దేవాలయం రామేశ్వరం, మయూరనాథస్వామి ఆలయం మైలాడుతురై, కపాలీశ్వర ఆలయం చెన్నై, ఏకశిలా రాతి దేవాలయాలు మహాబలిపురం, పాపనాశం దేవాలయం తిరునెల్వేలి సహా ఇక్కడ దేవాలయాలు వేల సంవత్సరాల నాటివి.

# Modi government made new rules related to the retirement of central employees know what changed

New guidelines have been issued regarding the voluntary retirement of central government employees under the National Pension System (NPS).According to the office memorandum of the Department of Pension and Pensioners' Welfare (DoP&PW), employees who have completed 20 years of regular service can apply for voluntary retirement by giving three months' notice to the appointing authority.This office memorandum was issued on 11 October 2024. According to the new rules, if an employee has completed 20 years of service, he can apply for voluntary retirement. If the appointing authority does not reject the application, the retirement will become effective on the expiry of the notice period.If a central employee wants to take retirement in less than three months' notice period, he has to request



this in writing. The appointing authority can reduce the notice period by considering this request. Central employees who have once given notice of voluntary retirement cannot withdraw it without the approval of the authority. If they want to withdraw it, they have to apply 15 days before the day on which approval for retirement was sought.According to the DoP&PW office memorandum, retired government employees will get all the benefits under the PFRDA Rules 2015. They will get the facilities given to regular government employees on retirement. If a government employee wants to continue with the individual pension account on the day of retirement or wants to defer the benefits under NPS, he can choose this option under the PFRDA rules.According to the Department of Pension and Pensioners' Welfare, if an employee retires as a surplus employee under a special voluntary retirement scheme, then these rules will not apply to them. Also, if an employee is employed in a public sector undertaking or autonomous organization after retiring from government service, then these rules will not apply to him.

# How did a cinematic hunt uncover over 100 kilograms of unaccounted gold?

Thrissur: In an unprecedented operation, the GST department launched amajor gold hunt in Thrissur, involving the highest number of officials in Kerala's history.Officials were brought to Thrissur for the hunt under the pretence of an excursion after receiving training in Ernakulam. On Wednesday, around 700 officials conducted surprise inspections at 78 locations, including gold jewellery manufacturing units and the homes of owners and key employees.During the inspections, many establishments were busy with customers, who were allowed to leave once their identities were confirmed. A woman employee attempted to flee upon noticing the inspections. Officials seized 6.5 kilograms of gold from her. The GST intelligence unit had been monitoring jewellery manufacturers for seven months due to concerns about them selling gold at low prices while evading GSTs.The primary objectives of the operation were not only to confiscate unaccounted gold but also to investigate transactions that had gone unreported to the GST department over the past five years. This initiative aims to curb the flow of smuggled gold in the market.The operation was described as having been planned with the precision of a movie script, orchestrated by the knowledge of Finance Minister K. N. Balagopal and senior officials alone. The officers were briefed on their mission only moments before the raids began. The finance department officials told Mathrubhumi that this is the largest intelligence operation in the history of the state GST.The enforcement teams from Ernakulam, Thrissur, and Palakkad districts, along with GST audit officers from Thrissur, Malappuram, Kozhikode, and Wayanad, participated in the operation. To maintain secrecy and prevent information leaks, more than 700 officers were brought to Thrissur under the guise of a training session. Five tourist buses and seven vans, labelled 'tourist group,' were used to transport the officials to various business centres in the name of a neighbourhood picnic theme.The coordinated effort allowed officials



to raid 75 locations simultaneously, seizing gold that was not recorded in the stock registers, including both under-manufacturing and completed jewellery. The confiscated gold was secured in a treasury locker, with the value of one kilogram of gold estimated at Rs 72 lakh.Opposition leader V. D. Satheesan had raised concerns about tax evasion in the gold market, claiming that Kerala has become a haven for offenders. Finance minister also had assured that efforts to increase tax collection would be intensified, following which, the massive 'Torre del Oro' hunt took place.

# Ayatollah Khamenei has asked Iranian military to prepare for war against Israel but only under this condition



Iran's Supreme Leader Ayatollah Ali Khamenei has reportedly asked the Iranian military to "prepare for war" and devise plans to respond to Israel's attack.But, the Iranian action will depend on the severity of Israel's attacks.Iran will retaliate if Israel strikes its oil and energy infrastructure or nuclear facilities or if it assassinates senior officials. But, it would not if Israel limits its attacks to a few military bases or warehouses storing missiles and drones, according to The New York Times.Iran has ordered the armed forces to be prepared for war but also to try to avoid it, especially after seeing the decimation of its allies in Lebanon and Gaza, the report quoted four unnamed Iranian officials.If Israel's attack is severe, the Islamic Revolutionary Guard Corps (IRGC) may consider firing a barrage of over 1,000 ballistic missiles and disrupt the flow of global energy supplies and shipping moving through the Persian Gulf and the Strait of Hormuz. Iran's proxies in the region, including Hezbollah and Houthis, may also escalate attacks on Israel.While Tehran is wary about a widespread conflict, it doesn't want to appear weak or vulnerable to the world, especially in the wake of Israel's assassinations of multiple leaders of Hamas and Hezbollah, the NYT report added.Earlier, there were reports Israel could target oil facilities. It could also carry out targeted assassinations and take out Iran's air defence systems. A clandestine operation like the one that killed Hamas leader Ismail Haniyeh in Tehran two months ago was also considered. However, the US had opposed any attack on Iranian oil or nuclear infrastructure as it could escalate fighting.A widespread conflict in the region won't help Iran's plans to negotiate with the West to help lift sanctions. "The thinking now is that if Israel's attack is symbolic and limited, we ought to let go and end the ping pong of attacks," Nasser Imani, a political analyst close to the government, told The NYT in a telephone interview from Tehran.However, IRGC has openly warned Israel that even with US assistance, it won't be able to ward off Iranian missiles. "Just as the Arrow anti-missile systems did not work during Operation True Promise 2 (the October 1 missile attack), the THAAD systems will not work either. Do not rely on THAAD, they have limited capabilities," IRGC chief Hossein Salami was quoted by Russian state news agency TASS quoted Salami.

# Moment Of Truth Has Arrived For Canadian Prime Minister Justin Trudeau

Canadian Prime Minister Justin Trudeau is teetering from crisis to crisis. He survived a second no-confidence motion on October 1, the second in two days, and on October 25, Trudeau faced an internal challenge from his party MPs, 24 of whom have asked him to resign by October 28.Trudeau runs a minority Liberal Party government and his government is being rocked time and again by the opposition Conservatives, which wants to force a federal election. The first no-confidence motion failed after the Conservatives ran afoul of the required number. Their leader Pierre Poilievre couldn't get the backing of the rest of the opposition parties.Poilievre tabled his second no-confidence motion the day after, accusing Trudeau of failing Canadians on affordable housing, the cost of living, and crime-related issues. NDP leader Jagmeet Singh refused to support the Conservative motion. Trudeau has been facing growing pressure to resign after nine years at the helm. Without doubt, Trudeau is a drag on the fortunes of the Canadian Liberal Party.The Liberal Party has been lagging the Conservatives by wide margins in opinion surveys for months. Earlier this year, the Canadian Liberal party lost two by-elections, one in Toronto, and the other in Montreal, both of which were Liberal Party strongholds for years. But for Jagmeet Singh's NDP, Trudeau wouldn't have lived to fight another day.he NDP has been helping the Liberal party to stay in power since 2021, when Canada held its last federal election. But in September of this year, Jagmeet Singh accused the Liberal Party of being "too weak" to govern. Justin Trudeau is a victim of his own party MPs, 24 of whom have set a deadline for him to throw in the towel and move on.Trudeau's crisis is of his own making. The internal political challenge to his rule was on the anvil for months and it didn't matter

# Mom tried to break up kids fight while driving, Moments later the car crashed and two of the children died





Two children have died in a car crash after their mom tried to break up a fight in the car while driving, according to authorities.The deadly crash unfolded on Wednesday morning when the mom was driving a pickup truck along a busy East Valley freeway in Arizona, the Arizona Department of Public Safety said.Spokesperson Bart Graves told Arizona Familythat investigators believe the 36-year-old was distracted by her kids - a nine-year-old boy, 11-year-old girl and a six-year-old - "roughhousing, or some kind of thing" in the backseat."She may have been distracted by what was going on in the vehicle at the time of the crash," he said. "As I understand it, it was kids playing loudly, roughhousing in the backseat, or some kind of thing that distracted her from the road, from what she told us."The pickup truck then slammed into a stationary tow truck on the shoulder of the freeway at a "significant rate of speed", he said.The nine-year-old and 11-year-old died instantly. "They didn't have a chance, and it's very sad," Graves said.The six-year-old suffered minor injuries while the mom was hospitalized.Investigators do not believe the mother was under the influence at the time of the crash, Arizona Family reported.She is not currently facing any charges but DPS said she could be charged with misdemeanor distracted driving.Graves urged drivers to stay aware of their surroundings on the roads."Slow down, pay attention. Do not get distracted by things in your car if you have kids," Graves said. "Stay off the cell phone. By all means, do not drive impaired or fatigued."

Dolby ATMOS

# 'విరాట్ కెరీర్‌లోనే ఇది చెత్త షాట్': సంజయ్ మంజ్రేకర్ పోస్టు



పుణెలో న్యూజిలాండ్‌తో జరుగుతున్న రెండో టెస్ట్‌లో విరాట్ కోహ్లీ ఔటైన తీరుపై విమర్శలు చెలరేగుతున్నాయి. మాజీ ఆటగాడు సంజయ్ మంజ్రేకర్ తాజాగా సోషల్ మీడియా వేదికగా విమర్శలు చేశాడు." ఓహ్ డియర్ ! ఔటయ్యే సమయంలో కెరీర్‌లోనే అత్యంత చెత్త షాట్ ఆడినట్లు విరాట్‌కే అనిపిస్తుంది. ఎందుకంటే అతడు ఎప్పుడూ నిజాయతీగా, దృఢమైన ఉద్దేశంతోనే ముందుకొస్తాడు" అని ఎక్స్‌లో పోస్టు చేశాడు.పుణె టెస్ట్ రెండోరోజు గిల్ ఔటైన తర్వాత క్రీజ్‌లోకి వచ్చిన విరాట్ కోహ్లీ (1) స్పిన్‌ను ఎదుర్కోవడంలో మరోసారి తడబాటుకు గురయ్యాడు. శాంట్నర్ బంతిని అర్థం చేసుకోవడంలో విఫలమైన అతడు క్లీన్‌బౌల్డ్‌గా పెవిలియన్‌కు చేరాడు. ఈ బంతి షాక్‌కు గురిచేసినట్లు అతడి ముఖకవళికల్లో స్పష్టంగా కనిపించింది.

**స్పిన్‌ను ఎదుర్కోవడంలో అవస్థలు**

2021 నుంచి విరాట్ స్పిన్‌ను ఆడటంలో అవస్థలు పడుతున్నట్లు గణాంకాలు స్పష్టంగా చెబుతున్నాయి. ముఖ్యంగా ఆసియా పిచ్‌లపై ఇది కనిపిస్తోంది. గత నాలుగేళ్లలో 26 ఇన్నింగ్స్‌ల్లో 21 సార్లు స్పిన్నర్లకే వికెట్లను సమర్పించుకొన్నాడు. ముఖ్యంగా శాంట్నర్ వంటి లెఫ్టార్మ్ ఆర్థోడాక్స్ స్పిన్నర్ విషయంలో కోహ్లీ కష్టాలు పెరుగుతున్నాయి. 21 ఔట్లలో 10 ఇలాంటి స్పిన్నర్లకే బలయ్యాడు. వారిపై సగటు కూడా 27.10.అంతేకాదు.. మొత్తంగా స్పిన్నర్లను ఎదుర్కొని 2021 నుంచి కోహ్లీ 28.85 సగటుతో 606 పరుగులు మాత్రమే చేశాడు. తన కెరీర్‌లో ఏర్పాటుచేసుకొన్న అత్యున్నత ప్రమాణాల కంటే ఇది చాలా తక్కువ. బెంగళూరులో టెస్ట్ రెండో ఇన్నింగ్స్‌లో విరాట్ కుదురుకొని 70 పరుగులు చేసి శతకం దిశగా సాగుతున్నవేళ కూడా స్పిన్నర్ ఫిలిప్‌కు దొరికిపోయాడు.

# 'వాషింగ్టన్'పై రెండేళ్ల కిందటే గంభీర్ దృష్టి: మాజీ క్రికెటర్ శ్రీధరన్ శ్రీరామ్




న్యూజిలాండ్‌తో రెండో టెస్టులో భారత యువ స్పిన్ ఆల్‌రౌండర్ వాషింగ్టన్ సుందర్ ఏడు వికెట్ల ప్రదర్శన చేశాడు. దాదాపు మూడేళ్ల తర్వాత అంతర్జాతీయ టెస్టు క్రికెట్‌లోకి అడుగుపెట్టిన అతడిని తీసుకోవడంపై ఎన్నో విమర్శలు వచ్చాయి.కానీ, తొలి ఇన్నింగ్స్‌లో బౌలింగ్‌ను చూశాక చాలామంది ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్ నిర్ణయాన్ని అభినందించారు. సుందర్ ఎంపిక తనను మాత్రం ఎలాంటి ఆశ్చర్యానికి గురి చేయలేదని మాజీ క్రికెటర్, కోచ్ శ్రీధరన్ శ్రీరామ్ వ్యాఖ్యానించాడు. సుందర్ గురించి గంభీర్ రెండేళ్లకిందటే తనతో కీలక వ్యాఖ్యలు చేశాడని గుర్తుచేసుకున్నాడు. గంభీర్‌తో కలిసి ఐపీఎల్‌లో లఖ్‌నవూ సూపర్ జెయింట్స్‌కు శ్రీరామ్ పనిచేశాడు."రెండేళ్ల కిందట లఖ్‌నవూ డగౌట్‌లో గంభీర్‌తో కూర్చొని ఉన్నా. ఆ సమయంలో వాషింగ్టన్ సుందర్ గురించి ప్రస్తావన వచ్చింది. అతడిని జట్టు కోసం అత్యంత తక్కువగా వాడుకుంటున్నారనేది అతడి భావన. గౌతమ్ గంభీర్ ప్రధాన కోచ్‌గా బాధ్యతలు తీసుకున్నప్పటినుంచి తప్పకుండా సుందర్‌కు అవకాశాలు వస్తాయని అనుకున్నా. అన్ని ఫార్మాట్లలోనూ ఆడతాడు. సుందర్ ప్రదర్శనపై గంభీర్‌కు ఉన్న నమ్మకం అలాంటిది. కేవలం బౌలర్‌గానే కాకుండా.. అతడిలో మంచి బ్యాటర్ ఉన్నాడనేది గంభీర్ అభిప్రాయం. ఇలాంటి క్రికెటర్లను కోచ్ ఎప్పుడూ ప్రోత్సహిస్తూ ఉంటాడు. రిస్ట్ స్పిన్నర్ కంటే ఫింగర్ స్పిన్నర్ అవసరం ఉందనే భావనతో సుందర్‌కు అవకాశం దక్కింది" అని తెలిపాడు.

**నేనిచ్చే సూచనదే..**

"ఐపీఎల్ 2022 సీజన్ సందర్భంగా.. బంతితో కొత్తగా ఏమైనా ప్రయత్నించాలా? అని సుందర్ నన్ను అడిగాడు. ఆ సమయంలో ఒకటే సలహా ఇచ్చా. బంతిని మరింత స్పిన్ తిప్పడంపై దృష్టిసారించమన్నా. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుతో ఉన్నప్పుడు మేమిద్దరం కలిసి పనిచేశాం. ఇప్పుడూ నేను అతడికి ఇదే సందేశం ఇస్తా. సుందర్‌కు ఎత్తు అడ్వాంటేజ్. దాంతో బౌన్స్‌ను రాబట్టడం సులువు. అదే సమయంలో బంతిని కాస్త ఎక్కువగా తిప్పితే పిచ్ నుంచి ఇంకా సహకారం దొరుకుతుంది. పుణె తొలి ఇన్నింగ్స్‌లో అదే చేశాడు. ఫలితం అనుకూలంగా రాబట్టాడు" అని శ్రీధరన్ శ్రీరామ్ వెల్లడించాడు.

# 'పొట్టేల్' మూవీ రివ్యూ

**నటీనటులు: యువచంద్ర-అనన్య నాగళ్ళ -అజయ్-నోయెల్-శ్రీకాంత్ అయ్యంగార్-బేబీ తనస్వి చౌదరి-ఛత్రపతి శేఖర్-ప్రియాంక శర్మ తదితరులు**

**సంగీతం: శేఖర్ చంద్ర**

**ఛాయాగ్రహణం: మోనిష్ భూపతి రాజు**

**నిర్మాతలు: నిశాంక్ రెడ్డి కుడితి-సురేష్ కుమార్ సడిగె**

**రచన-దర్శకత్వం: సాహిత్ మోత్ఖురి**




**గత కొన్ని నెలలుగా టాలీవుడ్లో చిన్న సినిమాలు బాగా ఆడుతున్నాయి. పేరున్న నటీనటులు.. టెక్నీషియన్లు లేకపోయినా మంచి కంటెంట్ తో చిన్న చిత్రాలు ప్రేక్షకుల ఆదరణ పొందుతున్నాయి. ఈ కోవలో చేరే సినిమాలా కనిపించింది.. పొట్టేల్. దీని ట్రైలర్ స్ట్రైకింగ్ గా ఉండి సినిమాపై అంచనాలు పెంచింది. యువచంద్ర-అనన్య నాగళ్ళ జంటగా కొత్త దర్శకుడు సాహిత్ మోతు?రి రూపొందించిన ఈ చిత్రం అంచనాలను ఏమేర అందుకుందో చూద్దాం పదండి.**

**కథ:**70-80 దశకాల మధ్య పటేల్ వ్యవస్థ నడుస్తున్న సమయంలో గుర్రంగట్టు అనే తెలంగాణ పల్లెటూరిలో సాగే కథ ఇది. ఊరిలో పటేల్ కుటుంబాల నుంచి తప్ప ఎవ్వరూ చదువుకోకూడదనే నియమం ఉంటుంది. ఇది ఊరిని కాపాడే బాలమ్మ అనే దేవత పెట్టిన నియమంగా పటేల్ వారసుడైన చిన్న పటేల్ (అజయ్) అందరినీ నమ్మించి ఊరిపై తన ఆధిపత్యాన్ని సాగిస్తుంటాడు. ఐతే చదువు మాత్రమే తమ జీవితాలను మార్చగలదని నమ్మే గంగాధర్ (యువ చంద్ర) తనకు సాధ్యం కాని చదువును తన బిడ్డ బుజ్జమ్మ (బేబీ తనస్వి)కు అయినా ఇవ్వాలనుకుంటాడు. ఊరి కట్టుబాట్లను దాటి బిడ్డకు రహస్యంగా చదువు చెప్పిస్తుంటాడు. ఈ విషయం తెలిసిన పటేల్.. గంగాధర్ మీద కక్ష కడతాడు. తన కుటుంబాన్ని నానా అవస్థల పాలు చేసి.. గంగాధర్ తో పాటు తన బిడ్డను మట్టుబెట్టడానికి ప్రణాళిక వేస్తాడు. మరి ఈ అడ్డంకులను గంగాధర్ అధిగమించగలిగాడా.. పటేల్ ను ఎదిరించి నిలబడగలిగాడా.. తన బిడ్డను చదివించగలిగాడా అన్నది మిగతా కథ.

**కథనం-విశ్లేషణ:**తెలుగులో పల్లెటూరి కథలను పక్కన పెట్టేసి చ్ఛాలా కాలమైంది. అక్కడికి వెళ్తే ఎన్నో మట్టి కథలు దొరుకుతాయి. ఇంకా చరిత్రలోకి వెళ్తే కదిలించే కథలకు లోటే లేదు. పల్లెటూర్లలోని సంస్కృతులు.. ఆనందాలు.. కట్టుబాట్లు.. దురాచారాలు.. కష్టాలు.. కన్నీళ్లను తరచి చూస్తే ప్రేక్షకులను కదిలించే కథలెన్నో బయటికి వస్తాయనడానికి ఎన్నో రుజువులున్నాయి. కమెడియన్ వేణు 'బలగం' అనే తెలంగాణ పల్లెటూరి కథను ఎంత హృద్యంగా తెరకెక్కించి ప్రేక్షకుల మెప్పు పొందాడో తెలిసిందే. అంతకంటే ముందు అగ్ర దర్శకుడు సుకుమార్ 'రంగస్థలం'తో ఆంధ్రా పల్లెటూరి కథను అద్భుతంగా తెరపై ఆవిష్కరించాడు. ఈ కోవలో ఇప్పుడు 'పొట్టేల్' అనే మరో పల్లె కథ తెరపైకి వచ్చింది. పటేల్ వ్యవస్థ ఆధిపత్యం సాగుతున్న రోజుల్లో వెనుకబడ్డ కులానికి చెందిన ఓ వ్యక్తి తన పాపకు చదువు చెప్పించడానికి చేసిన పోరాటం నేపథ్యంలో ఎంతో హృద్యంగా తెరకెక్కిన చిత్రమిది. కమర్షియల్ హంగులేమీ జోడించకుండా కేవలం కథను మాత్రమే చెప్పిన ఈ సినిమా చూస్తే ఎవ్వరైనా కదిలిపోవాల్సిందే. అంత నిజాయితీగా ఈ కథను తెరకెక్కించాడు దర్శకుడు సాహిత్ మోతు?రి. కానీ ఎంత ఎమోషనల్.. సెంటిమెంట్ టచ్ ఉన్నప్పటికీ.. అక్కడక్కడా అయినా హీరోయిక్ మూమెంట్స్.. హైస్ ఉండాలని ప్రేక్షకులు ఆశించడం సహజం. ఈ విషయంలో ఒకింత నిరాశకు గురిచేసినప్పటికీ 'పొట్టేల్' కచ్చితంగా ఓ గొప్ప ప్రయత్నం అనడంలో సందేహం లేదు.

ఇప్పుడంటే పరిస్థితులు ఎంతో మెరుగుపడ్డాయి. ఎంత మారు మూల పల్లెటూరిలో అయినా తిండి.. గూడు.. చదువు లాంటి ప్రాథమిక అవసరాలకు ఢోకా లేదు. కానీ కొన్ని దశాబ్దాల వెనక్కి వెళ్తే అగ్ర కులాల ఆధిపత్యానికి అణగారిన వర్గాలు అల్లాడి పోతూ.. రోజూ మూడు పూటలా ముద్ద నోట్లోకి పోని.. సరైన ఇల్లు లేని.. అలాగే పిల్లలు బడిలో చదువుకోలేని పరిస్థితులున్నాయి. ముఖ్యంగా తెలంగాణలో పటేల్ వ్యవస్థ ఆధిపత్యం గురించి ముందు తరాల వాళ్లు కథలు కథలుగా చెబుతారు. మూఢ నమ్మకాలు.. దురాచారాలను తమకు అనుకూలంగా మలుచుకుని పటేల్ వ్యవస్థ వేరే కులాలను తమ కాళ్లకింద పెట్టుకుని విశృంఖలంగా తయారైన ఆ రోజుల్లో ఈ కథ నడుస్తుంది. అప్పటి వాతావరణాన్ని కళ్లకు కట్టినట్లు చూపిస్తూ అప్పటి ఓ పల్లెటూరిలో మనం తిరుగుతూ అక్కడి మనుషుల్ని చూస్తున్న భావన కలిగేలా సజీవమైన పాత్రలు, పరిస్థితుల మధ్య ఓ కథను నరేట్ చేశాడు దర్శకుడు సాహిత్ మోతు?రి అతను ఎంచుకున్న కథాంశం చాలా ఉదాత్తమైనది కావడం..అది అందరూ రిలేట్ చేసుకునే అంశం కావడంతో ప్రేక్షకులు దీనికి బాగా కనెక్ట్ అవుతారు. పిల్లల చదువు కోసం ఏ తల్లిదండ్రులైనా ఎంత తపిస్తారో ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. తమ స్థాయికి మించి ఖర్చు పెట్టి ఉన్నత చదువులు చదివించాలని చూస్తారు. ఐతే అసలు బడికి పంపి చదివించడమే అసాధ్యంగా మారిన పరిస్థితుల్లో.. ఓ తండ్రి దాని కోసం తన జీవితాన్ని పణంగా పెట్టి పోరాడే తండ్రి కథ ప్రేక్షకుల కళ్లను తడి చేస్తుంది. ఆ తండ్రి పడే కష్టం.. చేసే త్యాగాలు కాస్త సినిమాటిగ్గా అనిపించినా.. తన తపనను మాత్రం ప్రేక్షకులు ఫీలవుతారు. సినిమాను డ్రైవ్ చేసేది ఈ ఎమోషనే.దర్శకుడు కొన్ని దశాబ్దాల కిందటి తెలంగాణ పల్లెటూర్లలోని పరిస్థితులు.. మనుషులు.. సంస్కృతి.. ఆచారాల మీద ఎంతో పరిశోధన చేసి పొట్టేల్ సినిమా తీశాడని ప్రతి సన్నివేశంలోనూ తెలుస్తూనే ఉంటుంది.కుల వివక్ష నేపథ్యంలో సాగే సన్నివేశాలు చూస్తే పరిస్థితులు మరీ ఇంత దారుణంగా ఉండేవా.. ఇలా ఎక్కడైనా జరుగుతుందా అని ఆశ్చర్యం కలుగుతుంది. కానీ అప్పుడలాంటి పరిస్థితులు ఎందుకున్నాయో సరైన కారణాలు చూపించడడంతో ప్రతి సన్నివేశం కన్విన్సింగ్ గా అనిపిస్తుంది. పల్లెటూర్లలో దురాచారాల గురించి చాలా వివరంగా.. ఆసక్తి రేకెత్తించేలా సన్నివేశాలను తీర్చిదిద్దాడు దర్శకుడు. చదువు లేక తమ్ముడిని.. చదువు కావాలని పోరాడి తండ్రిని ఎలా కోల్పోయాడో చూపించి.. తన బిడ్డ కోసం అతను ప్రాణాలకు తెగించి పోరాడ్డం వెనుక ఎమోషన్లో బలాన్ని పెంచాడు. ఇక అజయ్ చేసిన విలన్ పాత్రను అద్భుతంగా తీర్చిదిద్దడం.. అందులో తన పెర్ఫామెన్స్ కూడా అదిరిపోవడంతో పొట్టేల్ ఆద్యంతం మంచి ఇంటెన్సిటీతో సాగుతుంది. హీరో-విలన్ మధ్య వైరాన్ని కూడా బాగా ఎస్టాబ్లిష్ చేయడంతో కథ రసవత్తరంగా నడుస్తుంది.

హీరో కుటుంబ నేపథ్యం గురించి చెప్పడంతో మొదలయ్యే ఈ కథ.. తర్వాత తన ప్రేమకథతో మరింత ఆసక్తికరంగా మారుతుంది. ఇంటర్వెల్ సమయానికి కథ మంచి మలుపు తిరిగి.. ఇంటెన్సిటీ ఇంకా పెరుగుతుంది. పొట్టేల్ ద్వితీయార్ధం మాత్రం ఒకింత నిరాశపరుస్తుంది. కథానాయకుడికి సరైన టార్గెట్ ఫిక్స్ చేయడంలో దర్శకుడు తడబడ్డాడనిపిస్తుంది. రాను రాను తన కష్టాలు పెరిగిపోవడం.. కథ మరీ సీరియస్ గా నడవడంతో ప్రేక్షకుడు ఉక్కిరి బిక్కిరి అయిపోతాడు. ఎంతకీ రిలీఫ్ కనిపించదు. కథలోని అంశాలు నిరాశాజనకంగా సాగడంతో పొట్టేల్ భారంగా మారుతుంది. ఐతే పతాక సన్నివేశాలు మాత్రం ప్రేక్షకులు కోరుకున్న హై ఇస్తాయి. ఇక్కడ కూడా హీరోయిక్ ఎలివేషన్లు ఏమీ లేకుండా కథలో భాగంగానే ఆ హై వస్తుంది. క్లైమాక్స్ రియలిస్టిగ్గా.. ఇంటెన్స్ గా సాగి ముగింపులో పొట్టేల్ మెరుపులు మెరిపిస్తుంది. సెంటిమెంట్ డోస్ కొంచెం తగ్గించి.. ద్వితీయార్ధాన్ని ఇంకొంచెం బిగితో తీర్చిదిద్దుకుని ఉంటే పొట్టేల్ వేరే స్థాయి సినిమా అయ్యుండేది. కొన్ని లోపాలున్నప్పటికీ.. గొప్ప కథతో నిజాయితీగా చేసిన ఈ ప్రయత్నం కచ్చితంగా ప్రేక్షకులకు ఓ భిన్నమైన అనుభూతిని కలిగిస్తుంది. ఉదాత్తమైన కథతో ముడిపడ్డ సీరియస్ సినిమాలను ఇష్టపడేవారికి పొట్టేల్ మంచి ఛాయిస్. దశాబ్దాల కిందటి తెలంగాణ పల్లెటూరి ముఖచిత్రం గురించి తెలుసుకోవాలంటే ఈ సినిమా కచ్చితంగా చూడాల్సిందే.

**నటీనటులు:**ఈ కథను అర్థం చేసుకుని నటించగలిగే ఆర్టిస్టులనే ఎంచుకున్నాడు దర్శకుడు సాహిత్ మోతు?రి. కొన్ని దశాబ్దాల వెనుకటి తెలంగాణ పల్లెటూరి పరిస్థితులకు తగ్గట్లు ఆర్టిస్టులందరూ సహజంగా నటించారు. యాస సహా అన్ని విషయాల్లోనూ ఆర్టిస్టులు జాగ్రత్త పడ్డారు. యువచంద్ర కొత్త నటుడిలా అనిపించడు. అనుభవం ఉన్న వాడిలా నటించాడు. కూతురి చదువు కోసం తపిస్తూ ఏం చేయడానికైనా సిద్ధపడే తన పాత్రతో ప్రేక్షకులు బాగా కనెక్ట్ అవుతారు. తన నటన కొన్ని చోట్ల కన్నీళ్లు పెట్టిస్తుంది. 'మల్లేశం' తర్వాత అనన్య నాగళ్ళకు మళ్లీ నప్పే పాత్ర దక్కింది. అణచివేతకు గురవుతూ అవసరమైనపుడు తిరగబడే పాత్రలో తన నటనా ఆకట్టుకుంటుంది. సినిమాలో షో స్టీలర్ అంటే.. అజయే. ఎంతో ప్రతిభ ఉన్నప్పటికీ ఎక్కువగా చిన్న పాత్రలకే పరిమితమవుతున్న అజయ్.. ఈ చిత్రంలో ఫుల్ లెంగ్త్ విలన్ పాత్రలో చెలరేగిపోయాడు. సినిమా మొదలైన కాసేపటికే ఆ పాత్రను ప్రేక్షకులు అసహ్యించుకుని తన మీద కసితో రగిలిపోయేలా అతను చాలా బాగా నటించాడు. కథకు అవసరమైన ఇంటెన్సిటీని తీసుకురావడంలో అజయ్ పాత్ర.. తన నటన కీలక పాత్ర పోషించాయి. ఇక కథకు కేంద్రమైన బుజ్జమ్మ పాత్రలో కనిపించిన చిన్నారి కూడా ఆకట్టుకుంది. నోయెల్.. శ్రీకాంత్ అయ్యంగార్.. మిగతా నటీనటులందరూ కూడా సహజంగా నటించారు.

**సాంకేతిక వర్గం:**ఎక్కువగా లవ్ స్టోరీలకు పేరుపడ్డ శేఖర్ చంద్ర.. 'పొట్టేల్' లాంటి ఎమోషనల్ టచ్ ఉన్న రస్టిక్ మూవీకి అదిరిపోయే సంగీతం అందించాడు. తన నేపథ్య సంగీతం సినిమాలో ఇంటెన్సిటీని పెంచడంలో.. భావోద్వేగాలు బాగా పండేలా చేయడంలో ముఖ్య పాత్ర పోషించింది. శేఖర్ పాటలు పర్వాలేదనిపిస్తాయి. చార్ట్ బస్టర్ సాంగ్స్ ఏవీ లేవు కానీ.. సినిమాలో ఇమిడిపోయాయి. మోనిష్ భూపతి రాజు విజువల్స్ సినిమాకు ఆకర్షణగా మారాయి. ఒకప్పటి తెలంగాణ పల్లెటూరిని ప్రతిబింబించేలా విజువల్స్ తో ఒక రస్టిక్ ఫీల్ తీసుకురాగలిగాడు సినిమాటోగ్రాఫర్. ఆర్ట్ వర్క్ కూడా బాగుంది. చిన్న సినిమా అయినా మంచి క్వాలిటీ చూపించారు నిర్మాతలు. ఇక రైటర్ కమ్ డైరెక్టర్ సాహిత్ మోతు?రి నిజాయితీగా ఒక కథ చెప్పాలని చూశాడు. అందులో ఏమాత్రం రాజీ పడలేదు. రచయితగా.. దర్శకుడిగా తన పనితనాన్ని చాటే ఎపిసోడ్లు చాలా ఉన్నాయి. సాహిత్ కమర్షియల్ విలువల గురించీ ఆలోచించలేదు. ఇది సినిమాకు బలమో బలహీనతో చెప్పలేని పరిస్థితి. ద్వితీయార్ధంలో కథనం కొంచెం ఎగుడుదిగుడుగా అనిపిస్తుంది. సెంటిమెంట్ డోస్ ఎక్కువైపోవడం వల్ల 'పొట్టేల్' కొంచెం భారంగా తయారైంది. సినిమాలో కొన్ని హైస్ ఉండేలా చూసుకుని ఉంటే.. దీని రీచ్ పెరిగేది.

# దివి నేచర్ ఎన్‌కౌంటర్.. తడిసిన అందాలతో ఇలా..



సోషల్ మీడియా ద్వారా తరచూ తన అందం, ఫిట్‌నెస్ స్టిల్స్ ని షేర్ చేసుకునే దివి, ఈసారి మరో అద్భుతమైన ఫోటోషూట్ తో అభిమానుల మనసు గెలుచుకుంది. ఆమె ఇటీవల ఇన్‌స్టాగ్రామ్ లో కొన్ని ఫోటోలు పంచుకోగా, వాటిలో స్విమ్మింగ్ పూల్ లో ప్రకృతి ఒడిలో ఆనందంగా విహరిస్తూ కనిపించింది. ఈ ఫోటోలపై అభిమానులు అమితమైన ఆదరణ చూపిస్తూ, ఫిదా అవుతున్నారు.ఇక ఈ ఫోటోలతో పాటు దివి ఇచ్చిన క్యాప్షన్ కూడా అందరి హృదయాలను కదిలించింది. "సహజమైన కొలనులో ఈత కొట్టడం ద్వారా రోజును ప్రారంభించడంలో నిజంగా ఏదో అద్భుతం ఉంది, దాని చుట్టూ ప్రకృతి అందాలు ఆకట్టుకుంటాయి..." అంటూ నేచర్ లో ఉన్న అందాన్ని, ప్రశాంతతను చాలా అందంగా వివరిస్తూ తన ఫీల్ ని వ్యక్తపరిచింది. ఈ పిక్స్ చూస్తేనే మనసుకు ఆహ్లాదంగా అనిపిస్తుండగా, దివి తన ఫిజిక్ తో కూడా ట్రెండ్ సెట్ చేసింది.ప్రకృతి మధ్యన స్విమ్ చేస్తూ, పూల్ లో నీటిలో తేలుతూ తన ఆనందాన్ని వెలిబుచ్చిన దివి, ఉదయపు కాంతిలో మెరిసిపోతోంది. ఇలా ప్రకృతి అందాలు, పక్షుల చప్పుడు, వీస్తున్న కమ్మని గాలిలో ఆమెకి లభించిన ప్రశాంతత.. అందరిని కట్టిపడేసింది. ఈ మేజికల్ మూమెంట్స్ ఆమె అభిమానులను ఇన్‌స్టాగ్రామ్ లో తెగ ఆకట్టుకుంటున్నాయి.వీటితో పాటు, దివి తన పుట్టుక ప్రకృతి దగ్గరకి తిరిగి రావడానికి, అందులోని సౌందర్యాన్ని ఆస్వాదించడానికి, అనుభవించడానికి ఎంత ప్రేమ చూపిస్తుందో కూడా వెల్లడించారు. ప్రస్తుతం దివి ఫిట్‌నెస్, గ్లామర్ ని కేవలం తెరపై మాత్రమే కాదు, సోషల్ మీడియాలో కూడా హైక్ట్ చేస్తూ, తన అభిమానులను ఎప్పటికప్పుడు ఆకట్టుకుంటోంది. ఇక ఆమె ఇటీవల పలు సినిమాలతో వెబ్ సీరీస్ లతో ఆకట్టుకుంది. తమిళంలో కూడా ఒక ప్రాజెక్టు చేయడానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు తెలుస్తోంది.

# బాలీవుడ్.. ఓ సీక్రెట్ బయటపెట్టిన సాయి పల్లవి

సౌత్ లో క్రేజీ హీరోయిన్ గా తనకంటూ ప్రత్యేకమైన బ్రాండ్ క్రియేట్ చేసుకున్న అందాల భామ సాయి పల్లవి. ఈ బ్యూటీ చేసిన సినిమాలు తక్కువే అయిన టాలెంటెడ్ యాక్టర్ గా పేరు తెచ్చుకుంది. కేవలం మనసుకి నచ్చే కథలకి మాత్రమే సాయి పల్లవి ఒకే చెబుతుంది. మూవీలో క్యాస్టింగ్ ఎవరనేది అస్సలు పట్టించుకోదు. కథ, అందులో తన క్యారెక్టర్ నచ్చకపోతే ఎంత పెద్ద స్టార్ హీరో మూవీ అయిన సున్నితంగా రిజక్ట్ చేస్తుంది.ఇదిలా ఉంటే సాయి పల్లవి నటించిన 'అమరన్' మూవీ దీపావళికి రిలీజ్ కాబోతోంది. శివ కార్తికేయన్ కి జోడీగా ఈ చిత్రంలో సాయి పల్లవి నటించింది. తెలుగులో నాగ చైతన్యకి జోడీగా 'తండేల్' లో నటిస్తోంది. ఈ మూవీ షూటింగ్ ఆల్ మోస్ట్ చివరి దశకి వచ్చేసింది. అలాగే హిందీలో 'రామాయణం' మూవీలో సీతగా నటిస్తోంది. ఈ మూవీ షూటింగ్ ప్రస్తుతం జరుగుతోంది. ఇదిలా ఉంటే 'అమరన్' మూవీ ప్రమోషనల్ ఇంటర్వ్యూలో ఆమె చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి.కొంతకాలం క్రితం బాలీవుడ్ ఇండస్ట్రీ నుంచి ఒక వ్యక్తి ఫోన్ చేశారు. నన్ను ప్రమోట్ చేసుకోవడానికి, ప్రతి రోజు వార్తల్లో ఉండటం కోసం పీఆర్ కావాలా అని అడిగారు. అయితే పీఆర్ ని పెట్టుకొని నన్ను నేను ప్రమోట్ చేసుకోవడం వలన ఎలాంటి ఉపయోగం లేదనిపించింది. తరుచూ నా గురించి వార్తలు వస్తుంటే ప్రేక్షకులకి కూడా బోర్ కొడుతుంది. అందుకే పీఆర్ జోలికి వెళ్లలేదని చెప్పింది. చాలా మంది బాలీవుడ్ బ్యూటీస్ సోషల్ స్టేటస్ కోసం, అలాగే తన ఇమేజ్ ని పెంచుకోవడానికి పీఆర్ లని పెట్టుకుంటారు.పీఆర్ ల వలన అవకాశాలు రాకపోయిన లైమ్ లైట్ లో ఉంటారు. తద్వారా దర్శక, నిర్మాతల దృష్టిలో పడొచ్చని భావిస్తారు. అయితే కథల విషయంలో సాయి పల్లవి దగ్గర డైరెక్ట్ యాక్సెస్ ఉంటుందని టాక్. ఎవరైనా వెళ్లి స్టోరీస్ నేరేట్ చేయొచ్చు. అలాగే సోషల్ మీడియాలో ఫేమ్ కోసం సాయి పల్లవి అంతగా ఆసక్తి చూపించదు. ఆమె సోషల్ అంత యాక్టివ్ గా ఉండదు. అప్పుడప్పుడు సినిమా అప్డేట్స్ మాత్రమే షేర్ చేస్తూ ఉంటుంది. అలాగే తన ఫ్యామిలీతో స్పెండ్ చేసిన ఫోటోలని పంచుకుంటుంది.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY CHALLA SRIKANTH, PRINTED AT SRINIVASA PRINTERS D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA WEST,(U) VILLAGE, BAPATLA -522101, GUNTUR DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA -522101 GUNTUR DISTRICT, ANDHRA PRADESH,
EDITOR : CHALLA SRIKANTH, RNI : APBIL / 2023 / 86665, CELL: 6281086394 , emil srikanth9550389070@gmail.com